

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


ప్రపంచ సుందరీమణుల్లో టాప్-9 దీపికా పదుకొనె 2లో




గుంటూరు

fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 258, పేజీలు : 12 వెల : 6.50


## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో

# 96% పోలింగ్

### ఎఐసిసి కార్యాలయానికి బ్యాలట్ బాక్స్‌లు తరలింపు

### ఢిల్లీలో ఓటువేసిన సోనియా, మన్మోహన్, ప్రియాంక

### కర్ణాటకలో రాహుల్, ఖర్గే, కేరళలో శశిథరూర్

### 19న ఫలితం వెల్లడి



ఓటు వేస్తున్న సోనియా



మల్లికార్జున్ ఖర్గే



శశిథరూర్




రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ముగిసింది. సోమవారం ఉదయం 10 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ప్రశాంతంగా ముగిసింది. ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌తోపాటు వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన 63 పోలింగ్ కేంద్రాల్లో 9000మందికి పైగా డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నిక ద్వారా ఆ పార్టీలో ఓ కొత్త శకం ప్రారంభమైనట్లే. 25 ఏళ్ల తర్వాత గాంధీయేతర కుటుంబానికి చెందిన వ్యక్తి ఆ పార్టీకి అధ్యక్షుడు కానున్నారు. మల్లికార్జునఖర్గే, శశిథరూర్‌లు అధ్యక్ష స్థానానికి పోటీ పడిన విషయం తెలిసిందే. ఈ ఎన్నిక విషయంలో ఇరువురి నుంచీ చెప్పుకోదగిన ఫిర్యాదులుగానీ, ఆరోపణలుగానీ లేకుండానే పోలింగ్ జరిగింది. బ్యాలెట్ బాక్సుల్లో ఫలితం నిక్షిప్తమై ఉంది. ఈ నెల 19న కౌంటింగ్ జరగనున్నది. అదే రోజు ఫలితం వెలువడుతుంది.

అధ్యక్ష స్థానానికి పోటీపడిన కర్ణాటక సీనియర్ నేత ఖర్గే బెంగళూర్‌లోనూ, శశిథరూర్ కేరళలోనూ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, మన్మోహన్‌సింగ్, చిదంబరం, జైరామ్ రమేశ్‌వంటి పలువురు సీనియర్ నేతలు ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత్ జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ కర్ణాటక బళ్లారిలోని క్యాంప్‌లో తన ఓటు వేశారు. ఆయా రాష్ట్రాల్లో పిసిసి అధ్యక్షులు, మిగతా డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగాజరిగిందని, ఎలాంటి ఫిర్యాదులు ≫2

## తిరుమలలో రోజుకు 20 వేల టోకెన్లు! త్వరలోనే సామాన్య భక్తులకు టైమ్‌స్లాట్ 3లో



'సుప్రీం' సిజెగా నియమితులైన చంద్రచూడ్

## 'సుప్రీం' చీఫ్ జస్టిస్‌గా

# చంద్రచూడ్ నియామకం

### ఆమోదముద్ర వేసిన రాష్ట్రపతి ముర్ము

### నవంబర్ 9న బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** డాక్టర్ జస్టిస్ డివై చంద్రచూడ్ భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఆయన నియామకానికి ఆమోదముద్ర వేసారు. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు జస్టిస్ చంద్రచూడ్ నియామకాన్ని వెల్లడించారు. వచ్చేనెల 9వ తేదీ ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.ప్రస్తుత జస్టిస్ యుయు లలిత్ అంతకుముందు రిటైర్ అవుతున్నారు. కొత్త న్యాయమూర్తికి రెండేళ్ల పదవీకాలం ఉంది. 2024 నవంబరు 11వ తేదీ వరకూ ఆయన సర్వీసు కాలం ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖ తెలిపింది. జస్టిస్ లలిత్‌ఒక్కరే అత్యంత స్వల్ప పదవీకాలంలో చీఫ్‌జస్టిస్‌గా ≫2

# మాట తప్పం-మడమ తిప్పం

### ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, రైతులకు భారీగా పెట్టుబడి సాయం: సిఎం జగన్

**నంద్యాల, అక్టోబరు 17ప్రభాతవార్త:** రాష్ట్రంలో కరువుకాటకాలు లేకుండా దేవుడి దయతో మీఅందరి చల్లని ఆశీస్సులతో ఈప్రభుత్వాన్ని మూడు సంవత్సరాల నాలుగు నెలల్లో కోట్లాది రూపాయల సంక్షేమ పథకాలకు ఖర్చుచేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని రైతు సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఆళ్లగడ్డకు విచ్చేసిన ముఖ్యమంత్రి ప్రత్యేక కాన్వాయ్‌కి ఇరువైపుల రహదారి వెంట పెద్ద సంఖ్యలో వేచివున్న ప్రజలు అభివాదం చేశారు. ముఖ్యమంత్రి ఆళ్లగడ్డకు రావడంతో నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ముఖ్యమంత్రిని చూసేందుకు ఉత్సాహం చూపారు. దారిపొడుగునా ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి నవ్వుతూ నమస్కరిస్తు కాన్వాయ్‌లో ముందుకు సాగడంతో ప్రజలు కూడ ప్రతినమస్కారం చేస్తు ఆనందం వ్యక్తం చేశారు. సభా ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం అందించడం చాల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో సహజ ఖనిజ వనరులు, తాగు, సాగునీటి వనరులు, ప్రాజెక్టులు రిజర్వాయర్లకు పుట్టినిల్లు నంద్యాల జిల్లా అని కొనియాడారు. రైతు భరోసా కింద ఏటా రూ.13,500లు అర్హులైన రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే అన్నారు. ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ అన్నదాతకు అన్నివిధాలుగా అండగా ఉంటూ ప్రతివిషయంలో వారిని చేయిని పట్టుకొని నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏ రైతు అప్పులపాలు కాకూడదని గొప్ప ఆలోచనతో వైయస్‌ఆర్ రైతుభరోసా పథకాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన సరుకును వారికి 45 రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నామంటే అది వైయస్ జగన్‌తోనే సాధ్యమన్నారు. ఈసందర్భంగా ఆయన పట్టణంలోని పలు సమస్యలను, ఖర్చుల వివరాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. రైతులు దస్తగిరి, నాయక్‌లు రైతు భరోసా గురించి ఉద్రేకభరితంగా మాట్లాడి వచ్చిన అతిధులను ముఖ్యమంత్రి మనసును చూరగొనే విధంగా మాట్లాడడం విశేషం. వారు ఇరువురు ప్రభుత్వంచే అందుకున్న సొమ్ము వివరాలను ఆరోగ్యశ్రీని, ఒంటరి మహిళ పెన్షన్‌ను, పంట ఈకెవైసి వివరాలను తెలిపి సభికులను కూడా అకట్టుకున్నారు.



సోమవారం నంద్యాలజిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో వైఎస్‌ఆర్ రైతుభరోసా నగదును జమ చేస్తున్న సిఎం జగన్

**రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుటుంది : వ్యవసాయశాఖ మంత్రి:** రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు అండగా నిలబడేదానికి రైతుభరోసా కార్యక్రమాన్ని మేనిఫెస్టోలో ప్రకటించిన దాని కంటే కూడా రూ.1000లు అదనంగా కలిపి సంవత్సరానికి రూ.13500లు రైతు భరోసా, పిఎం కిసాన్ పథకాన్ని అమలుచేస్తు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్రవ్యవసా య శాఖమంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమ ≫2

## 'సుప్రీం'లో చుక్కెదురు..

### ఎన్జీటి తీర్పుతో రాష్ట్రం రూ.250 కోట్ల పరిహారం చెల్లించాల్సిందే

**విజయవాడ,అక్టోబరు17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. పోలవరం, పురుషోత్తమపట్టణం, పట్టిసీమప్రాజెక్టుల నిర్మాణంపై ఎన్జీటీ సంయుక్త కమిటీ విధించిన నష్టపరిహారాన్ని వెంటనే జమ చేయాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశించింది. గతంలో ఎన్జీటీ ఇచ్చిన తీర్పులో అన్ని అంశాలను యథాతథంగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది.దాదాపు రూ.250 కోట్ల పరిహారంపై తదుపరి విచారణ కొనసాగిస్తామని తెలిపింది.అప్పటి వరకు ఎన్టీటీ తీర్పులోని అన్ని అంశాలను అమలు చేయాలని సూచించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణ అనుమతుల ఉల్లంఘనపై ఏపీ ప్రభుత్వానికి జరిమానావిధిస్తూ ఇటీవలఎన్టీటీ తీర్పు ఇచ్చింది. పురుషోత్తం పట్నంకు రూ.2.48 కోట్లు, పట్టిసీమకు రూ.1.90కోట్లు పరిహారం చెల్లించాలని ఆదేశించింది,ఎన్టీటీ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ అప్పీల్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది.ఎన్జీటీ తీర్పు సహేతుకంగా లేదని,తాము ఎటువంటి నిబంధనలను అతిక్రమించలేదని ఏపీ ప్రభుత్వం తరుపున న్యాయవాది కోర్టులో ≫2

## కృష్ణా బోర్డు చర్చలకు హాజరుకాని ఎపి, టిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్17:** ఎలాంటి చర్చ లేకుండానే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ సమావేశం అర్థాంతరంగా ముగిసింది. కెఆర్‌ఎంబీ సభ్యుడు రవి కుమార్ పిళ్లై ఆధ్వర్యంలో జలసౌధలో కమిటీ ఐదో సమావేశం జరిగింది.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అధికారులు ఈ సమావేశానికి హాజరు కాలేదు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో జల విద్యుత్ ఉత్పత్తి కోసం మార్గదర్శకాలు, వరద జలాల లెక్కలు,రూల్ కర్వ్‌కు సంబంధించిన నివేదికను ఖరారు చేసి సంతకాలు చేసేందుకు గతంలోనే ఆర్‌ఎంసీ సమా వేశాన్ని ఏర్పాటు చేసినప్పటికీ వివిధ కారణాల రీత్యా సమావేశం వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఆర్‌ఎంసీఐదో సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ≫2

# రైతులేనిదే అభివృద్ధి అసాధ్యం



ఏలూరులో సోమవారం కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభ సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించిన పిఎం

### ఎరువుల సరఫరాలో బస్తాకు రూ.2,500 సబ్సిడీ ఇస్తున్న కేంద్రం

### ఏలూరులో పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు:** రైతులు లేనిదే దేశాభివృద్ధి సాధ్యంకాదని, రైతు సంక్షేమంపై దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రైతులు పంట దిగబడిలో ఆర్థికంగా స్థిరత్వం సాధించాలంటే భూసార పరీక్షలు ఆధారంగా పంట వేయాలని సూచించారు. రైతుల మేలు కోరి బిజెపి ప్రభుత్వం ఒకఎరువుల బస్తాకు రూ.2,500లు వరకు సబ్సిడీ అందజేస్తుందన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. పిఎం కిసాన్ ద్వారా ఏడాదికి రూ.6 వేలు నేరుగా రైతుల బ్యాంకు అక్కౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు లేని రాజ్యం లేదని, గ్రామ రాజ్యం లేకుండా రామరాజ్యం సాధ్య పడదనే విధానంతోనే పిఎం మోడీ రైతులకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా వున్న 2.70 లక్షల ఎరువుల దుకాణాల్లో కూడా రానున్న రోజుల్లో పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో వుంచేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుందన్నారు. సోమవారం ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో పిఎం కిసాన్ 12వ విడత నిధులు వర్చువల్ ప్రారంభోత్సవం, ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి 600 కేంద్రాల ప్రారంభోత్సవం, వన్‌నేషన్ వన్ ఫెర్టిలైజర్‌ను ప్రారంభించే కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతికతతో అభివృద్ధి సాధ్యపడినా ఆకలి తీరదని, మనిషి ఆకలి తీర్చడానికి రైతు తన చెమటను కష్టంగా మార్చి పంట పడిస్తేనే ఆకలి తీరుతుందనే విషయాన్ని గమనించాలన్నారు. ఎంత కష్టం వచ్చినా మట్టిని నమ్ముకునే రైతు మనందరి కోసం దుక్కిదున్ని పంట పండిస్తారన్నారు. కరోనా సమయంలో ప్రజలందరూ ఇంట్లో కూర్చుని వుంటే ప్రజల కడుపు నింపడానికి రైతులు మాత్రం పంట పండించారన్నారు. రైతుల అభివృద్ధి కోసం మోడీ సర్కార్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 508 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని రైతుల ≫2

# పెట్టుబడిదారీ శక్తులపై పోరాటం

### సిపిఐ జాతీయసభలో పలువురు వక్తలు: రాష్ట్రంలో పోలీసు పాలన సాగుతోంది: నారాయణ

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశీయంగాను, అంతర్జాతీయంగాను సామ్రాజ్యవాదం,మతతత్వం,పెట్టుబడిదారి శక్తులపై సంఘటిత పోరాటం సాగాల్సి ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సభలు పిలుపునిచ్చాయి,సిపిఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో జరుగుతున్నాయి.గురుదాస్ గుప్తా(ఎస్ఎస్ కన్వెన్షన్‌సెంటరు)లో ప్రతినిధుల సభలు అంతర్భాగంగా జరుగుతున్నాయి.నాలుగవ రోజుకు చేరుకున్న ఈ సభల్లో 16 దేశాలకు చెందిన 17 మంది విదేశీ ప్రతినిధులు అంతర్జాతీయంగా నెలకుని ఉన్న పరిస్థితులు,అమెరికన్ సామ్రాజ్యవాద విధానాలతో అభివృద్ధి చెందుతున్న దేశాలకు కలుగుతున్న నష్టం




సీపీఐ జాతీయసభలో ప్రసంగిస్తున్న విదేశీ పార్టీ ప్రతినిధి

తది తరంశాలపై ఉద్వేగ భరిత ప్రసంగాలు చేస్తున్నారు.భారత్ దేశంతో చైనా మెరుగ్గా సంబం ధాలను కొనసాగిస్తుందని చైనా నుంచి వచ్చిన కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు తెలిపారు.త్వరలో తమ దేశం అంతర్జాతీయంగా అత్యాధునిక సోషలిస్టుగా ఆవిర్భవించేందుకు ప్రణాళికలు ≫2



సోమవారం గన్నవరం విమానాశ్రయంలో పవన్, నాదెండ్ల

# ఇదేనా ప్రజాస్వామ్యం?

### కాపాడాల్సినవారే కాలరాస్తారా!

### విజయవాడలో మీడియాతో పవన్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, ఇతరనేతలతో సమాలోచనలు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసులపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేసారు.వైకాంగ్రెస్‌పై తాము విధానసరమైన పోరాటం మాత్రమే చేస్తున్నామన్నారు.అయితే రాష్ట్రంలో ప్రభుత్వం ఆలోచన విధానం సరిగ్గాలేదన్నారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు.అధికార పార్టీ వాళ్ళు,రెచ్చగొట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే భావ స్వేచ్ఛ,తమ కార్యకర్తలు నినాదాలు చేస్తే అరెస్టులు,హత్యాయత్ననేరాలా అని ప్రశ్నించారు. జనసేన రాష్ట్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ పరిణామాలపై న్యాయపోరాటం చేస్తాం,కార్యకర్తలను విడిపించుకుంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. విశాఖలో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారన్నారు.ఏకంగా పలువురిపై హత్యాయత్న కేసులు పెట్టి బయపెట్టే ప్రయత్నం చేసారు.తమ పార్టీ కార్య కర్తలు 115మంది కేసులు పెట్టారన్నారు.వారిలో అందరిని విడిపించామన్నారు. కొందరు ≫2

# ఎంపి నామాకు ఇడి షాక్

### ఆయన కుటుంబానికి చెందిన రూ.80.66 కోట్లు జప్తు

### ఆరు డొల్ల కంపెనీలకు నిధుల మళ్లింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్17:** టిఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. ఆయన కుటుంబానికి చెందిన 80.66 కోట్లను జప్తు చేసింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని మధుకాన్ గ్రూప్ ప్రధాన కార్యాలయంతో పాటు హైదరాబాద్, ఖమ్మం, ప్రకాశంజిల్లాలోని 28 స్థిరాస్తులను అటాచ్ చేసింది.రాంచీ ఎక్స్‌ప్రెస్ హౌవే పేరిట నామా నాగేశ్వరరావు రుణాలు తీసుకొని దారి మళ్లించారని ఈడీ ఆరోపించింది. సుమారు రూ.361.92 కోట్లు నేరుగా మళ్లించినట్లు గుర్తించామని పేర్కొంది. నామా నాగేశ్వరరావు, నామా సీతయ్య ఆధీనంలో ఆరు డొల్ల కంపెనీలు ఉన్నట్లు ఈడీ వెల్లడించింది. రుణాల పేరిట మోసం చేసిన కేసులో గతంలో నామాకు చెందిన రూ.73.43 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.




బళ్లారి సమీపంలోని సంగనకల్లు బూత్‌వద్ద ఓటు వేయడానికి క్యూలో నిలబడిఉన్న రాహుల్

# సంగనకల్లు బూత్‌లో ఓటువేసిన రాహుల్

**బళ్లారి, అక్టోబరు 17:** ఏఐసిసి అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్‌లో రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.కర్ణాటకలోని బళ్లారి సమీపంలోని సంగనకల్లు వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో ఆయన ఓటువేసారు. ఒక కంటైనర్‌ను పోలింగ్‌బూత్‌గా ఏర్పాటుచేసారు. సుమారు 53 మంది ఓటర్లు రాహుల్‌గాంధీతో పాటు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొబైల్ మీటింగ్‌రూమ్ కంటైనర్‌ను పోలింగ్‌కేంద్రంగా మార్చి పోలింగ్ నిర్వహించారు. జాతీయ కోఆర్డినేటర్ దిగ్విజయ్‌సింగ్; ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జేవాలా, కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు జైరామ్‌రమేష్, లోక్‌సభ సభ్యుడు డికె సురేష్, అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా, కన్హయ్యకుమార్ తదితరులు సంగనకల్లులోనే ఓటువేసారు. లోక్‌సభ సభ్యుడు కిరణ్ మునుజనవ్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. మరో ఎంపి జోతిమణి పోలింగ్‌కేంద్రం ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. ఓటువేసిన తర్వాత బళ్లారి ఎమ్మెల్యే బి.నాగేంద్రతో కలిసి కౌల్‌బజార్‌లో ఉన్న జీన్స్ రెడీమేడ్ ఉత్పత్తులయూనిట్లను సందర్శించారు. ఇంటివద్దేఉంటూ జీన్స్‌కు కుడుతున్న ఇద్దరు మహిళలతో ఈసందర్భంగా ముఖాముఖి నిర్వహించారు. వ్యాపారంలో ఎదురయ్యే సమస్యలను అడిగితెలుసుకున్నారు. రామెటీరియల్ కొనుగోలు, జీన్స్ ఉత్పత్తి వ్యయం, లాభాల మార్జిన్, రోజుకు ఎన్ని జీన్స్ కుడతారు. వారి నెలవారీ ఆదాయం ఎంతమేర ఉంటుందనేది అడిగి తెలుసుకున్నారు. బళ్లారిలోని జీన్స్ ఉత్పత్తి క్లస్టర్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని, బ్యాంకింగ్, ఆర్థికసాయం, మౌలికవనరుల అభివృద్ధి, శిక్షణ సౌకర్యాలు, ఇతర పాలసీ ముఖ్యాంశాలను ఆయన ముందురోజే సంబంధిత వర్గాలతో చర్చించారు.

# మాట తప్పం - మడమ తిప్పం

≫వారం సభా ప్రాంగణంలో కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఒక్కరూపాయి కూడ చెల్లించాల్సిన అవసరం లేకుండా భీమా సొమ్ముతో పాటు పెట్టుబడిని కూడ ప్రభుత్వమే భరించి రైతాంగానికి అండగా నిలబడిందన్నారు. రైతు భరోసా కేంద్రాలను కొత్త కాన్సెప్టు రూపంలో పరిచయం చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. రైతులు ఎటువంటి పొరపాటు చేయకుండా ఈక్రాఫ్ బుకింగ్, ఈకెవైసి, రైతులకు ఇచ్చే ఎరువులు, విత్తనాలు, ఉత్పాదకాలు వంటి పరీక్షించడానికి ప్రభుత్వం ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఏపీలోనే 147 నియోజకవర్గ స్థాయిలో 13 జిల్లాల్లో రైతు పరీక్షాకేంద్ర ల్యాబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. రైతులతో వ్యవసాయ సలహామండలిని ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. 2019-2022 వరకు రూ.5.48 వేల కోట్లు వ్యవసాయ రంగానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2023 సంవత్సరానికి ఒకలక్షా 69 కోట్ల రూపాయలు లక్ష్యంగా ఎంపికచేయడం జరిగిందన్నారు. వైయస్‌ఆర్ యంత్రసేవల కింద ఇప్పటికి దాదాపుగా రూ.692 కోట్లు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం రైతుల పేరిట దోచుకుందని విమర్శించారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడాలేనటువంటి కార్యక్రమాలు రైతులకు అమలుచేస్తున్నారని అస్ట్రేలియా ప్రతినిధులు కొనియాడినట్లు వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సభకు వివరించారు.

# 96% పోలింగ్

≫ రాలేదని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అథార్టీ ఛైర్మన్ మధుసూదన్‌మిస్త్రీ తెలిపారు. ఎన్నిక ప్రక్రియ తనకు పూర్తి సంతృప్తినిచ్చిందన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 95.78 శాతంమంది డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని మిస్త్రీ ప్రకటించారు. అర్హులైన ఓటర్ల సంఖ్య 9915 కాగా, వారిలో 9500మంది ఓటు వేసినట్లు ఆయన తెలిపారు.

**వివాదాలకు తావివ్వని ఖర్గే, థరూర్**

ప్రచారం కోసం ఆయా రాష్ట్రాల్లో తిరుగుతున్నపుడు స్థానిక నేతలు తనకు సహకరించలేదంటూ ఒకింత అలకబూనిన శశిథరూర్ పార్టీ అధినాయకత్వంపై మాత్రం ఎలాంటి విమర్శలూ చేయకపోవడం గమనార్హం. తాను ఎవరి తరఫునా ప్రచారం చేయనని సోనియా ముందే హామీ ఇచ్చినమేరకు, అందుకు కట్టుబడి ఉన్నట్లుఅర్థమవుతోంది. దాంతో, థరూర్ అధిష్ఠానంపై ఎలాంటి విమర్శలూ చేయలేదని చెప్పొచ్చు. కిందిస్థాయి పార్టీ నాయకత్వాన్ని కూడా ఎవరి తరఫునా ప్రచారం చేయొద్దంటూ అధిష్ఠానం ఆదేశించింది. రాష్ట్రాలకు అభ్యర్థులు ప్రచారానికి వచ్చినప్పుడు...వారికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికే పిసిసి చీఫ్‌లు పరిమితం కావాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. పార్టీ పదవుల్లో ఉన్నవారు ప్రచారంలో పాల్గొంటే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

ఖర్గే, థరూర్‌ల ప్రచారంకూడా హుందాగా సాగింది. తమ ప్రత్యర్థిపై ఘాటు విమర్శలేవీ చేయకుండా ఇద్దరూ సంయమనంపాటించారు. పార్టీలోని ముగ్గురు అగ్ర నేతల్లో ఖర్గే ఒకరని థరూర్ ప్రశంసించారు కూడా. మరోవైపు థరూర్ తనకు సోదర సమానుడని, విద్యాధికుడని ఖర్గే కొనియాడారు. ముఖ్య నేతల మద్దతును తాను కోరుకోలేదని, కార్యకర్తలే తన బలమని థరూర్ ప్రచారం సాగించారు. అందర్నీ కలుపుకొని పోతానని, తనకు సుదీర్ఘ అనుభవమున్నదని ఖర్గే చెప్పుకున్నారు. ఓటింగ్‌కు ముందు కూడా ఖర్గే, థరూర్‌లు ఫోన్‌లో ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు. ఎవరు గెలిచినా, ఎవరుఓడినా పార్టీ కోసం ఐక్యంగా పని చేస్తామని థరూర్ స్పష్టం చేశారు.

**ఖర్గే గెలుపు నల్లేరు మీద నడకే..**

అధ్యక్ష ఎన్నికకు సంబంధించి రాష్ట్రాల నుంచి వస్తున్న బ్యాలెట్ బాక్సులను ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో భద్రపరుస్తున్నారు. సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను ఈ నెల 19నపోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తెరిచి లెక్కించనున్నారు. అయితే, లెక్కింపునకు ముందే బ్యాలెట్‌పత్రాలన్నీటినీ ఒకే కుప్పగా చేయనున్నారు. దాంతో, ఏ రాష్ట్రం నుంచి ఎవరికి ఎన్ని ఓట్లు పడింది తెలిసే అవకాశం లేదు. పార్టీ అధిష్ఠానం ఏ అభ్యర్థికీ ప్రత్యక్ష మద్దతు ప్రకటించలేదు. కానీ,ఖర్గేవైపే అధిష్ఠానం సానుకూలంగా ఉన్నారన్న టాకఉంది. దాంతో, వారి అనుయాయులంతా అధిష్ఠానం స్వయంగా చెప్పకపోయినా.. ఖర్గేకే ఓటు వేసి ఉంటారని, దాంతో ఖర్గే విజయం నల్లేరుమీద నడకేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా ఈ నెల 19న కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరన్నది అధికారికంగా తేలిపోనున్నది.

# పెట్టుబడిదారీ శక్తులపై పోరాటం

≫ రూపకల్పన చేస్తోందన్నారు.ఆసియా ఉపఖండంలో మతతత్వశక్తులను పారద్రోలేందుకు బంగ్లాదేశ కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తున్నారని ఆ దేశ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మహ్మమ్మద్‌షా ఆలం తెలిపారు. క్యూబా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అలుగ్జాం డిరియా సిమాన్ కాన్ మారిన్ మాట్లాడుతూ అమె రికా పెత్తందారితనాన్ని సహించేది లేదన్నారు.తమ దేశంపై అమెరికా సాగిస్తున్న ఆర్థిక దిగ్బంధనాలను, ఆంక్షలను తిప్పికొడతామన్నారు.పెట్టుబడిదారి విధానాలపై రాజీలేని పోరాటం సాగిస్తామని ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు లీ గౌరిరెక్ మెలిని స్పష్టం చేసారు. సోషలిస్టు సమాజ ఆవిర్భావానికి రష్యా మద్దతును ఇస్తోందని ఆ దేశ కమ్యూనిస్టు పార్టీ నేత రోమన్‌కోనోనెన్‌కో తెలిపారు. ప్రపంచ శాంతి లక్ష్యంగా కోరియా వర్కర్స్ పార్టీ కృషి చేస్తోందని ఆ పార్టీ కొరియాదేశ నేత చోహుయ్ చోల్ తెలిపారు.మోదీ హయంలో దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం, భూకుంభకోణంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు. విశాఖ గర్జన ఒక అట్టర్‌ప్లాప్ షో అన్నారు.విశాఖలో విషసంస్కృతికి బీజం వేస్తోందని ఆరోపించారు.జాతీయ కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని వ్యాఖ్యానించారు. మూడు రాజధానుల సాకుతో జగన్ అరాచకం సృష్టిస్తున్నారన్నారు..ఏపీలో ముఖ్యమంత్రి జగన్ విపక్షనేతగా ఉన్న సమయంలో రాష్ట్రంలో అమరావతిని రాజధానిగా ఉండటానికి సంఘీభావత తెలిపారన్నారు. ఇప్పుడు ఆయన మడమ తిప్పి అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు.మూడు రాజధానుల పేరుతో ఏపీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందన్నారు.ప్రజల్లో ప్రాంతీయతత్వాలను నెలకొడుతుందన్నాభారతీయ జనతాపార్టీ,ఆ పార్టీ అనుకూల పార్టీలు ఎన్‌డిఏ కూటములుగా అధికారంలోకి వచ్చిన తరువాత దేశం ఆర్థికంగా చిన్నాభిన్నమగుతుందన్నారు. అన్నిరంగాలు ఆర్థికంగా చితికి పోతున్నాయన్నారు.మోడీ అధికారంలోకి రాకముందు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసారన్నారు.ఇప్పుడా వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు.

సీపీఐ మరో జాతీయ కార ్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మాట్లాడుతూ అమరావతి రాజధాని తీర్మానంపై మాట్లాడుతూ ఏపీలో ఏకైక రాజధానిగా అమరావతిని తమ పార్టీ గుర్తిస్తుందన్నారు.అమరావతి కోసం త్యాగాలు చేసిన రైతుల పాదయాత్రకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ మూడు రాజధానుల ముసుగులో ఏపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమన్నారు.ప్రభుత్వ స్పానర్డ్ ఉద్యమంగా విశాఖ మహాగర్జనను గుర్తించాలన్నారు.విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటుపరం చేసా ్తమని కేంద్రం ముందుకు దూకుతుంటే వైకాంగ్రెస్ ఎంపీలు ఏమీ చేయలేకపోయారన్నారు.

ఉద్దేశపూర్వకంగానే విశాఖలో వైకాంగ్రెస్ పార్టీ జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టిందన్నారు. పవన్ కల్యాణ్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తీవ్రం దుయ్యబట్టారు.సిపిఐ జాతీయ మహా సభల నాలగవ రోజున ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సమకాలీన పరిస్థితుల నేపథ్యంగా వారు ఆలపించిన గీతాలు ప్రతినిధులను ఆలరించాయి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 728326
2nd Prize Rs.7000/- 15261
3rd Prize Rs.3500/-
02934 07015 27022 27573 38208
48065 57597 68471 90239 91992
4th Prize Rs.200/-
1694 2718 3024 3069 4865 6308 7185
7522 8454 9390
5th Prize Rs.100/-
0335 0870 2074 3095 4232 5068 6276
6740 8914 9272
6th Prize Rs.50/-
0007 1651 3040 4586 5956 7648 9040
0348 1654 3084 4594 6153 7829 9086
0402 1747 3092 4595 6155 7986 9192
0467 1919 3190 4680 6249 8062 9536
0493 1923 3294 4769 6316 8249 9619
0532 2094 3453 4812 6433 8285 9624
0612 2180 3522 5098 6815 8295 9628
0692 2316 3678 5383 6881 8379 9700
0742 2330 3823 5476 6955 8412 9761
0970 2741 3924 5513 7165 8426 9998
1115 2871 4271 5628 7181 8462
1302 2915 4364 5681 7250 8512
1512 2925 4379 5730 7534 8654
1568 2975 4453 5732 7571 8837
1635 3023 4496 5830 7623 8979

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 348539
2nd Prize Rs.7000/- 49418
3rd Prize Rs.3500/-
04195 11749 19182 26588 35500
36354 37900 54810 96130 97882
4th Prize Rs.200/-
1131 1597 2530 3186 4938 5091 5974
6031 6652 7941
5th Prize Rs.100/-
1341 1878 1912 2882 3532 3613 4286
6983 8258 8398
6th Prize Rs.50/-
0020 1414 2719 4204 6272 7558 8914
0073 1604 2910 4305 6274 7777 9412
0189 1616 3103 4329 6297 7878 9500
0205 1667 3123 4471 6308 8070 9600
0352 1710 3134 4518 6323 8135 9699
0449 1926 3135 4537 6527 8274 9769
0483 1930 3317 4741 6540 8297 9825
0558 1984 3494 4744 6552 8473 9853
0607 2160 3500 4903 6565 8494 9922
0654 2203 3671 5003 6620 8529 9991
0869 2433 3691 5192 6748 8551
0916 2434 3800 5564 6795 8756
1119 2485 3961 5877 6825 8807
1124 2626 4066 5951 7010 8857
1135 2638 4190 6143 7368 8906

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:17/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 756258
2nd Prize Rs.7000/- 69183
3rd Prize Rs.3500/-
00302 02174 49812 59053 62191
68021 68974 71834 86668 90211
4th Prize Rs.200/-
0088 1608 1776 2006 2117 5479 5840
7654 8089 9995
5th Prize Rs.100/-
0488 0522 2128 3378 3471 4091 6139
6215 6731 6852
6th Prize Rs.50/-
0180 1504 2591 4438 5725 7101 8572
0242 1666 2880 4462 5759 7138 8630
0563 1667 2998 4498 5830 7159 8804
0608 1704 3213 4524 5974 7638 8911
0647 1805 3395 4739 5992 7726 9358
0682 1821 3478 4761 6069 7732 9484
0690 1890 3559 4794 6076 7934 9509
0741 1932 3576 4863 6105 8056 9831
0873 2015 3736 5017 6211 8065 9843
0909 2123 3866 5042 6250 8098 9881
1128 2257 4114 5117 6323 8120
1168 2303 4119 5321 6466 8191
1224 2429 4210 5566 6650 8288
1296 2439 4247 5616 6773 8306
1374 2510 4426 5673 7007 8513

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 134987
2nd Prize Rs.7000/- 70149
3rd Prize Rs.3500/-
14475 16914 22988 25703 26441
26789 47890 61379 67412 84996
4th Prize Rs.200/-
1131 1433 2830 4530 5660 5816 6089
6457 8191 8825
5th Prize Rs.100/-
0500 2549 3608 5612 5688 6090 8167
8207 8689 8966
6th Prize Rs.50/-
0139 1630 2947 4103 5753 7143 9157
0225 1710 2966 4130 5764 7153 9166
0242 1927 2991 4150 5784 7251 9168
0292 2103 3033 4334 5946 7280 9383
0371 2127 3074 4385 6104 7317 9426
0565 2282 3236 4574 6150 7456 9685
0657 2455 3312 4589 6466 7481 9840
0665 2472 3694 4614 6550 7489 9871
0679 2475 3811 4742 6608 7656 9931
0691 2542 3853 4956 6703 7676 9983
0830 2699 3876 5076 6762 7975
1158 2731 3880 5324 6772 8291
1205 2768 3893 5448 6848 8377
1278 2814 4084 5456 6931 8445
1414 2900 4088 5517 7088 8897

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 547542
2nd Prize Rs.7000/- 54879
3rd Prize Rs.3500/-
09763 16267 39775 42649 51638
61039 62319 67612 72924 78302
4th Prize Rs.200/-
0869 1700 3165 4627 5667 6289 7693
8447 8510 9410
5th Prize Rs.100/-
0483 0759 2614 2719 3143 6179 6302
8394 9340 9544
6th Prize Rs.50/-
0136 2266 3683 4770 5920 7334 9153
0224 2435 3773 4807 6000 7366 9177
0318 2443 3870 4857 6085 7372 9299
0354 2537 3939 4894 6106 7746 9454
0407 2656 3980 4987 6386 7847 9599
0736 2693 4068 4989 6461 7931 9638
1000 2736 4110 5019 6550 8061 9671
1295 3153 4399 5177 6592 8149 9759
1411 3346 4414 5220 6613 8153 9778
1538 3419 4439 5304 6698 8315 9929
1761 3439 4495 5315 6867 8482
1834 3487 4523 5349 6909 8563
1870 3609 4592 5462 7009 8753
2061 3630 4595 5805 7205 8850
2251 3672 4675 5817 7282 8930

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 215946
2nd Prize Rs.7000/- 99179
3rd Prize Rs.3500/-
12133 28908 45155 60454 66000
77650 83314 84072 85298 99086
4th Prize Rs.200/-
1231 2501 2620 3773 4038 4260 4450
5061 7222 9851
5th Prize Rs.100/-
0119 1494 3303 3610 5129 5832 5975
6294 8340 9088
6th Prize Rs.50/-
0691 2067 3595 4705 5820 6808 8628
0737 2125 3719 4710 5903 6841 8724
0986 2261 3742 4778 5920 7054 8765
1030 2285 3868 4841 6026 7113 9031
1081 2363 3874 4899 6036 7124 9323
1090 2581 4061 5009 6103 7209 9439
1130 3223 4265 5021 6146 7231 9502
1277 3264 4273 5257 6226 7386 9636
1335 3285 4388 5262 6227 7394 9723
1615 3320 4444 5317 6236 7659 9800
1703 3431 4481 5396 6278 8007
1719 3442 4576 5504 6291 8359
1721 3453 4626 5597 6337 8440
1788 3466 4634 5776 6718 8454
1849 3501 4682 5786 6789 8478

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 378516
2nd Prize Rs.7000/- 57693
3rd Prize Rs.3500/-
15575 16512 29516 37836 40005
41766 69861 78663 84398 89849
4th Prize Rs.200/-
2262 2290 2294 3531 4758 5260 7055
7909 9034 9295
5th Prize Rs.100/-
1709 2996 3950 5634 6410 6819 8109
8157 8583 9882
6th Prize Rs.50/-
0037 2396 4154 5273 7222 8397 9167
0043 2577 4235 5322 7334 8442 9170
0085 2624 4259 5323 7424 8520 9202
0503 2650 4282 5628 7435 8532 9260
0668 2743 4293 5679 7553 8559 9287
0803 2782 4342 5813 7573 8661 9344
1058 2842 4352 6215 7690 8796 9407
1295 3106 4785 6339 7733 8825 9606
1545 3500 4890 6555 7855 8876 9928
1551 3776 4972 6738 7935 8911 9996
1661 3873 5037 6805 7944 8939
1736 3899 5048 6828 8099 9014
2037 3907 5174 6962 8192 9050
2279 3939 5202 7047 8195 9086
2363 4103 5217 7187 8283 9110

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 234128
2nd Prize Rs.7000/- 41490
3rd Prize Rs.3500/-
11239 14633 47001 52415 56894
57967 66100 74998 81747 92434
4th Prize Rs.200/-
3109 3140 3426 3439 4402 5035 5496
8119 9318 9769
5th Prize Rs.100/-
0555 2502 2819 3928 4183 4439 5051
5150 5807 9647
6th Prize Rs.50/-
0015 1683 3186 5045 6085 7650 9212
0181 1772 3204 5055 6136 7692 9462
0312 1853 3255 5082 6199 7783 9563
0342 1960 3372 5108 6221 7870 9693
0353 1983 3375 5179 6509 8085 9729
0480 2083 3501 5209 6560 8126 9740
0597 2182 3568 5260 6747 8231 9748
0925 2214 3595 5374 6785 8306 9768
1115 2375 3654 5437 6834 8351 9790
1175 2477 3856 5450 6863 8597 9846
1285 2518 3908 5528 6876 8601
1302 2554 4200 5573 7142 8631
1323 2581 4703 5683 7300 8633
1338 2772 4847 5749 7391 8991
1448 2879 4872 5876 7466 9020

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 454939
2nd Prize Rs.7000/- 72109
3rd Prize Rs.3500/-
13668 19088 26489 29365 29426
41735 62617 69884 91020 95082
4th Prize Rs.200/-
1470 2911 4473 6448 6638 6732 6989
7319 7721 9328
5th Prize Rs.100/-
1657 2421 2716 4611 4620 6500 6581
7875 7979 8871
6th Prize Rs.50/-
0021 1528 3177 4726 6269 7678 9323
0033 1583 3201 4829 6420 7919 9339
0035 1666 3266 4871 6453 7993 9370
0036 1675 3303 5196 6558 8149 9428
0468 1713 3353 5342 6647 8169 9552
0609 1714 3358 5483 6650 8206 9609
0782 1906 3409 5605 6659 8273 9841
0796 2360 3822 5690 6823 8322 9857
0806 2362 3835 5919 7006 8407 9882
0875 2732 3855 5978 7039 8472 9914
1174 2741 3932 6044 7317 8731
1485 2745 3971 6096 7339 8798
1496 2811 4158 6149 7434 9000
1521 2821 4332 6228 7456 9051
1524 3076 4391 6242 7635 9193

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 137402
2nd Prize Rs.7000/- 65609
3rd Prize Rs.3500/-
02992 19298 21570 34712 34762
69037 73184 85944 89381 90358
4th Prize Rs.200/-
0983 5959 6389 6525 7123 7719 8651
8753 8846 8903
5th Prize Rs.100/-
1143 5532 5826 6259 6589 7257 8917
9056 9345 9592
6th Prize Rs.50/-
0065 0961 2856 4236 5899 7356 9012
0099 1013 2859 4470 5964 7417 9063
0135 1037 2968 4489 6095 7467 9319
0197 1076 3015 4548 6210 7501 9535
0271 1077 3062 4829 6410 7508 9631
0420 1169 3179 4952 6417 7521 9658
0465 1253 3298 4970 6431 7555 9738
0512 1493 3348 5234 6440 7594 9758
0606 1495 3878 5236 6712 7697 9759
0639 1556 3890 5372 6762 7739 9819
0712 1641 3903 5378 6907 8042
0813 1894 4027 5538 7036 8426
0900 2077 4047 5615 7076 8741
0921 2533 4112 5736 7251 8808
0960 2671 4136 5764 7317 8879

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 237177
2nd Prize Rs.7000/- 48648
3rd Prize Rs.3500/-
15110 26247 37319 48428 59981
61533 72121 72700 83321 94744
4th Prize Rs.200/-
0154 0164 2814 4568 4906 5076 7406
8946 9141 9854
5th Prize Rs.100/-
2074 3132 3256 4842 5055 7282 7784
8433 8507 9930
6th Prize Rs.50/-
0145 1194 2997 4185 5595 7113 9006
0269 1637 3002 4252 5775 7297 9076
0320 1691 3004 4349 5816 7447 9103
0327 1787 3232 4484 5911 7530 9133
0424 1824 3247 4485 6056 7797 9225
0481 2122 3630 4487 6191 7817 9294
0493 2176 3655 4699 6238 7957 9527
0503 2249 3714 4982 6383 8066 9874
0689 2284 3867 5094 6683 8231 9882
0774 2461 3924 5310 6689 8250 9946
0908 2483 3932 5430 6720 8521
0915 2573 3966 5455 6827 8533
0934 2643 4119 5462 6838 8656
1080 2731 4144 5520 6843 8764
1109 2837 4172 5585 7100 8876

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 647828
2nd Prize Rs.7000/- 69419
3rd Prize Rs.3500/-
14861 25613 36293 47113 58562
69813 71660 82525 82952 93209
4th Prize Rs.200/-
0047 1442 2886 3499 4886 5265 7735
8368 8992 9772
5th Prize Rs.100/-
0777 1039 2883 3553 3971 4610 4635
8447 8728 9742
6th Prize Rs.50/-
0320 1861 3385 5123 6902 8063 9235
0409 1982 3433 5326 6903 8152 9334
0436 2026 3751 5433 6929 8207 9494
0601 2050 3765 5645 6966 8247 9497
0729 2116 3805 5696 7011 8258 9561
0757 2172 3999 5712 7059 8266 9618
0844 2448 4195 5968 7112 8301 9749
0902 2678 4402 5989 7348 8350 9854
0955 2722 4533 6030 7450 8367 9943
1184 2744 4614 6077 7593 8539 9975
1251 2903 4666 6214 7835 8615
1377 2908 4688 6538 7899 8731
1487 2913 4822 6540 7930 9000
1541 3086 4823 6545 8024 9011
1711 3256 4865 6742 8027 9016

# ప్రపంచ సుందరీమణుల్లో టాప్-9 దీపికా పదుకొనె

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ప్రపంచంలోనే అత్యంత అందమైన మహిళగా జోడీకామర్ గుర్తింపు పొందింది. భారత్‌నుంచి టాప్ పదిమంది ప్రపంచ అందగత్తెల్లో దీపికా పదుకొనె ఒక్కరే చోటుసంపాదించారు. బియాన్స్, కిమ్ కదర్షియాన్‌సైతం టాప్ పదిలోకి వచ్చేసారు. బ్రిటన్‌కు చెందిన ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ జూలియన్ డి సిల్వ ఈమేరకు అందమైన మహిళల వివరాలను ప్రకటించారు. పురాతన గ్రీక్‌టెక్నిక్‌లకు అధునాతన కంప్యూటరైజ్డ్ మ్యాపింగ్ స్ట్రాటజీని, అంటే గోల్డెన్ రేషియో ఆఫ్ బ్యూటీని జోడించి డిసిల్వ మహిళలకు స్థానాలు కేటాయిస్తుంటారు. దీపికా పదుకొనె తొమ్మిదవ ర్యాంకు సాధించింది. జెండయా, బెల్లా హడిడ్, జోడికామర్ మొదటిస్థానంకోసం పోటీపడ్డారు. జోడీకామర్ మొదటిస్థానంలో రాగా జెండయా, బెల్లా హడిడ్ రెండుమూడుస్థానాల్లో ఉన్నారు. ముఖ కవళికలు, భౌతికరూపం అన్నీ చూసిన తర్వాత ర్యాంకులను డిసిల్వ కేటాయిస్తుంటారు. జోడీ కామర్ 98.7 పాయింట్ల స్కోరుసాధించింది. కచ్చితమైన ముఖాకృతికి కేవలం 1.3శాతం దూరంలోనే ఉండిపోయింది. జెండయా 94.37శాతం, బెల్ల హడిడ్ 94.35, బియాన్స్ 92.44 శాతం, ఆరియానా గ్రాండే 91.81శాతం, టైలర్‌స్విఫ్ట్ 91.64, జోర్డాన్‌డన్ 31.39, కిమ్ కదర్షియాన్ 91.28, దీపికా పదుకొణె 91.22శాతం, హోయీన్‌జంగ్ 89.63శాతం స్కోరుతో టాప్‌టెన్‌స్థానాలు దక్కించుకున్నారు.



సోమవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# చంద్రచూడ్ నియామకం


≫ వ్యవహరించారు. జస్టిస్ చంద్రచూడ్ రెండో తరం న్యాయమూర్తిగా వచ్చారు. ఆయన తండ్రి జస్టిస్ వైవిచంద్రచూడ్‌కూడా దేశ 16వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసారు. సుదీర్ఘకాలం వైవి చంద్రచూడ్‌పనిచేసారు .కొత్తచీఫ్‌జస్టిస్ 2016 మే 13వ తేదీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసారు. ఆయన జ్యుడిషియల్‌కెరీర్‌ను బాంబే హైకోర్టులో న్యాయమూర్తిగా 2000వ సంవత్సరం మార్చి 29నుంచి ప్రారంభించారు. 1998 నుంచి బాంబే హైకోర్టు బెంచ్‌కు నియమితులయ్యేంత వరకూ ఆయన అదనపు సొలిసిటర్ జనరల్‌గా పనిచేసారు. బాంబే హైకోర్టు 1998 జూన్‌లో ఆయన్ను సీనియర్ న్యాయవాదిగా ప్రకటించింది. బోధనా రంగంలోను, ప్రాక్టీసు పరంగా కూడా డివైచంద్రచూడ్ విశేష అనుభవం కలిగిన ప్రముఖులు.

# కృష్ణా బోర్డు చర్చలకు హాజరుకాని ఎపి, టిఎస్

≫అయితే ముందుగానే ఖరారైన కార్యక్రమాలు ఉన్నందున తమకు వీలు కాదని, మరో రోజు సమావేశం నిర్వహించాలని ఏపీ అధికారులు ఇప్పటికే బోర్డుకు లేఖ రాశారు. ఇటు తెలంగాణ అధికారులు సైతం ఆర్‌ఎంసీ సమావేశంపై అసంతృపిగా ఉన్నారు. తమ అభిప్రాయాలను పొందుపరచడం లేదని,తాము అడిగిన సమాచారం ఇవ్వడం లేదని అంటున్నారు.అలాంటి పరిస్థితుల్లో ఆర్‌ఎంసీ సమావేశంలో పాల్గొనడం వల్ల ఏం ఫలితం ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. తమ అభిప్రాయాలను నివేదికలో పొందుపర్చడంతో పాటు తాము కోరిన సమచారం ఇచ్చిన తర్వాతే సమావేశం నిర్వహించాలని ఇప్పటికే లేఖ కూడా రాశారు.ఈ పరిస్థితుల్లో రెండు రాష్ట్రాల అధికారులు సోమవారంనాటి సమావేశానికి హాజరు కాలేదు. కాగా, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అధికారులు రానప్పటికీ ఆర్కే పిళ్లై నేతృత్వంలో సమావేశం జరిగింది.త్వరలోనే మరోమారు సమావేశం నిర్వహిస్తానని,ఎప్పుడు నిర్వహించాలనేది ఈ మారు అడుగుతానని పిళ్లై అన్నట్లు తెలిసింది. అప్పుడుసమావేశానికి ఎలా రారో తాను చూస్తానని ఆర్కే పిళ్లై వ్యాఖ్యానించినట్లు సమాచారం.

# 'సుప్రీం'లో చుక్కెదురు..

≫ వాదించారు.ఎన్జీటీలోని పలు అంశాలపై ఆయన సుప్రీం కోర్టుకు సమగ్రంగా వివరించారు. అయితే ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు విన్న తరువాత సుప్రీం కోర్టు ఎన్జీటీ తీర్పులోని పలు అంశాలపై విచారణ కొనసాగిస్తామని చెబుతూనే ఎన్జీటీ సిఫారుసులను యథాతథంగా అమలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపడతామని ధర్మాసనం తెలిపింది.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63 కోట్లు

మరణాలు-65.71 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు -2675

మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 77

మృతులు -0

## వారం - వర్జ్యం

18-10-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
అష్టమి ఉ.09-12; పుష్యమి పూర్తి
వర్జ్యం మ.12-44 ల 02-30
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# ఇదేనా ప్రజాస్వామ్యం?

≫ ఇంకా రిమాండ్‌లో ఉన్నారని,వారిని విడిపిస్తామన్నారు.ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ప్రజలకు కనీసం అభివాదం చేసేందుకు కూడా అవకాశం లేకుండా తనపై పోలీసులు ఆంక్షలు విధించారన్నారు.ఇటువంటి ఆంక్షలే భవిష్యత్తులో విధించకుండా,జగన్ ప్రభుత్వాన్ని నియంత్రించేలా న్యాయపోరాటం చేయనున్నట్లు తెలిపారు.కేసులకు కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదన్నారు.విశాఖలో పోలీసులు అరెస్ట్ చేసిన నాయకులు,కార్యకర్తలకు జనసేన లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు.ప్రాథమిక హక్కులకు పోలీసులు గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేసారు.జనసేనాలు బలమైన పోరాటాలకు సిద్దం కావాలన్నారు. న్యాయపరమైన అంశాల్లో జనసేన శ్రేణులను చైతన్య పరుస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై మరింత బలీయంగా గొంతు విన్పించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేసారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వారే కాలరాస్తే న్యాయపరంగా ఎదుర్కోడానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు.జనసేన ఇకపై ప్రభుత్వంపై పలు ఉద్యమాలు చేపడుతుందన్నారు.ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై న్యాయపోరాటం చేస్తామన్నారు.ఇందుకు పార్టీ పెద్దలతో చర్చించి కార్యచరణ చేపడతామన్నారు. ఎవ్వరెవ్వరో తమ పార్టీపై అసంబద్దంగా వ్యాఖ్యానిస్తుంటారని,వారికి గట్టిగానే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.ప్రభుత్వం ప్రజాభిష్టం మేరకు పాలన చేయాలని,పోలీసులతో పాలన కొనసాగించలేదన్నారు.క్రిమినల్ పాలిటిక్స్‌కు తాము వ్యతిరేకమన్నారు.విశాఖ గర్జన కన్నా తాము ముందుగానే జనవాణికి అనుమతి తీసుకున్నామని పునరుద్ఘాటించారు. విశాఖలో తమ పార్టీ నేతలను,మహిళలను చూడకుండా బెల్టులతో కొట్టి హింసించారన్నారు.ఈ వ్యవహారాన్ని అంత తేలికగా తీసుకోమన్నారు. పవన్‌కల్యాణ్‌ను బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు,ఇతర బిజెపి నేతలు కలుసు కున్నారు. ఆయనను పరామర్శించి విశాఖఘటనకు దారి తీసిన పరిస్థితులపై సమీక్షించారు.విజయవాడ నోవెల్ హోటల్‌లో వారు బిజెపి,జనసేనల ఐక్యంగా వైకాంగ్రెస్‌పై ఉద్యమించేందుకు కార్యచరణ రూపకల్పన చర్చించారు.పలు అంశాలపై సమాలోచనను నిర్వహించారు.

# రైతులేనిదే అభివృద్ధి అసాధ్యం

≫ నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతుల కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాల రూపంలో లక్ష కోట్లకు పైగా నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. డిఏపి ఎరువుల విషయంలో ఒక బస్తా ధర మార్కెట్‌లో రూ.3,840లు వుండగా ఇందులో కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క బస్తాకు రూ.2,500లు సబ్సిడీగా అందిస్తుంటే రైతులు రూ.1,300లు చెల్లించి మాత్రమే డిఏపి కొనుగోలు చేస్తున్నారన్నారు. అలాగే యూరియా ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క బస్తాకు రూ.2,236లు సబ్సిడీగా అందిస్తుంటే రైతులు రూ.266లు మాత్రమే చెల్లించి యూరియా కొనుగోలు చేస్తున్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. గ్యాస్ సబ్సిడీ మాదిరిగానే యూరియా సబ్సిడీని కూడా రైతుల అక్కౌంట్లలోకి జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. యూరియా ఎరువుల కొనుగోలులో రైతుల ఇబ్బందులు గ్రహించిన మోదీ ప్రభుత్వం వేపపూత పూసిన యూరియా బస్తాలు అందుబాటులోకి తీసుకురావడం వల్ల రైతులకు సమృద్ధిగా మార్కెట్‌లో యూరియా అందుబాటులో వుండటంతో పాటు కెమికల్ ఫ్యాక్టరీలకు చెక్ పెట్టారన్నారు. రైతులు ఎరువులు ఆధారిత పంటలపై కాకుండా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టిసారించాలని మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. దేశవ్యాప్తంగా 45 కోట్ల మందితో జన్ ధన్ బ్యాంకు అక్కౌంట్లు తెరిపించగా అందులో 25 కోట్ల మంది మహిళలే వున్నారనేది గుర్తించాలన్నారు. ముందుగా మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆళ్ళనానితో కలిసి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని మంత్రి కిషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్‌డిఓ కె.పెంచల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అదధికారి వై.రామకృష్ణ, తహశీల్దార్ సోమశేఖర్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధి సుబ్బారెడ్డి, కె.సత్యనారాయణ, ఖాళిదాస్, ప్రమాణిక్, శ్రీరామాంజనేయ మెన్యూర్స్ కంపెనీ అధినేత మామిళ్ళపల్లి జయప్రకాష్, బిజెపి నాయకులు అంబికా కృష్ణ, పాకా సత్యనారాయణ, శరణాల మాలతీరాణి, భూపతిరాజు శ్రీనివాసువర్మ, నిర్మల కిషోర్, లక్ష్మీపతిరాజు, దేవి పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**వృషభం:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. సమయస్ఫూర్తితో వ్యవహరించండి.

**మిథునం:** అనుకోని బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు.

**కర్కాటకం:** చిరకాల కోరిక తీరుతుంది. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**సింహం:** స్వగృహ రుణాలు తీరుస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**తుల:** దీర్ఘకాలిక రుణాలు అనూహ్యంగా రద్దు అవుతాయి. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో వత్తిడి అధికం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా. చర్చలు వాయిదా.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు.నూతన వాహన ప్రాప్తి.

**మీనం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రోజుకు 20వేల టోకెన్లు!

### త్వరలోనే సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అటు వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగియడం...ఇటు పెరటాసి మాసం శనివారాలు దాదాపు పూర్తికావడంతో భక్తుల రద్దీ మోస్తరుగా కొనసాగుతోంది. దేశంలోని పలు ప్రాంతాలనుంచి తిరుమలకు వచ్చే భక్తులు రోజువారీగా సుమారుగా 90వేలమంది వరకు ఉంటుంది. ఇంతమంది కొండపైకి చేరుకుంటే సర్వదర్శనం సమయం కూడా 12గంటలు పైగానే పడుతుంది. ఈ నేపథ్యంలో సాధారణ సర్వదర్శనం విధానాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం కొనసాగిస్తూ ఏకంగా బయటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సాఫీగా, సంతృప్తిగా తక్కువ సమయంలో ఇష్టదైవమ్ దర్శనం చేయించేలా టిటిడి పెద్దలు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం తిరుపతిలో రోజుకు 20వేలవరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. టోకెన్లు పొందిన భక్తులు ఆయా తేదీల్లో ఆ సమయానికి కొండకు చేరుకుంటే వసతి ఇబ్బందులు తగ్గుతాయి. పైగా సామాన్యభక్తులు కొంత సులభంగా స్వామివారిని దర్శనం చేసుకునే వెసలుబాటు కలుగుతుంది.

రానున్న పదిరోజుల్లోనే తిరుపతిలో టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు జారీచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.



**సత్వరదర్శనం కోసమే టైమ్‌స్లాట్:** వెంకన్న దర్శనం కోసం వస్తున్న అశేషసంఖ్యలో సామాన్యభక్తులకు మరింత సంతృప్తికరంగా, సత్వరం దర్శనం చేయించేందుకు వీలుగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయాలని పాలకమండలి ఇప్పటికే నిర్ణయించింది. ఈ టోకెన్లు తిరుపతిలోని శ్రీనివాసం, భూదేవికాంప్లెక్స్‌తోబాటు టిటిడి సత్రాల్లో కౌంటర్లలో జారీచేయాలని నిర్ణయించారు. భక్తులు సాఫీగా కౌంటర్లవద్దకు చేరుకునేందుకు వీలుగా క్యూలైన్లు, భక్తుల మధ్య తోపులాట జరగకుండా నియంత్రించేలా ఏర్పాటుచేశారు. సరాసరిగా రోజువారీగా దేశంలోని అనేక ప్రాంతాలనుంచి భక్తులు 70వేలవరకు తిరుపతికి చేరుకుంటున్నారు. ఇక్కడ భక్తులు తమ దర్శనానికి సంబంధించి ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లను పొందిన తరువాత అదేరోజుగానీ, మరుసటిరోజు దర్శనం కేటాయించేలా చూడనున్నారు. భక్తులు రద్దీ పెరిగే వారాంతంరోజుల్లో 24గంటలు సమయం పట్టినా ముందు వచ్చిన భక్తులకు ముందుగానే అనే విధంగా టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయనున్నారు. రోజువారీగా సుమారుగా 20వేల వరకు ఈ టోకెన్లుజారీచేయాలని టిటిడి వర్గాల ఆలోచన. భక్తులు తమకు సంబంధించి ఆధార్‌కార్డుతో తిరుపతికి వస్తే టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు జారీచేస్తారు. ఆరునెలల క్రిందట వరకు తిరుపతిలో భక్తులకోసం ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టోకెన్లు జారీచేసేవారు. గత ఏప్రిల్ నెలలో తలెత్తిన పరిణామాలతో తాత్కాలికంగా రద్దుచేశారు. ఇటీవల జరిగినో ›డయల్ యువర్ ఇఓ"కార్యక్రమంలోనూ పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఓ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా త్వరలోనే తిరుపతిలో (సర్వదర్శనం టైమ్‌స్లాట్)ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేస్తామని వెల్లడించారు. ఉదయం 6గంటల నుంచి ఆయారోజుకు సంబంధించి టోకెన్లు జారీకానున్నాయి. రోజుకు 20వేల టోకెన్లు జారీఅయితే ఆ తరువాత మరుసటిరోజు దర్శనానికి సంబంధించిన టోకెన్లు ఇస్తారు. టైమ్‌స్లాటెడ్ టోకెన్లు పొందిన భక్తులు వీలైనంతవరకు తిరుపతిలోనే వసతి పొందాలని టిటిడి అధికారుల విజ్ఞప్తి. తిరుమలలో ఉన్న అతిధిగృహాలు, కాటేజీల గదులు 30వేలమంది వరకు మాత్రమే బసకల్పించే వీలుంది. ఆ పై భక్తులు కొండకు వస్తే వసతి కష్టంగామారింది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని టిటిడి శ్రీనివాసం వసతి సముదాయం, మాధవం, విష్ణునివాసం, టిటిడి సత్రాలు తదితర చోట్ల భక్తులు గదులు తీసుకుని బసచేయాలని కోరుతున్నారు.



## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం ప్రముఖులు దర్శించుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మాజీ ఎంపి వి. భాకర్‌శాస్త్రి, పుదుచ్చేరి స్పీకర్ సెల్వంకుటుంబంతో కలసి వెంకన్న సేవలో పాల్గొని ఆశీస్సు లందుకున్నారు. వీరికి టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల,అక్టోబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసిమాసం చివరకు చేరుకోవడంతో తిరుమలలో భక్తులరద్దీ మోస్తరుగా కొనసాగుతోంది. తమిళ భక్తులకు పవిత్రమైన మాసం కావడంతో కాలినడకన తమిళభక్తులు ఎక్కువసంఖ్యలో తిరుమలకు వస్తున్నారు. సోమవారం సాయంత్రానికి వైకుంఠం-2లో 28కంపార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి 12గంటలు కేటాయిస్తున్నారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం భక్తులు తిరుగుప్రయాణానికి బస్సుల్లో రద్దీ కనిపించింది.

## దాడులు చేస్తే అరెస్టు చేయకుండా సన్మానాలు చేయాలా?

### రాష్ట్ర జలవనరులమంత్రి అంబటి రాంబాబు



**సచివాలయం, అక్టోబర్17, ప్రభాతవార్త:** చంద్రబాబుకు పవన్ 3 రోజులు కాల్‌షీట్ ఇచ్చారని, అందులో భాగంగానే విశాఖలో అలజడి సృష్టించారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు దుయ్యబట్టారు. ఏపీలో అతిపెద్ద నగరం విశాఖపట్నం దేశంలోని నరగరాలతో పోటీపడగల నగరం అన్నారు. చంద్రబాబు నుంచి ప్యాకేజ్ తీసుకొని కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రులపై దాడులు చేయించారు. విశాఖ గర్జనకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. దాడులు చేస్తే అరెస్టు చేయకుండా సన్మానాలు చేయాలా.. హింసను ప్రోత్సహిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా అంటూ మంత్రి ప్రశ్నించారు. అమరావతి పాదయాత్ర పేరుతో రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. అమరావతిలో తప్ప మరో చోట అభివృద్ధి జరగడం చంద్ర బాబు, రామోజీరావులకు ఇష్టం లేదన్నారు. టీడీపీ రౌండ్ టేబుల్ సమావేశంలో నోటికొచ్చినట్టు మాట్లాడారు. మా గర్జనకు 10 వేల మంది వచ్చారన్నారు.. మీకు అసలు కళ్లుఉన్నాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు వాణి వినిపించేందుకు పవన్ విశాఖ వచ్చారని ధ్వజమెత్తారు. మేం గర్జన తేదీ ప్రకటించిన తర్వాతే పవన్ తన పర్యటనను ఖరారు చేశారన్నారు. గర్జనకు వచ్చిన ప్రజాదారణను డైవర్ట్ చేయడానికే పవన్ ప్రయత్నం చేశాడన్నారు. జనసేన పేరు మార్చుకుని, బాబు సేన..అహింసా సేనగా పెట్టుకోవాలన్నారు. హింసను ప్రేరేపించిన ఏ రాజకీయపార్టీ బతికిబట్టగట్టిన చరిత్ర లేదన్నారు. విశాఖకు పాలనా రాజధాని వచ్చి తీరుతుందని, ఇది తథ్యం అని అంబటి రాంబాబు అన్నారు.



కెమికల్స్ నీరు కలిసిన చేపల చెరువు

## కెమికల్స్ కలిసిన నీటితో రూ.3లక్షల విలువైన చేపలు మృత్యువాత

**ఎ కొండూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గొల్లమందల వావిలాల చెర్వులో సుమారు రూ.3లక్షల విలువగల చేపలు విషపూరిత కెమికల్స్‌ను కొందరు గుర్తు తెలియని ప్రయివేట్ కెమికల్స్ ఫ్యాక్టరీ యజమానులు రేపూడి విప్పలవాగు, దాని పక్కనే మరో పంట కాల్వలో ట్యాంకర్ ద్వారా వదలటంతో ఆ నీరు చెఱువులోకి వెళ్లడంతో ఆ నీరు చెరువులోకి వెళ్లడంతో చేపలు మృతి చెందాయి. ఈ వావిలాల (గొల్లమందల చెర్వు)లో మలమంటి నాని, వంకలపాటి సాంబశివరావు, షేక్ తురాబ్, సింగిశాల వెంకయ్య అనే లీజుదారులు చెరువులో చేపలు పెంచే నిమిత్తం రూ. 8లక్షల విలువ గల చేప పిల్లలను పెంచి పోషిస్తున్నారు. రేపూడి గ్రామం వద్ద గల విప్పలవాగు, పక్కనే మరో పంట కాల్వలో ఈ కెమికల్స్‌ను ట్యాంకర్ ద్వారా విడుదలచేయడంతో ఆ కెమికల్స్ నీరు చెరువుతో పాటు వరిపంట పొలాలకు సరఫరా కావడంతో కొన్ని వరిపొల్లాల్లో వరిపంట పూర్తిగా మాడిపోవడంతో ఆరుకాలం కష్టించి వరిపంట పండిస్తున్న సన్న, చిన్నకారు రైతులు ఆర్థికంగా నష్టపోయి గగ్గోలు పెడుతున్నారు. ఇకనైనా రేపూడి ప్రాంతంలోని విప్పలవాగు, మరో పంటకాల్వ వద్ద ట్యాంకర్ ద్వారా కెమికల్స్ విడుదల చేసి చేపలుపెంచే లీజుదారులను, వరిపంట దెబ్బతిని నష్టపోయిన సన్న, చిన్నకారు రైతులను ఆదుకోవాలని, అలాగే కెమికల్స్‌ను ట్యాంకర్ ద్వారా వేరే ప్రాంతాల నుండి తీసుకువచ్చి రేపూడి విప్పలవాగు వద్ద, పంట కాల్వ వద్ద విడుదల చేసిన గుర్తు తెలియని కెమికల్స్ ఫ్యాక్టరీ యజమానులను గుర్తించి తమకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఎ కొండూరు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు మలమంటినాని అనే చేపల చెర్వు పెంపకం లీజుదారుడు స్థానిక విలేకరులకు తెలిపారు.

## జూటూరులో వైఎస్సార్సీ సానుభూతిపరులపై టిడిపి నాయకుల దాడి

### ఒకే కుటుంబానికి చెందిన 5గురికి తీవ్రగాయాలు

### దాడిలో 11మంది టిడిపి నాయకులు

### గ్రామంలో పోలీసులు అలర్ట్

### భయాందోళనలో గ్రామస్తులు

**పెద్దపప్పూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** మండలంలోని జె.సి సోదరుల స్వగ్రామం జూటూరులో ఫ్యాక్షన్ పడగ విప్పింది. సోమవారం పొలాలకు వెళ్లే దారి విషయమై గ్రామానికి చెందిన వైసిపి సానుభూతిపరులను ఇదే గ్రామానికి చెందిన నారాయణరెడ్డితో పాటు 11 మంది టిడిపి నాయకులు కొడవళ్లు, కర్రలతో ఇంటిపైకి వెళ్లి దాడికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో వైసిపి సానుభూతిపరులైన ఒకే కుటుంబానికి చెందిన రామ్మోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామిరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
చిట్ టెండరు నోటీసు
నెం. 02/జె.ఓ.ఓ/2022-23, తేది: 13.10.2022
గుంటూరు పరిధిలో వట్టిచెరుకూరు మండలంలోని వింజనంపాడు గ్రామములో వివిధ నిధుల ద్వారా పైప్‌లైన్ నిర్మాణం పనికి అంచనా విలువ: రూ.5.00 లక్షలకు టెండరు పిలువబడుచున్నవి. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది: 21.10.2022, సా.5గం. వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును.
సం/-. ఉప కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుధ్య ఉప విభాగము-1, గుంటూరు.
DIPR.No. 6326/CL/Advt/1/1/2022-23 తేది: 17.10.2022

## రాజధానిపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉండాలి

### వచ్చే ఎన్నికల్లో ఆంధ్రా నుంచి పోటీ: లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ



**విజయవాడ,అక్టోబరు17.ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక స్పష్టతతో ఉండాలని, తికమకలు చేస్తే ఇబ్బందులు పాలవుతుందని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ కీలక వ్యాఖలు చేసారు. రాష్ట్రానికి ఏకైక రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నారు ముందు చూపులేకుండా ఏపీ ప్రభుత్వం సంక్షేమం పేరటి ఎడాపెడా అప్పులు చేస్తే, చివరికి శ్రీలంక మాదిరిగా మారుతుందన్నారు. సంక్షేమం ఒక్కటే అమలు చేస్తే సరిపోదని, ఆ వంకతో అభివృద్ధిని విస్మరించడం సరికాదన్నారు. ఏపీకి ప్రత్యేకహోదా అంశం పెండింగ్‌లో ఉందని, విభజన హామీలు నేరవేరలేదన్నారు. అందు వలన ఏపీ నుంచి వచ్చే ఎన్నికల్లో లోక్‌సత్తా పోటీ చేస్తోందన్నారు. విజయవాడలో జరిగిన లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశం ఈ పర్యాయం ఏపీకి ప్రయోజనం కలిగించేందుకు జెపీ పోటీ చేయాలని ఈ కార్యవర్గం సమావేశం ఏకగ్రీవంగా తీర్మా నించింది. లోక్‌సత్తా కలిసి వచ్చే వారితో నూతన రాజకీయ వేదిక నిర్మాణం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. త్వరలో పార్టీ నేతలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించాలని తీర్మానించారు. రాష్ట్రంలో మౌలిక మార్పులకు ప్రజలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా జయప్రకాశ్‌నారాయణ పిలుపునిచ్చారు. ఏపీలో పాలన గాడితప్పిందని, ఈ పరిస్థితి మారాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి. రుణాలు పెరగడంపై జేపీ ఆందోళన వ్యక్తం చేసారు. అప్పు చేసి పప్పుకూడా సరైన పద్ధతి కాదన్నారు. రేపటి భవవిష్యత్తు కోసం పునాదులు వేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిని పణంగా పెట్టి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ముందు చూపులేకుండా ప్రభుత్వం రాజకీయ పార్టీలు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగాయని ఏపీ ప్రభుత్వం చెబుతుంది నిజం కాదన్నారు. ఆ పాఠశాలల్లో ఇంగ్లీషు అర్థం కావడం లేదన్నారు. అయితే ఇంగ్లీషు మాధ్యమానికి వ్యతిరేకం కాదన్నారు.

## లోబావిని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం

### దేవస్థానం చైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న కైలాసగిరుల్లోని తీర్థాలను అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ప్రత్యేక నిపుణుల కమిటితో పలు ప్రాంతాలను పరిశీలించి ప్రణాళికలు రూపొందించుటకు సమాలోచనలు జరిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి నాడు పరిపాలించిన రాజులు కైలాసగిరుల్లో 24వేల ఎకరాల భూములు కేటాయించారు. అయితే కాల క్రమేణ ఈ భూములు అక్రమణలకు గురై ప్రస్తుతం సుమారు 5వేల ఎకరాలు ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉందని వాస్తవంగా ఎంత భూమి మిగిలి ఉందో సర్వే జరిపి రాతమూలకంగా తమకు భూములు అప్పగించాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆర్‌డిఓను కోరినట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ స్థల పురాణంలో 324 తీర్థలున్నట్లు చెబుతుందని అయితే అవి అన్ని కాలగర్భంలో కలసి పోయాయని అయితే అందుబాటులో ఉన్న వాటికి పూర్వ, మహాదశ కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

**భరద్వాజ తీర్థం పర్యాటక కేంద్రం:** శ్రీకాహస్తీశ్వరాలయానికి సమీపంలో కొండల మధ్య భరద్వాజ తీర్థం ఉందన్నారు. ఈ ప్రాంతాలను పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని చైర్మెన్ వివరించారు. ఇక్కడ కోట్ల రూపాయలతో దేవస్థానం 125గదుల సత్రాలను నిర్మిస్తే, మరో డార్మెంటరీని టిటిడి నిర్మించిందన్నారు. ఇక్కడ సదుపాయాల కల్పనకు దేవస్థానం చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే ఇక్కడి భరద్వాజాశ్వరాలయంతోపాటు ప్రకృతి అందాలను ఆహ్లాదంగా వచ్చే భక్తుకు స్థానికులకు ఆహ్లాదంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక్కడి ఆలయాన్ని చోళరాజులు నిర్మించినట్లు దాఖలాలు ఉన్నాయని వివరించారు. కైలాసగిరుల్లో వెలసిన తీర్థాలను అభివృద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగానే సోమవారం పరిశీలనలు జరిపామని తెలిపారు. హరహర తీర్థంలో వెలసిన మూలవిరాట్టుకు సోమవారం షోడషాభిషేకాలు సమర్పించి నైవేద్య ప్రసాదాలు అందించినట్లు వివరించారు. ఆలయంతో పాటు కైలాసగిరుల్లోని ఆలయాలను దర్శించుకునే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇక భరద్వాజ తీర్థంలో శిధిలమైన నందీశ్వరుని స్థానంలో కొత్త నందిని ప్రతిష్ఠించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కైలాసగిరులను అద్భుతంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో, ముందుచూపుతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి కైలాసగిరి చుట్టూ 21 కిలో మీటర్లు రూ.18కోట్లతో సిమెంటు రోడ్డును ఏర్పాటు చేసారని తెలిపారు. అలాగే హర హర తీర్థంలో ప్రకృతి అందాలు భిన్నం కాకుండా శోభాయమాంగా తీర్చి దిద్దుటకు భక్తులు ఇక్కడ కొంత సేపు సెద తీరటానికి మండపాన్ని నిర్మించాలని కూడా ఇంజనీరింగ్ విభాగం అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించినట్లు చైర్మెన్ వివరించారు. ఆయనతో పాటు పరిశీలనల్లో ఇంజనీరింగ్ సిబ్బంది హరి, కుమార్, వేణు, కుమారస్వామి, నరసింహా, మురళిలతో పాటు స్థానిక అనుభవం ఉన్న భక్తులు పాల్గొన్నారు.



హర హర తీర్థంను పరిశీలిస్తున్న చైర్మెన్ శ్రీనివాసులు



## వదలని వానలతో సాగని వ్యవసాయ పనులు

### దిక్కుతోచని స్థితిలో విలీన మండలాల రైతులు

### దుక్కులు చెయ్యడానికి అనువుకాని పరిస్థితి

**కూనవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** విలీన మండలాల్లో గోదావరి వరదల అనంతరం వదలని వానలతో వ్యవసాయం ముందుకు సాగని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వరదలు నాలుగు పర్యాయాలు రావడం, అనంతరం ఎడతెరిపి లేకుండా వర్షాల కారణంగా కూనవరం, విఆర్‌పురం, చింతూరు, ఎటపాక మండలాల్లోని కొన్ని వ్యవసాయ భూముల్లో దుక్కులు చెయ్యని పరిస్థితి నెలకొంది. ఈ మండలాల్లో ప్రధానంగా వాణిజ్య పంటలైన మిర్చి, లంక పొగాకు, పత్తి పంటలతో పాటు ఆహార ధాన్యాలు పెసరి, మినుము, కంది, వరి, తదితర పంటలు పండిస్తారు. పోలవరం కాఫర్ డ్యాం కారణంగా వరదల సమయంలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండటం జరిగింది. వరదలు తగ్గిన వెంట వెంటనే వర్షాలు రావడం కారణంగా పోలాల్లో దుక్కులు చెయ్యలేని పరిస్థితి ఏర్పడింది. మిర్చి సాగు కోసం లంక పొగాకు సాగుకోసం రైతులు వేసిన నారుముళ్ళు పెరిగిపోవడం జరుగుతుంది. పెరిగిన నారును వేస్తే దిగుబడి రాదని రైతులు అంటున్నారు.

ఇదే పరిస్థితి లంక పోగాకు నారుముళ్ళలో కూడా కొనసాగుతోంది. పెరిగిన నారు ఏమాత్రం పనికివస్తుందో.. రాదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో సారవంతమైన నేలలు ఉండటం, మిర్చి పంటకు అనుకూలంగా ఉండటం కారణంగా ఎక్కువ మంది రైతులు మిర్చిని సాగు చేస్తారు. ఎకరానికి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి, లంక పోగాకు సాగు చేస్తుంటారు. మిర్చి పంట ఇప్పటికే మొక్కవేత పూర్తి చేసి, పైపాటుకు మొక్కలు పెరగాల్సి ఉందని, కాని నేటికి వర్షాల కారణంగా దుక్కులు చేసిన పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ఇక ఆహార ధాన్యాలు మినుము, పెసర, కంది, మొక్కజొన్న పంటలు వేసే సమయం ఆసన్నమైనా పోలాలు ఎండకపోవపడం వల్ల దుక్కులు కూడా చెయ్యలేదు. ప్రత్తి పంట పండించే రైతుల పరిస్థితి కూడా ఈ విధంగానే ఉంది. వదలని వర్షాల కారణంగా వ్యవసాయ పనులు ముందుకు సాగక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇదిలా ఉండగా మళ్ళీ ఆంధ్రకు తుఫాన్ వాయుగుండం రాగలదని సిత్రాంగ్‌గా నామకరణం చెయ్యడం జరిగిందన్న వార్తలతో రైతాంగం దిగులు చెందుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది రైతులకు పరిస్థితులు అనుకూలంగా లేవని చెప్పవచ్చు.

# మార్చి 23 నాటికి టిడ్కో ఇళ్లు పూర్తి

### లబ్ధిదారులకు అప్పగింత

### రుణం చెల్లించటానికి కొందరు విముఖత

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టినో ఎన్ టి ఆర్ భరోసా ' పథకం ఇళ్ళ అప్పగింతలో ప్రస్తుత సర్కార్ కసరత్తు చేస్తుంది. 2019 నాటికి అర్థాంతరంగా ఆగిన ఇళ్ళకు పూర్తి స్థాయి సామర్థ్యం కల్పించి మార్చి 23 నాటికి అప్పగించుటకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే గతంలో సొమ్ములు చెల్లించిన కొందరు లబ్ధిదారులు బ్యాంకు రుణం చెల్లించటానికి తమకు స్థోమత లేదని రాతమూలకంగా ఇస్తున్నారు. అలాంటి వారికి సొమ్ములు వాపసు ఇవ్వటానికి సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్లు పనులు ఆపేసారు. ఇలా మూడేళ్ళు గడిచింది, ప్రభుత్వం వత్తిడితో అధికారులు పరుగులు తీస్తున్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు ముగ్గురు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి చకచకా పూర్తి చేయటానికి కృషి చేస్తున్నారు. మొదట డిసెంబర్ ఆఖరుకు పూర్తి చేయాలని భావించారు. కానీ పనులుకు వర్షాకాలం అడ్డుగా ఉన్నందువల్ల మార్చి నాటికి అందించుటకు యుద్ధ ప్రాతిపదికపై పనులు సాగిస్తున్నారు. కొత్తగా ప్రస్తుతం ప్రారంభం కాని ఇళ్ళ డిడిలు వాపసు తీసుకెళ్ళాలని అపిట్‌కో అధికారులు లబ్ధిదారులకు చెబుతుండటంతో ఆందోళన చోటు చేసుకుంది. ఐదేళ్ళ క్రితం అప్పులు చేసి వడ్డీలకు సొమ్ములు తెచ్చి డిడిలు అందిస్తే ఇప్పుడు సాధ్యం కాదంటే ఎలా అని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇంత కాలం చెల్లించిన వడ్డీ ఏమైందని ప్రశ్నిస్తున్నారు. అయితే పూర్తి అయిన ఇళ్ళ అప్పగింతకు సంబంధించి పరిశీలనల మీద పరిశీలనలు వీరు అర్హులా? కాదా? అని సర్వేలు జరిగి ఖరారు చేసారు.

**శ్రీకాళహస్తిలో ఇళ్ల పయనమెటు సాగింది?!**

శ్రీకాళహస్తి నియోజకవర్గ కేంద్రంలో ఎన్ని పట్టాలిచ్చినా, ఎన్ని పక్కా గృహాలు నిర్మించినా లబ్ధిదారుల సమస్య తీరటం లేదు. 2004కు ముందు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు 5వేల పట్టాలు మంజూరు చేశారు. 2004లో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అధికారానికి వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు 7వేల పట్టాలు, పక్కాగృహాలకు సంబంధించి భూమి కొనుగోలు చేసి రాజీవ్‌నగర్‌ను నిర్మించారు. తరువాత 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం సర్కార్ ఇక్కడ ' ఎన్‌టిఆర్ భరోసా పథకంలో' అందరికి ఇళ్ళను ఇవ్వాలని ప్రజల భాగస్వామ్యంతో అపార్టు మెంటులను నిర్మించుటకు నిర్ణయించారు. ప్రజల భాగస్వామ్యానికి సంబంధించిన సొమ్ములకు డిడిలు తీసుకున్నారు. ఇక్కడ మొత్తం6015 మంది లబ్ధిదారుల్ని ఎంపిక చేశారు. అపార్టుమెంట్ నిర్మాణానికి టెండర్లు పిలిచి నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ వారికి అప్పగించారు. ఇందులో డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులకు రూ.7లక్షల విలువ చేసే ఇంటిని ఇస్తారు. ఇందులో రూ.1లక్ష లబ్ధిదారుడు డిడి చెల్లించాలి, ఇలా 2వేల మంది సొమ్ములు చెల్లించారు. తరువాత రూ.50వేల సింగిల్ బెడ్‌రూంలను నిర్మించుటకు సామాన్యమైన లబ్ధిదారులకు రూ.500ల సొమ్ములతో నిర్మించుటకు నిర్ణయించారు. ఈ మేరకు టెండర్లు పిలిచి 6015 ఇళ్ళు నిర్మించుటకు కాంట్రాక్టర్‌కు 2016లో అప్పగించారు. టెండర్ దారునికి 5984 ఇళ్ళ నిర్మాణానికి టెండర్లు పిలిచి నిర్ధారించారు. ఈ నిర్మాణాలకు లబ్ధిదారులు 5244 మంది డిడిలు చెల్లించినట్లు అప్పటిలో అధికారులు తెలిపారు. మొదటి దశలో 2912 ఇళ్ళను పూర్తి చేశారు. అయితే ఇక్కడ మౌళిక సదుపాయాలు రోడ్లు, ఇళ్ల కిటికీలు, విద్యుత్ సదుపాయం కల్పించాల్సి ఉంది.



**దేశం హయాంలోనే పలు సార్లు పరిశీలనలు:**

ఎవరైతే లబ్ధిదారుల్ని ఎంపిక చేసి మంజూరు చేశారో వారి హయాంలోనే పలుమార్లు అర్హుల జాబితాల్ని మళ్ళీ మళ్ళీ పరిశీలించారు. మొదట ఎవరి వద్ద అయితే డిడిలు తీసుకున్నారో వారిలో కూడా అనర్హులున్నారని నిర్ధారించారు. పలు అంక్షలు విధించారు. రెండవ ఫేస్‌లో 3099 ఇళ్ళకు అర్హులని ప్రకటిం చారు. ఇందులో 50శాతం పూర్తి అయినట్లు రికార్డు చేశారు. మూడవ దశ ఇళ్లు మంజూరు కాలేదు. అయితే డిడిలు తీసుకున్నారు. ఎన్నికలకు ముందు 2018 ఉగాదికే ఇళ్ళు ప్రారంభం అని ప్రకటించారు. కానీ జరగలేదు. తరువాత 2019 సంక్రాంతికి ప్రారంభం అని ప్రకటించారు. అయినా లబ్ధిదారులకు అందించలేదు. నిర్మించిన ఇళ్ళకు సంబంధించి కేటాయింపులో పలు నిబంధనలతో డిప్ పద్ధతిలో ఎవరెవరికి ఏఏ ఇల్లు అనేది నిర్ధారించి నిర్ధారించారు. దీనికి పెద్ద పండగ అన్నట్లు లబ్ధిదారుల్ని ఊరించారు.

**కదలిన పక్కాగృహాల నిర్మాణం: మౌలిక సదుపాయాలకు ఏర్పాట్లు:**

జుప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 40నెలలు కావస్తుంది. గతంలో చేపట్టిన పనులుకు సంబంధించి రీటెండరింగ్‌కు ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో కాంట్రాక్టర్ మానుకున్నారు. ఇక్కడ పనులు 75 శాతం పూర్తి అయినా కాంట్రాక్టర్ కంపెనీ ముందుకు రాలేదు. ప్రస్తుతం పూర్తి అయిన ఇళ్ళకు సంబంధించి 4464 మంది అర్హతను బ్యాంకు లింకేజీతో కంప్యూటరీకరణ చేశారు. ఇక పునాదుల స్థాయిలో ఉన్న 1632 మంది లబ్ధిదారులు చెల్లించిన డిడిలను తీసుకోవాలని టిట్‌కో అధికారులు సూచిస్తున్నారు. అయితే ఇందులో అర్హులుంటే వారికి ప్రభుత్వమే ఉచింతంగా ఇళ్ళ స్థలాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇలా రూ.లక్ష డిడిలు చెల్ ్లంచిన వారు సుమారు 400 మంది ఉన్నారు. అలాగే రూ.50వేలు చెల్లించిన లబ్ధిదారులు 300 మంది ఉన్నారు. వారి డిడిలు వాపసు తీసుకోవాలని సూచి స్తున్నారు. దాంతో లబ్ధిదారుల్లో తీవ్ర నిరాశ నిస్ప్రహలు చోటు చేసుకున్నాయి. డిడిలు అప్పగించి ఐదేళ్ళ తరువాత మీకు ఇళ్ళు లేవంటే ఎలా అని వాపో తున్నారు. అయితే ఈ లబ్ధిదారులకు న్యాయంచేయాలంటే స్థలంలేదు. ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ప్రస్తుతం భూములరేట్లుఆకాశంలో చుక్కలు చూపిస్తు న్నాయి. మరి వీరి పరిస్థితి ఏమిటో ఏమో? ముక్కంటీశునికే ఎరుక.

**కమిషనర్ వివరణ:** శ్రీకాళహస్తి పొలిమేరల్లో నిర్మించిన 6వేల పక్కాగృహాలకు మౌళిక సదుపాయాల కల్పనకు ముగ్గురు కాంట్రాక్టర్లకు బాధ్యత అప్పగించినట్లు కమిషనర్ బి.బాలాజి నాయక్ వివరించారు. ఇక కొందరు తాము బ్యాంకు రుణం తీర్చే స్థోమత లేదని మానుకున్నారని అలాంటి వారు 160 మంది ఉన్నారని తెలిపారు. ఒక కాంట్రాక్టర్‌కు రోడ్డు పనులు, మరో కాంట్రాక్టర్‌కు ఎస్‌టిపి, ఇంకొక కాంట్రాక్టర్‌కు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు. మార్చి 2023 నాటికి లబ్ధిదారులకు అప్పగించుటకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

వార్త

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కానీ గమ్యాలు కావు.

-నెహ్రూ

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

తెలుగు రాష్ట్రాల ప్రజానీకాన్ని వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా వరుణదేవుడు విరుచుకుపడడంతో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రధానంగా మెట్టపంటలు ఇప్పటికే దెబ్బతిన్నాయి. గోదావరి, కృష్ణాతోపాటు చిన్నచిన్న నదులు, వాగులు, వంకలు, పొంగి పొర్లడంతో వందలాది గ్రామాలు జలమయ్యమయ్యాయి. నిత్యం కరవుతో అల్లాడే రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లోని గ్రామాల్లో నీరు ప్రవేశించింది. శాశ్వత కరవు నిలయమైన పాలమూరు జిల్లాలో ఈసారి ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాలు, కుంభవృష్టితో అనేక ప్రాంతాలు వరద తాకిడికి గుర య్యాయి. రాజధాని నగరం హైదరాబాద్‌ను కూడా వానదేవుడు వదిలిపెట్టలేదు. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల విలువచేసే రహదారులు దెబ్బతిన్నాయి. ప్రకృతితోపాటు ప్రభుత్వాలు కూడా ప్రజానీకంతో ఆడుతున్న నాటకాల దుష్ఫలితం ఇది. వేడిసోకిన మైనం ముద్దలాగా నీటితడి తగలగానే చెరువుకట్టలు తెగడం, కాలువలకు గండ్లుపడడం, రోడ్లు కొట్టుకుపోవడం మనిషికి మనిషి చేస్తున్న ద్రోహం. రాజకీయజోక్యం కొందరి ఇంజినీర్ల అసమర్థత, అవినీతి, కాంట్రాక్టుల కక్కుర్తి వల్ల వందలాది నీటివనరులు నిరుపయోగంగా మిగిలిపోతున్నాయి. ఇప్పటికే పంటలకు అపారనష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో వానాకాలం పంటలు కోతల దశకు వచ్చాయి. పత్తి ఏరివేత అక్కడక్కడ ఆరంభమయింది. అయినా వర్షాలు వదిలిపెట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా చూసినా ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి వర్షాలు ఆరంభమయ్యాయనే చెప్పొచ్చు. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాల్లో ఏదోఒక ప్రాంతంలో ప్రతిరోజూ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. కొన్ని చోట్ల ముసుర్లతో పరిమితం కాగా, మరికొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తున్నది. ఇప్పుడు వరి, మెట్టపంటల కోతలు రైతులకు సమస్యగా మారిపోయింది. పోనీ వరిపంటను అలాగే కొంతకాలం ఉంచితే ధాన్యం రంగు మారుతుంది. ఆదిలాబాద్ జిల్లాలో కోతకు వచ్చిన సోయాపంటను పొలాల్లోనే వదిలివేస్తున్నారు. పత్తి తీసే దశకు చేరుకున్నా వర్షాలతో రైతులు ముందుకు అడుగువేయలేకపోతున్నారు. ఈ యేడాది వానాకాలంలో కోటినలభైమూడు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాలని అధికారవర్గాలు నిర్ణయించాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయిలో వరి పంట సాగు అయింది. వరిసాగు లక్ష్యం నలభైఐదు లక్షల ఎకరాలు కాగా, లక్ష్యాన్ని మించి దాదాపు మొత్తం అరవైనాలుగు లక్షల యాభైవేల ఎకరాల్లో వరిసాగు చేశారు. పత్తి డెబ్భైలక్షల ఎకరాలు సాగు చేయాలని అధికారులు నిర్ణయిస్తే యాభై లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు అయింది. పత్తి దిగుబడి గణనీయంగా తగ్గే పరిస్థితి కన్పిస్తుంది. ఇక మొక్కజొన్న రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వర్షాలకు తడవడంతో మొలకలు వస్తున్నాయి. మొత్తం మీద అధికవర్షాలు, వరదలతో పంటలకు భారీ నష్టం ఇప్పటికే జరిగింది. రాబోయే వారం పదిరోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వార్తలు రైతులను కుదిపేస్తున్నాయి. ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల నాలుగు రోజుల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. మరొకపక్క కోస్తాకు తుఫాన్ గండం పొంచి ఉందని వాతావరణ శాఖ తాజాగా హెచ్చరించింది. రాబోయే రెండు రోజుల్లో అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడనున్న అల్పపీడనం, వాయుగుండంగా, తుఫాన్‌గా బలపడి ఈ నెల 22 తర్వాత కోస్తా దిశగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇక పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వాయుగుండం థాయిలాండ్ మీదుగా ఈ నెల 18కల్లా ఉత్తర అండమాన్ సముద్రంలోకి ప్రవేశించి ఉపరితల ఆవర్తనంగా మారే అవకాశం ఉందని మరొక అంచనా. ఇది పశ్చిమ వాయువుగా ప్రయాణించి క్రమంగా బలపడి వాయుగుండంగా ఆ తర్వాత తుఫాన్‌గా మారుతుందని వాతావరణ శాఖ చెప్తున్నది. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో వానలు ఆగడం లేదు. మరికొంతకాలం కొనసాగే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే ఈ వానాకాలంలోనే రైతుల బలవన్మరణాలు నిత్యకృత్యమైపోయాయి. పంటలు విఫలమైతే పెట్టిన పెట్టుబడి రాక, తిరిగి అప్పుపుట్టక, వడ్డీవ్యాపారుల ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ పరిస్థితి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా గత రెండు,మూడు దశాబ్దాలుగా వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడం, పొరుగనే ఉన్న జపాన్, చైనా, తైవాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమేకాక, వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చుకుంటుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి, మూడు దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుబుచ్చుతున్నాం. ఎరువులు,పురుగుమందులు వాడకంలో మెలుకువలు కనిపెట్టడం లేదు. కనిపెట్టినా అవి రైతులకు అందుబాటులోకి తీసుకురాలేకపోతున్నారు. వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలి. అదొక ఉద్యమ స్థాయిలో జరిగితే తప్ప గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడే పరిస్థితి కన్పించడం లేదు.

> పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

> చెవిటి ప్రభుత్వం, మూగ ప్రజలు ఉంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లలేదు.



రాజగోపాలాచారి

# వ్యవసాయ బోర్లకు మీటర్ల ఏర్పాటు సబబేనా?

**పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి. దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రాబోయే రోజులలో వ్యవసాయం కష్టంగా మారుతున్నది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు అతివృష్టి అనావృష్టి తో పంట నష్టం ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లను బిగించేందుకు సిద్ధమవ్వడం దుర్మార్గమైన చర్య. రైతులు వినియోగించే విద్యుత్‌కు అయ్యే ఖర్చును రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. రైతులకు 9 గంటలు విద్యుత్ అందించాల్సి ఉండిపోయి, 7గంటలు మాత్రమే అందిస్తున్నారు. రైతులు విద్యుత్ సంస్కరణలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాటిని ఉపసంహరించుకునే వరకు ఉద్యమబాట పట్టాలి.**

డాక్టర్ యం. సురేష్‌బాబు

మాది రైతు సంక్షేమ ప్రభుత్వం అని జబ్బలు చరుచుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్రం దగ్గర అప్పుపుడితే చాలు సంస్కరణల పేరుతో రైతులకు ఉరితాళ్లు బిగించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మూడున్నర సంవత్సరాల క్రింద అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి ఆర్థిక, సాంకేతిక, సుస్థిరమైన శక్తివంతమైన సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించాలి అన్న మాటలకు విరుద్ధంగా పనిచేస్తున్నది.మొదట్లో మేకపోతు గంభీర్యం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్రమంగా కేంద్రం ప్రవేశపెట్టిన సంస్కరణల్లో భాగమయింది. నిర్దేశిత మూడు విద్యుత్ సంస్కరణలు అమలు చేసి, మధ్యప్రదేశ్ తర్వాత విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసిన రెండో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. తద్వారా జిఎస్‌డిపిలో 0.15 శాతం మేర అంటే రూ.1,515కోట్ల మేర అదనపు రుణాలు స్వీకరించేందుకు కేంద్ర ఆర్థికశాఖ అనుమతి పొందింది. కొవిడ్ మహమ్మారి ఆర్థిక వ్యవస్థపై చూపిన ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వీలుగా జిఎస్‌డిపిలో రెండు శాతం అదనంగా రుణాలు తీసుకునేందుకు పరిమితిని పెంచింది. అయితే ఇందులో 1 శాతానికి షరతులు విధించింది. పౌర కేంద్రీకృత సంస్కరణలు అమలు చేస్తే ఈ ఒక శాతం రుణ పరిమితినీ వాడుకోవచ్చని పేర్కొంది.విద్యుత్ సంస్కరణలు మూడింటలో ఒకటైన విద్యుత్ సబ్సిడీల ప్రత్యక్ష నగదు బదలీని 2020 డిసెంబర్ 31లోపు ఒక్క జిల్లాలోనైనా పూర్తి చేస్తే జిఎస్‌డిపిలో 0.15 శాతం మేర అదనపు రుణాలు అర్హత లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంస్కరణలను అమలు చేసింది. 2020 సెప్టెంబర్ నుంచి విద్యుత్ రాయితీలను ప్రత్యక్ష నగదు బదలీ ద్వారా ఇస్తూ శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ ఒకటి కల్లా అన్ని జిల్లాల్లో ఇలాగే అమలు చేయనుంది. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ అమలు చేసిన సంస్కరణల కారణంగా రూ.9,190 కోట్ల మేర అదనపు రుణాలకు అర్హత లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో వెసులుబాటు కల్పించింది. ఏపితోపాటు పది రాష్ట్రాలకు అదనంగా అప్పులు చేసుకునేందుకు కేంద్రం అనుమతిచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తున్నందుకు వీలుగా ఈ వెసులుబాటు కల్పించింది. మొత్తంగా పది రాష్ట్రాలకు రూ. 28,204 కోట్లు అదనపు అప్పులు చేయడానికి అనుమతి ఇచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఎఫ్ఆర్‌బిఎం పరిమితి అరశాతం పెంచినట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. అదనంగా అప్పు చేసేందుకు కేంద్రం అనుమతి ఇవ్వకపోయినా, విద్యుత్ సంస్కరణల్లో భాగంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. సుమారు 25వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ తాము కేంద్ర విద్యుత్ సంస్కరణలను అమలు చేయలేమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అదనంగా అప్పులు చేసుకునేందుకు అనుమతిచ్చిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ రాష్ట్రం లేదని తెలుస్తోంది. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రాని రాష్ట్రాలకు రుణాలివ్వడం నిలిపివేయాలని కేంద్రప్రభుత్వం ఆర్థిక




సంస్థలను ఆదేశించింది. తెలంగాణ జెన్‌కోకు జాతీయ విద్యుత్ ఆర్థికసంస్థ (పిఎఫ్‌సి), గ్రామీణ విద్యుత్ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఇసి)ల నుంచి రూ.20వేల కోట్ల రుణాల పంపిణీ నిలిచిపోయింది. కేంద్రప్రభుత్వ నూతన సంస్కరణలు రైతుల పాలిట శాపంగా మారనున్నాయా? అంటే అవుననే సమాధానమేవస్తోంది. కేంద్రం చెప్పిన సంస్కరణలు అమలు చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలు అందుతుండడంతో ఈ సంస్కరణలు తప్పనిసరి అయ్యాయి. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద రుణాల కోసం ఈ నిబంధనలు తప్పనిసరిగా మారాయి. ఇన్నాళ్లు రైతులకు ఉచిత విద్యుత్ అందగా కేంద్ర సంస్కరణలతో మోటార్లకు మీటర్లు బిగించనున్నారు. దీంతో వ్యవసాయ విద్యుత్‌కు ఇక నుంచి లెక్క పక్కా కానుంది. ఇప్పటికే విద్యుత్ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ లెక్కను తేల్చేపనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ అందించే ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్ల బిగింపు కార్యక్రమం మొదలైంది. ఈనేపథ్యంలో వ్యవసాయ బోర్లకు మీటర్లను బిగిస్తే రైతులకు ఉచిత విద్యుత్ అందుతుందా? లేదా? మీటర్లు బిగిస్తే రైతులు బిల్లులు చెల్లించాల్సి ఉందేనా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లు బిగిస్తే ఒక్కో బోరు మోటారు ఎంత విద్యుత్‌ను వినియోగిస్తోందన్న లెక్కలు తేలడంతోపాటు అందుకు సంబంధించిన బిల్లులు సైతం రానున్నాయి. దీంతో రైతులకు కొత్త చిక్కులు ఎదురుకానున్నాయి. గతంలో 2004కు మునుపు రైతులు సర్‌ఛార్జీలు, ఇతర ఛార్జీలను వ్యవసాయ బోర్లకు చెల్లించేవారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్ పేరిట అన్నింటినీ మాఫీ చేసింది.2004 నుంచి ఇప్పటి వరకు రైతులకు ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతూ వస్తోంది.వ్యవసాయ బోర్లకు రైతులు నయాపైసా చెల్లించకుండా పంటలు పండించుకుంటున్నారు. కానీ అలాంటిది తాజాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లను బిగించే ప్రక్రియ మొదలై రైతులకు ఇబ్బందికరంగా మారుతోంది. ఈ కొత్త నిబంధనలు ఉచిత విద్యుత్‌కు దూరం చేస్తాయా? అన్న సందేహాలను కలిగిస్తున్నాయి. కేంద్రం తానా అంటే రాష్ట్ర ప్రభుత్వం తందానా అంటున్నది. రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేయకుండా బిల్లుల భారం తప్పదని ప్రజలు గ్రహించాలి. మీటర్ల బిగింపు ప్రక్రియ మొదలు కావడంతో రైతుల్లో దడమొదలైంది. అయితే ఉచిత విద్యుత్‌కు బ్రేకులు పడితే కేంద్రప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఎంతైనా ఉంది. బిజెపి ప్రభుత్వం గద్దె నెక్కేందుకు బూటకపు హామీలు ఇచ్చి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నడుచుకుంటుంది. పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి. దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రాబోయే రోజులలో వ్యవసాయం కష్టంగా మారుతున్నది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు అతివృష్టి అనావృష్టితో పంట నష్టం ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లను బిగించేందుకు సిద్ధమవ్వడం దుర్మార్గమైన చర్య. రైతులు వినియోగించే విద్యుత్‌కు అయ్యే ఖర్చును రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. రైతులకు 9 గంటలు విద్యుత్ అందించాల్సి ఉండిపోయి, 7గంటలు మాత్రమే అందిస్తున్నారు. రైతులు విద్యుత్ సంస్కరణలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాటిని ఉపసంహరించుకునే వరకు ఉద్యమబాట పట్టాలి. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలుగా యువత

కామిడి సతీష్‌రెడ్డి

నేడు యువత సామాజిక మాధ్యమాల బారినపడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ ఉన్నారు. కొంత మందికి క్రికెట్ పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూఉన్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమలు, క్రికెట్ బెట్టింగులు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. తల్లిదండ్రులు కొనిఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ఫ్లాట్‌ఫాం,యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడం,రాత్రి నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పేపాఠాలు వారికి అర్థం కావడం లేదు.ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు.అనారోగ్య సమస్యలు తలెత్తాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండడంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై



దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తుపదార్థాలు, మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అటవాటుపడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటిచూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తు పదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడం చాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపిఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలో యువత భారీఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్తవిషయాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణ ఇప్పిస్తే రాణిస్తారు. యోగ, ధ్యానం, సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి తర్వాత దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలా ఉండాలి. విద్యార్థులు, యువత బలహీనతలను ఆసరాగా తీసుకొని బెట్టింగ్ తరహా వ్యాపారాలు కొంత మంది చేస్తున్నారని సామాజికవేత్తల అభిప్రాయం వెలిబుచ్చుతూ ఉన్నారు. తొమ్మిది గంటల కల్లా పిల్లలని నిద్రపుచ్చి తెల్లవారుజామున ఐదు గంటలకే నిద్రలేపి ధ్యానం, యోగా సాధన చేయించాలి. యువత సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండి మితంగా వాడాలి. అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలి. ●

# ఇక భాగ్యసీమగా భారతదేశం!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారతదేశమిప్పుడు భాగ్యసీమగా మారుతోంది. నైపుణ్యం, ఆధునిక సాంకేతిక మూలస్తంభాలుగా దేశ శీఘ్రగతిన అభివృద్ధి చెందుతోంది. పిఎం గతిశక్తి విధానం ఇందుకు ఉపకరిస్తోంది. పరిణితి చెందిన నాయకత్వం దిశానిర్దేశం మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది. సమాజంలోని చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందేందుకు మార్గం మరింత సుగమం అవుతోంది. ఇది అద్భుతమంటే అతిశయోక్తి అవదు. ప్రపంచంలో ఎక్కడాలేనంతగా భారతదేశంలో సృజన శక్తిగల యువత ఉంది. ఇదోవరం. బంగారు భవిష్యత్‌కు సోపానం. సాంకేతికత, నైపుణ్యాలను ఒడిసిపట్టడానికి ఈ యువతే కీలకం. ఆ శక్తి గతిశక్తిగా రూపాంతరం చెందుతూ ఉండడంతో దేశ భాగ్యసీమగా పరిఢవిల్లుతోంది. ఇందుకు సంబంధించిన అన్ని శుభశకునములు ఇప్పుడు ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ జియో స్పేషియల్ ఇన్ఫర్మేషన్ సదస్సులో వాటి ఛాయలు కొన్ని దర్శనమిచ్చాయి. ఈ ప్రతిష్టాత్మక నాలుగు రోజుల సదస్సును ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తూ ప్రపంచ స్టార్టప్ హబ్‌లలో భారత యువతనే అగ్రస్థానంలో ఉందనీ, ఆవిష్కరణల్లోనూ ముందువరుసలో నిలిచామని పేర్కొన్నారు. సాధికారత, స్వావలంబన అన్న మాటలు ఇప్పుడు ఉత్ప్రేరకంగా పనిచేస్తున్నాయి. యువత తమ స్వప్న సాకారం కోసం సమస్త శక్తుల్ని ఒడ్డుతున్నారు. అందులో ఈ జియో స్పేషియల్ డేటా కీలక భూమిక వహిస్తోంది. అభివృద్ధికిది ఇరుసుగా ఉపకరిస్తోందని ప్రధాని అభిప్రాయపడ్డారు. నూతన సాంకేతికత సమాచారం సమాజ పరివర్తనకు అత్యంత కీలకమేగాక అదొక 'టూల్'గా సాధనంగా ఉపయోగపడుతోందని కూడా అని ప్రధాని చెప్పారు. కీలక రంగాలైన ఇస్రో, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఐసి లాంటి జాతీయ సంస్థలు జియో ఇన్ఫర్మేషన్ ఆధారంగా అనేక ప్రాజెక్టులు ప్రారంభించాయి. గ్రామీణ అభివృద్ధి రోడ్లు, పంచాయతీల మ్యాపింగ్ సమర్థవంతంగా కొనసాగుతోంది. ఇదంతా గ్రామ సీమల్ని భాగ్యసీమలుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతోంది. ఇటీవల ప్రారంభమైన 5-జి సాంకేతికత ఆధారంగా అనేక కొత్త అవకాశాలు ఉబికి వస్తున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల అంతరిక్ష సాగర సంపద పరిశోధనల్లోనూ వేగం పెరుగుతోంది. ఈ రంగాలలో ఇప్పుడు ప్రైవేట్ సంస్థలు ప్రవేశించడంతో అవకాశాలు విస్తృతమవుతున్నాయి. ఇందుకు 'డేటాబేస్' ఊపిరిగా నిలుస్తోంది. భారత్‌ను భాగ్యసీమగా మార్చడంలో



భాగంగా దేశంలో 'వందే భారత్' రైళ్లు ప్రారంభమయ్యాయి. గతవారం ప్రధాని హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా రైల్వేస్టేషన్ నుంచి నాల్గవ వందే భారత్ రైలును ప్రారంభించారు. ఇది ఉనా 'హిమాచల ప్రదేశ్' నుంచి చండీగఢ్ మీదుగా ఢిల్లీకి చేరుకుంటుంది. అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా వేగంగా నడిచే ఈ రైళ్లు కొత్త తరానికి ప్రతీకగా కనిపిస్తున్నాయి. వచ్చే యేడాది స్వాతంత్ర్య దినోత్సవం నాటికి దేశంలో 75 వందేభారత్ రైళ్లను నడిపేందుకు రైల్వేలు ప్రణాళికను సిద్ధం చేసింది. రానున్న ఐదేళ్లలో మొత్తం 400 వందే రైళ్లు దేశం నలుమూలలా తిరగనున్నాయి. గత నెలలో గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ముంబైకి వచ్చే రైలును ప్రధాని ప్రారంభించిన విషయం విదితమే. భారతమాల, సాగర మాల ద్వారా ఇప్పటికే రోడ్లు- జలమార్గాల ప్రయాణం రవాణాలో విప్లవాత్మక మార్పు కనిపిస్తోంది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంలో ఆత్మనిర్భర్ భారత్‌లో అంతర్భాగంగా భారత ప్రజలకు ప్రణమిల్లే ఈ వందే భారత్ ప్రాజెక్టు కొత్త చరిత్రను సృష్టిస్తోంది. వీటిని సెమిస్పీడ్ రైళ్లుగా తీర్చిదిద్దారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. దక్షిణాదిన శ్రీ పెరంబదూర్‌లో ఉత్తరాదిన లక్నో తదితర ప్రాంతాల్లో వేలాది మందికి దీనివల్ల ఉపాధి లభిస్తోంది. అభివృద్ధికి ఊతం అందుతోంది. విస్తృత అవకాశాలకు మార్గం ఏర్పడుతోంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడుల వరద ఇటు తెలంగాణలో, అటు గుజరాత్, రాజస్థాన్‌లో కొనసాగుతోంది. ఆయా పరిశ్రమలు ఆధునిక సాంకేతికత-నైపుణ్యం కేంద్రంగా ఆవిర్భవిస్తూ ఉండటం విశేషం. హైదరాబాద్‌లోని ఔషధ జీవరసాయనాల కంపెనీల రాక, ఫార్మ్యానూనె శుద్ధి కర్మాగారంగాని, జినోమ్ వ్యాలీలో జంతువుల కోసం టీకా తయారీ ఇతర రంగాల్లో పెట్టుబడి అంతా ఓ అద్భుత ప్రపంచపు ఆనవాళ్లుగా కనిపిస్తున్నాయి. ఐటి, సేవల రంగంలో స్టార్టప్స్‌లలో అనూహ్యమైన, ఎమర్జింగ్ టెక్నాలజీలతో కొత్త-సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నాయి. ఈ జీవనాడిని పట్టుకోవడంలో ఎవరు విఫలమైనా వారు వెనుకబడటం ఖాయం. భారత్‌లో ఐఫోన్ తయారీకి టాటాలు ముందుకు రావడం విప్లవాత్మక పరిణామం. ఇంధన, సౌర విద్యుత్, పవన విద్యుత్, హరిత హైడ్రోజన్ తయారీకి నూతన టెక్నాలజీ దోహదపడుతోంది. దీనికి సంబంధించి ముఖ పారిశ్రామిక-వాణిజ్యవేత్త అదానీ రాజస్థాన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడితో 10వేల హెక్టార్లలో ఓ అత్యద్భుత ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు ఇటీవల ప్రకటించారు. పునరుత్పాదక విద్యుత్, హైబ్రిడ్ ఇంధనం తయారీ శకం ప్రారంభం కాబోతోంది.ఇది పూర్తిగా పర్యావరణహితం కావడం గమనార్హం. వీటిని చౌకగా ఉత్పత్తి చేయడమంటే ప్రజలకు, వినియోగదారులకు ఎంతో ప్రయోజనం. మేలు ఒనగూరనున్నదన్నమాట. చైనాను వెనక్కినెట్టేసి భారత్ వృద్ధి గాథ ఘనంగా ముందుకెళ్తుతోంది. మాంద్యం కొంత కనిపించినా అమెరికా,చైనా కన్నా భారత్ వృద్ధి రేటు ఇప్పుడు చాలా ఎక్కువ అన్న విషయం విస్మరించరానిది. అందుకే భారత్ భాగ్యసీమ బంగారుసీమ అని అంటున్నది. ●

# ప్రజావాక్కు

## ఇవేం దారుణాలు

పట్టణాలలో రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయి. ముఖ్యంగా బస్తీలలో మరీ దారుణంగా ఉన్నాయి. చినుకుపడితే చాలు రహదారులన్నీ చెరువులను తలపిస్తాయి. దీని ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులన్నీ కంకర తేలి ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తూ ప్రజల ఒల్లును, వాహనాలను గుల్ల చేస్తున్నాయి. గతుకుల రోడ్లు చిన్న వర్షానికే బురద గుంటలా మారుతున్నాయి. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాల బారిన పడటం జరుగుతోంది. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. రోడ్లకు వందల కోట్లుఖర్చు చేస్తున్నామని ఆర్భా ప్రకటనలు చేస్తున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో చూస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్లను బాగు చేయించడంలో చొరవ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## తీర్మానం ఎందుకు ఉపసంహరించుకున్నారు?

రాష్ట్రరాజధాని విషయంలో పాలకుల తీరు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉంది.ఎన్నికలకు ముందుఅమరావతే రాజధాని అన్నారు. వచ్చిన తర్వాత మూడు రాజధానులంటూ అసెంబ్లీలో తీర్మానంచేశారు. మరల తీర్మానాన్ని ఉపసంహరించుకుని అదే విషయం న్యాయస్థానానికి తెలిపారు. మూడు రాజధానులు కావాలంటూ తుళ్లూరులో ఓ శిబిరాన్ని పెట్టి తామాషా చేశారు. ఇప్పుడా శిబిరంలేదు. అక్కడ కావాలని ఆందోళన చేసే వారులేరు. మరల విశాఖలో మూడు రాజధానులు అంటూ కొత్త డ్రామాకు తెరలేపారు. మీ నాటకాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. మూడు రాజధానులు అంటున్న మూడు ప్రాంతాలలో ఎక్కడైనా ఆ దిశగా అభివృద్ధి జరిగిందా? ప్రజల ను ఎల్లకాలం మభ్యపెట్టలేమన్న వాస్తవాన్ని గుర్తించకపోతే భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## సైబర్ వల

ఈమధ్య కొందరు మోసగాళ్లు కేవైసి (నో యువర్ కస్టమర్) డిటేయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలని లింకులు పంపిస్తూ, లేదంటే బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అవుతుందని భయపెడుతూ బురిడీ కొట్టిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఆ లింకులు తెరచి తమ వివరాలు పొందుపరిచిన వెంటనే వారి ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి. ఆ మాయగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## రైతులను అవమానపరచడం సరికాదు!

అమరావతి రాజధాని రైతులయాత్ర న్యాయస్థానం అనుమతితో, రైతులు పోలీసుల గుర్తింపు కార్డులతో యాత్ర చేస్తుంటే కొంత మంది ఫేక్‌రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటూ ప్లకార్డులు, నల్ల బెలూన్లతో ఘర్షణ వాతావరణం సృష్టించడం సరైన విధానంకాదు.ఇదిరైతులను అవమానించడమే. అందరూ ఆమోదించిన తరువాతేరైతులు భూములు ఇచ్చారు. ప్రభుత్వం రైతులతో చేసుకున్న ఒప్పందం షరతులను ప్రభుత్వం ఉల్లంఘించడం ధర్మకాదు. వారుచేస్తున్నది అరసవల్లి సూర్యభగవానుని న్యాయం చేయమని వేడుకోవడానికే చేస్తున్న పాదయాత్ర. దానికి వక్రభాషాలు చెప్పి,ప్రజలను తప్పుదారి పట్టించే కుయుక్తులు సమాజానికి మంచిది కాదు. విశ్వసనీయత లేని పాలకుల వలన ఆ రైతులే కాదు, రాష్ట్ర ప్రజానీకం మొత్తం నష్టపోతున్నది. ఈ వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ప్రచారానికే పథకాలు!

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా అమలు చేస్తామని వాగ్దానం చేసి అమలు చేయకుండా అటకెక్కించింది. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నందునా, ఆయాలబ్ధిదారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతోనూ మరల అమలు చేయడానికి తెరలేపారు. అయితే ఆయా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు లేవు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాల అమలుకు అప్పు తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో అర్హులను ఎంపిక చేయడానికి ఆచరణసాధ్యంకాని అనేక నిబంధనలు పెట్టి మసిపూసిమారేడు కాయ చేస్తున్నారు. ఈనిబంధనలతో ఆశపడి వస్తున్నవారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి నిరాశగా వెనుదిరుగుతున్నారు. ప్రచారం కోసం తప్పితే పేదల సంక్షేమం నీటి మీద రాతలే!

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## కోర్టు అనుమతి అవసరం లేదా?

అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకోవద్దు, వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేసుకోమని వైకాపా వారికి రాష్ట్ర డిజిపి విన్నవిస్తున్నారు.రైతుల పాదయాత్రకు పోలీసులు శాంతి భద్రతలు నెపంతో అనుమతి ఇవ్వలేదు. రైతులు కోర్టు అనుమతి తెచ్చుకునే పాదయాత్ర చేస్తున్నారు. మరి నిరసన ప్రదర్శనలకు పోలీసులు ఎలా అనుమతి ఇస్తారు? పోలీసులు చెప్పిన శాంతి భద్రతల సమస్య ఏమైనట్లు? నిరసన ప్రదర్శనలు చేయడానికి కోర్టు అనుమతి అవసరం లేదా? ఇదెక్కడి ద్వంద్వ నీతి?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలి

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో గొప్పపేరు తీసుకురావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని సూచించారు. సోమవారం తన కార్యాలయంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిన మాట్లాడుతూ 30 పడకల ఆసుప త్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చటం జరిగిందన్నారు. రూ20కోట్ల నిధులతో ఆసుపత్రి భవనాలు నిర్మించడం జరిగిందనా న్నరు. అతా ్యధునిక వైద్య పరికరాలు కూడా ఎర్పాటుచేయటంతోపాటు రెండు రోజుల క్రిందట అన్ని విభాగాలకు



**ప్రభుత్వ వైద్యాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

స్పెషలిస్ట్ వైద్యలను కూడా ప్రభుత్వం నియమించిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నూతనంగా చేరిన వైద్య సిబ్బందితో ఆమె మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో అందే వైద్య పరీక్షలు, ఎర్పాటుచేసిన వైద్య పరికరాలపై అందరికి అవగాహన రావాలని తెలిపారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వఆసుపత్రికే వచ్చి వైద్యం చేయించుకునే విధంగా కృషిచేయాలని వారిని కోరారు. ఆసుపత్రికి సంబందించిన గోడ పత్రికలను నియోజకవర్గంలోని అన్ని పిహెచ్‌సిలు, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్‌లలో ఎర్పాటుచేయాలని ఆదేశించారు. దీనివలన ప్రజలలో అవగాహన కలుగుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి జేబులు ఖాళీచేసుకునే పరిస్ధితి ఇకమీదట ఉండకూడదని మంత్రి వైద్యాధికారులకు తెలిపారు. చిత్తశుద్దితో వైద్యసేవలు అందించి ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. రోగులతో ఆప్యాయంగా ఉండాలన్నారు. వైద్యులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని ప్రారంభించుకుందామని చెప్పారు. ఆసుపత్రి వైద్యులు కొన్ని పరికరాలు కావాలని మంత్రిని కోరారు. నర్సులు, ఇతర సిబ్బందిని కూడా తీసుకోవాలిసిన అవసరం ఉందన్నారు. అతి త్వరలో సిబ్బంది వచ్చేలాగా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వైద్య పరికరాలు ఎవి కొరత ఉన్నాయో తనకు వివరాలు ఇవ్వాలని వాటిని వెంటనే తెప్పిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్‌యస్ రంగారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యంత ప్రాధాన్యతో స్పందన పిర్యాదులు పరిష్కరించాలి

## -స్పందనకు 47 పిర్యాదులు

**బాపట్లరూరల్,, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** స్పందన పిర్యాదులను నిర్ధిష్ట గడుపులోగా అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని లేని ఎడల శాఖా పరమైన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్ధానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన



**స్పందన కార్యక్రమంలో బాదితుల సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

కార్యాలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాసమస్యల సత్వరపరిష్కార వేధిక స్పందన అని ఆయనఅన్నారు. ప్రజలు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి స్వేచ్ఛగా తమ సమస్యలు విన్న వించుకోవచ్చునన్నారు. స్పందనలో వచ్చిన పిర్యాదులను సంబందిత స్టేషన్ అదికారులకు పంపి చట్ట పరిదిలో విచారణ జరిపించి బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్ధిక లావాదేవీలు, భూవివాధాలు, ఇతర సమస్యలతో కూడిన మొత్తం 47 మంది పిర్యాదు దారులు తమ సమస యలను ఆర్జీల రూపంలో అందించారన్నారు. స్పందన పిర్యాదులు స్వీకరించినప్పటినుంచి సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి. మహేష్, స్పందన ఇన్స్‌పెక్టర్ పి. మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఆర్జీల పట్ల సానుకూలంగా పరిష్కరించాలి

## -ఎంపిల్యాండ్స్ నిధులతో మంజూరు చేసిన పనులకు అంచనాలు తయారు చేయాలి

**బాపట్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** ఎంపిల్యాండ్స్ నిధులతో మంజూరు చేసిన పనులకు అంచనాలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.. స్ధానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



**స్పందన కార్యక్రమంలో పిర్యాదుదారుల ఆర్జీలనుస్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

జిల్లాలో పార్లమెంట్ సభ్యుల నిధులతో చెపట్టిన పనులు వెగవంతంగా చేయాలన్నారు. గడప గడపకు కార్యక్రమంలో మంజూరు చేసిన పనులు వెంటనే ప్రారంబించాలన్నారు. జిల్లాలో రత్తహీనతతో బాదపడే మహిళలను గర్భిణీలు, చిన్న పిల్లల వివరాలు జాబితాను తయారుచేయాలని అధికారుకు సూచించారు. స్పందన ఆర్జీలను సానుకూలంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన ఆర్జీలను పరిష్కరిండానికి ఆర్జీదారులతో వ్యక్తిగ ఫొటోలు తీసి అన్‌లైన్‌లో పోందుపరా చలన్నారు. జిల్లా అధికారులు వారంలో రెండు సచివాలయాలను తప్పని సరిగా తనీఖి చేయాలన్నారు. స్పందన ఆర్జీలను త్వరిత గతిన గడువులోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ప్రతి గురువారం నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామ సచివాలయాన్ని సందర్శించాలన్నారు. నాటుసారా కాస్తూ పట్టుబడ్డ కుటుంబాలకు జీవనోపాధి కల్పించ దానికి చర్యలు చెపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి శ్రీనివాసులు, సిపివో భరత్‌కుమార్, డిఆర్‌డిప ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, ద్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్‌నాయక్, పశుసంవర్ధకశాఖ జెడి హానుమంతరావు, మత్స్యశాఖ జెడి సురేష్, ఫౌరసరఫరాలశాఖ డిఎస్ఓ విలియమ్స్, రవాణాశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు పట్టుదలతో సిద్దపడాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు17, ప్రభాతవార్త:** పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం సులభతరం కాదని ఎంతో పట్టుదలతో చదవాలని వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలో స్కోప్ ఫౌండేషన్, మహనీయుల వేధిక సంయుక్త ఆధ్వర్యంలో ఏపిపిఎస్సీ గ్రూప్స్ పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న అభ ్యర్థులకు టెస్ట్ సిరీస్‌కి సంబంధించిన మోడల్ పరీక్ష బ్రోచర్‌ను వీసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ స్కోప్ ఫౌండేషన్ ద్వారా పేదపిల్లలకు సేవ చేయడం, వారికి ట్యూషన్స్ చెప్పించడం, రోగులకు సేవచేయడం, మహిళలకు సెల్ఫ్‌డిఫెన్స్ టెక్నిక్స్ ద్వారా శిక్షణ ఇప్పించడం గొప్ప విషయమన్నారు.



ఇప్పటికే కరోనా మహమ్మారి విజృబిస్తున్న సమయంలో కరోనా వారియర్‌గా సేవలు చేయడం, మానవత్వాన్ని చాటుకున్న మానవతావాదిగా డాక్టర్ కొండలరావు నిలుస్తారని కొనియాడారు. కొండలరావు చేస్తున్న సేవలు తనకోసం కాదని సమాజం కోసమేఅని అన్నారు. ఈ రోజుల్లో సమాజం పట్ల సేవాదృక్పదం కలిగిఉండటం చాలా అరుదని, అందులో కొండలరావు ఉండటం వర్సిటీకి గర్వకారణమన్నారు. కొండలరావుని నేటితరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ వర్సిటీ అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఇస్తున్న ప్రాధాన్యంతో తాను ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో సిడిఇ డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఉదయకుమార్, సిడిసి డీన్ ఆచార్య మదుబాబు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వార్త

# పేదరికం.. అత్యంత తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘన

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలైనా ఇంకా మనం పేదరికం గురించి మాట్లాడుకునే స్థితిలోనే ఉన్నామంటే పాలకుల నిర ్లక్ష్యమే కారణమని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా దీర్ఘకాలిక సామాజిక సమస్యగా పరిణమించిన పేదరికం అంశంపై పాల్గొన్నవారు ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యావేత్త, విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ సంపద పంపిణీ-2022పేరిట ప్రపంచ బ్యాంకు ఈ మధ్య విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రపంచంలో 81.1కోట్ల మంది ప్రజలకు సరిపడా తిండి దొరకటం లేదని 200కోట్లమందికి సురక్షిత తాగునీటి సదుపాయం లేదని కోవిడ్ వల్ల 2021లో ప్రపంచవ్యాప్తంగా కొత్తగా 16కోట్లమంది పేదలయ్యారని వివరాలు వచ్చాయన్నారు.

# పేదల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

## -భవిష్యత్ తరాలకు ఆహార భద్రత కల్పించడానికే రైతు భరోసా పథకం -గాంధీజీ సిద్ధాంతాలను అమలయ్యేలా గ్రామ స్థాయి పరిపాలన

**బాపట్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదరికంలో ఉన్న రైతు కుటుంబాలను అదుకోవడానికి రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనేక సంక్షేమ పధకాలను అమలు చేస్తున్నారని శాసన మండలి సభ్యులు ఉమ్మారెడ్డి వేంకటేశ్వర్లు అన్నారు. స్ధానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశపు మందిరంలో సోమవారం కర్నూల్ జిల్లా అళ్ళగడ్డలో సిఎం వైఎస్ జగన్ అన్‌లైన్‌ద్వారా ప్రారంబించిన రైతు భరోసా సిఎం కిసాన్ నగదు పంపిణి ప్రారంబకార్యక్రమాన్ని అనలైన్‌ద్వారా సోమవారం వీక్షించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు నగదు పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరా ్పటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాటా ్లడుతూ పేదవాడి కోసమే రాష్ట్రంలో సంక్షేమ పాలన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్నార న్నారు. గాంధీజీ సిద్దాంతాలను అమలయ్యేలా గ్రామస్థాయి పరి పాలన తెచ్చి ఆర్‌బికెల ద్వారా 17రకాల సేవలను అందిస్తున్నామ న్నారు. రాష్ట్రంలో ఉన్న పేద రైతు కుంటుంబాలను అదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయం చేస్తున్నరైతులకు గిట్టుబాటు ధరలు, కనీస అధాయం లేక ఎదురయ్యే ఆర్ధికిబ్బందులను ఏడాది పాలనలోనే సిఎం ప్రత్యేక అద్యయనం చేసి రైతులకోసం 17 సంక్షేమ పధకాలను అమలు చేస్తున్నారన్నారు. ఏడాది పాలుపోలంలోనే సాగు చేస్తున్న రైతులకు అధాయం లేక ఇబ్బ oదులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించిందనా న్నరు. విత్తనం నుంచి విక్రయంవరకు ఎదుర్కోంటున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాదాన్యత కల్పిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా అదుకోవడానికి రైతు భరోసా నగదు పంపిణి చేయడం అభినందనీయమన్నారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం లేదని గుర్తించిన ప్రభుత్వం రైతు భరోసా తో వారికి ఆర్ధిక చేయూత నిస్తుందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పదకం కింద నాల్గవ ఏడాది రెండవ విడతలో బాపట్లజిల్లాలోని 1లక్ష77వేల 324మంది రైతులకు రూ. 73.63కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడంజరిగిందన్నారు. ప్రజలందరికి అన్నం పెట్టె రైతులు బాగుండాలని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పదకాలు అమలు చేస్తుందన్నారు. పంట సాగుకు అవసరమైన సమయంలో పెట్టుబడిగా నగదు పంపిణి చేయడం సంతోషదగ్గవిషయం అన్నారు. ప్రభుత్వం ఇస్తున్నఆర్ధిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోని అభివృద్ధి సాధించాలన్నారు. శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత మాట్లాడుతూ జగనన్న పాలన రైతుల సంక్షేమ పాలనగా రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. వ్యవసాయరంగంలో ఆయన విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రైతు బాందవుడిగా నిలిచి రైతుల కొంసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నాణ్యమైన విత్తనాలు ఏరువులు నిరంతరం రైతులకు అందేలా రైతు భరోసా కేంద్రాలు సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఆర్‌బికేలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతుల ప్రభుత్వంగారాష్ట్ర చరిత్రలో చెరగని ముద్రవేసుకున్నారన్నారు. వికేంద్రికరణతోనే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం అర్హులేన రైతులకు నగదు చెక్కు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ మంతెన దశరధమహారాజు, బాపట్ల మార్కెట్‌యార్డుకమిటి చైర్మన్ గవిని కృష్ణమూర్తి, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, ఉద్యానవన శాఖ ఏడి జన్నమ్మ, ఎపిఎంఐపి పిడి పివి రమణ, పశుసంవర్ధకశాఖ జెడి హానుమంతరావు, మత్స్యశాఖజెడి పి. సురేష్, వ్యవసాయశాఖ అధికారులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



**రైతు భరోసా నగదు చెక్కులను పంపిని చేస్తున్న ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

# కార్మికులకు అండగా నగరపాలక సంస్థ

**గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ కార్మికులకు అండగా ఉంటామని, వారికి అందాలి ్సన పరిహారాలు వెంటనే అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర కమీషనర్ కీర్తి చేకూరి



అన్నారు. ఇటీవల ప్రమాదంలో మరణించిన ఇంజనీరింగ్ విభాగం ఎలక్ట్రిషియన్ భార్యకు ఎక్స్‌గ్రేషియా చెక్‌ని కమీషనర్ అందించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు నగరపాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. ఇంజనీరింగడ్ విభాగంలో ఎలక్ట్రిషియన్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన ఇస్సారపు సత్యనారాయణ భార్య అనూషకు ఎక్ ్స గ్రేషియా రూ. 5లక్షల చెక్‌ని అందించామని, మట్టి ఖరు ్చలు రూ. 15వేలు కూడా గతంలోనే ఇచ్చామని తెలిపారు. అనూషకు అప్కాస్ ద్వారా నగరపాలక సంస్థలో ఉద్యోగం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**గుంటూరు క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమం ద్వారా వస్తున్న అర్జీలను క్షే త్రస్థాయిలో విచారించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్‌కోరారు. సోమవారం



జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఎస్పీతో పాటుగా ఏఎస్పీలు సుప్రజ, సీసీఎస్ ఈఎస్పీ ప్రకాష్, వెస్ట్ ఇన్‌ఛార్జి డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. సివిల్ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలను బాధితులు సమర్పించారు. కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్నాలజీతో భద్రతా ఫీచర్

**గుంటూరు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** సియోమి ఇండియా యూజర్ల కోసం ఆధునిక టెక్నాలజీతో ఉత్తమశ్రేణి ఫీచర్స్‌తో రెడ్‌మీ ఎ1 ప్లస్‌ని అందిస్తూ విద్యాభివృద్ధి పరంగా విద్యారు ్థలకు ఎంతగానో ఉపయోగప డుతున ్న ఈ ఫోన్లో విద్యార్థులకు సంబంధించిన పాఠ్యాంశాల పీచర్స్ ఉండడం గమనించదగ్గ విషయం. దాని ఉత్తమ శ్రేణి ఫీచర్స్‌తో రెడ్‌మీ ఎ1 ప్లస్ అత్యున్నత డెలివరి విలువకి మొదటిసారి స్మార్ట్‌ఫోన్ యూజర్ ్స కొరకు రూపొందించబడింది. లెథర్ టెక్స్‌చర్ చేయబడ్డ డిజైన్, వేలిముద్ర సెన్సార్, భారీ 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో బడ్జెట్‌లో మొదటిసారి యూజర్లందరికీ చక్కటి ఎంపికగా రెడ్‌మీ ఎ1 ప్లస్ నిలుస్తుంది.

## పచ్చదనంతో వోలలాడుతున్న

# కొండవీడు

**..పచ్చని పంటపొలాలు..ఎత్తైన కోండలు ..పర్యాటకులను ఆకర్షిస్తున్న వైనం**

**యడ్లపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఎటుచూసినా భారీ ఎత్తైన కొండలు.. చుట్టూ పచ్చదనం తివాచి పరచినట్లుగా చుట్టూ పచ్చని వృక్షసముదాయం.. అంతే లోతైన లోయప్రాంతం.. కొండపై భాగంలో విశాలమైన చెరువులు.. మైదాన ప్రాంతము.. వీటన్ని సమీపంలో పచ్చని వివిధరకాల పంటపొలాలు.. పూలాతోటలు పర్యాటకులను అనందపరుస్తున్నాయి. ఇవన్నీ ఒకఅప్పటి రాయలు ఏలిన కొండవీడు ప్రాంతము సోయగాలు, అరకును తలపిస్తున్నట్లుగా చల్లటి వాతావరణం కొండవీడు ప్రాంతానికి సొంతం. ద్వాపర యుగంలో కుండినాపురం అని పిలిచేవారు. ఈ ప్రాంతము అంటేనే చారిత్రాత్మక ప్రాంతముగా గుర్తింపు పొందింది. దీనికి తగినట్లుగా కొండపై భాగం చారిత్ర కట్టడాలతో అద్భుత శిల్ప సౌందర్యంతో అలరారుతుంది. ఎటుచూసినా ఎత్తైన కొండలు, నడుమ అందమైన లోయప్రాంతము, వీటి మధ్యలో విశాల మైన మైధానంలో త్రాగునీటి చెరువులు, అలయాలు, అద్భుత శిల్పసౌందర్యాలు కలగలిపి కొండవీటి కోట అందరిని అవ్వానిస్తుంది. అహలాదకర వాతావరణం కనువిందుచేస్తుంది. గుంటూరు నుండి ఫిరంగిపురం మీదగా 20కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతమును పర్యాటకులు నిత్యం సందర్శిస్తున్నారు. ఒక వైపు శరవేగంగా కొండపైకి ఘాట్‌రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఇది పూర్తి అయితే పూర్తిస్థాయిలో కొండపైకి పర్యాటకులు తమవాహనాలలో వెళ్ళేందుకు వీలుకలుగుతుంది. దీని కారణంగా కొండపై భాగాన్ని వీక్షించేఅవకాశం అధికంగా ఉంది. ఇంతే కాకుండా కొండపైకి వెళటానికి మెట్లమార్గంకూడా అనుకూలంగానే ఉంది. నిత్యం ఇటువైపుగానే పర్యాటకులు కొండపైభాగానికి రాకపోకలు సాగిస్తున్నారు . ఇది శెలవుదినాలలో వీరితాకిడి అధికంగా ఉంది. వీరికి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో పర్యాటక శాఖ మెట్ల మార్గం వద్ద కొంచంసేపు విశ్రాంతి తీసుకొనుటకు అన్ని వసతులతో విశ్రాంతి భవనాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇది పర్యాటకులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా నాటి కొండవీడు రెడ్డిరాజులు ఏర్పాటుచేసిన పురాతన దేవాలయాలు ఈ ప్రాంతములో అధికంగా ఉన్నాయని. ఇవికూడా పర్యాటకులను అకర్షించుతున్నాయి.





# స్పందనకు పది అర్జీలు

**- తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్**

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి పది అర్జీలు అందినట్లు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ తెలిపారు. నిడుబ్రోలుకు చెందిన పులుగు ఇమ్మానియేలు పలు సమస్యల పరిష్కారానికి ఐదు అర్జీలు అందజేసినట్లు చెప్పారు. వాటిలో నిడుబ్రోలు కొండముది టర్నింగ్ వద్ద మురుగు కాలువ, అధిక వర్షాల వల్ల గోడ పడిపోవడంతో రోడ్డుకు గండిపడిందని చెప్పారు. పడి పోయిన మురుగు కాలువ గోడను నిర్మాణం చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. చీరాల- బాపట్ల- పొన్నూరు- విజయవాడ వెళ్ళే బస్సులకు పొన్నూరులోని వీవర్స్ కాలనీ, సెయింటాన్స్ స్కూల్ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టేజి ఇప్పించాలని కోరారు. సచివాలయాల్లో ప్రజలకు అర్హత కలిగి వున్నప్పటికీ సంక్షేమ పథకాలు అందడంలేదని అందే విధంగా చూడాలని కోరారు. పిహెచ్‌సి వికలాంగులకు సపరేట్ బియ్యపు కార్డులను మంజూరు చేయాలని కోరారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే అర్జీలకు తక్షణమే రశీదు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. పింఛన్ల కోసం, రేషన్‌కార్డు కోసం, రేషన్ కార్డు తొలగించేందుకు, రైస్ కార్డు తొలగించారని పలు అర్జీలను అందజేశారు. స్పందన కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, సీడిపిఓ ఎస్.వెంకటరమణ, గృహనిర్మాణశాఖ డిఇ డిఎన్‌వి కోటేశ్వరరావు, విద్యుత్‌శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




స్పందనలో అర్జీని అందజేస్తున్న ఇమ్మానియేలు

# విజ్ఞాన్స్‌లో "జిన్నా సినిమా" యూనిట్ సందడి

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం సినీహీరో మంచు విష్ణు తన జిన్నా సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సందడి చేశారు. కార్యక్రమంలో హీరో మంచు విష్ణుతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్, స్క్రిప్ట్ రైటర్ కోన వెంకట్, కమెడియన్ చమ్మక్ చంద్ర పాల్గొన్నారు. అవ్రామ్ భక్త మంచు సమర్పణలో అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్స్‌పై మంచు మోహన్‌బాబు జిన్నా సినిమాను నిర్మించారు. సినిమాలో హీరోయిన్లుగా పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్ నటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో మంచు విష్ణు మాట్లాడుతూ ఈ నెల 21న సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. విద్యార్థులందరూ జిన్నా సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. రంగంపేటలో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమాను తీశామన్నారు. ఈ సినిమా తన మనసుకు బాగా దగ్గరైన సినిమా అని తెలిపారు. ఈ సినిమాలో కామెడీ, యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైందన్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్, స్క్రిప్ట్ రైటర్ కోనవెంకట్ మాట్లాడుతూ నేను ఇప్పటి వరకు రైటర్‌గా పనిచేసిన సినిమాలన్నింటిలోకెల్లా ఉత్తమమైన సినిమాగా నిలుస్తుందన్నారు. ఢీ సినిమాతో గీతాంజలి సినిమా కలిపితే ఎలా ఉంటుందో జిన్నా సినిమా అలా ఉండబోతుందన్నారు. ఈ సినిమాకి ఇషాన్ సూర్య దర్శకత్వం వహించగా, క్రియేటివ్ ప్రొడ్యూసర్, స్క్రిప్ట్ రైటర్‌గా కోన వెంకట్, మ్యూజిక్ డైరెక్టర్గా అనూప్ రూబెన్స్ పనిచేశారని తెలిపారు. అనంతరం జిన్నా సినిమా హీరో మంచు విష్ణు విద్యార్థులతో సెల్ఫీలు దిగారు



విద్యార్థులో సెల్ఫీలు దిగుతున్న హీరో మంచు విష్ణు తదితరులు

# మూడు రాజధానులకే ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు**


**రేపల్లె, అక్టోబరు 17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మూడు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకే మూడు రాజధానులకు కట్టుబడి ఉందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. సోమవారం గడప గడపకు మన్న ప్రభుత్వం కార్యక్రమంలో 20,21వార్డుల్లో ప్రజలను కలిసి ప్రభుత్వం పథకాలు అందినవా లేవా అని తెలుసుకొన్నారు. ఇంకా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ విశాఖ గర్జనకు ప్రజలందరూ సంఘీభావం తెలియజేయడంతో ఓర్చుకోలేని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్యాకేజి బాబు అయిన పవన్ కళ్యాన్‌ను రెచ్చగొట్టి విశాఖపట్టణం పంపించి వారి అనుచరులచేత వైసీపి నాయకులపై, మంత్రులపై దాడి చేయించడం వారి కుటిల రాజకీయానికి నిదర్శనమన్నారు. మూడు రాజధానుల వల్ల రాష్ట్రమంతా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ కట్టమంగ సుబ్బారావు, మునిసిపల్ కమిషనర్ బి.విజయసారథి, వైస్ ఛైర్మన్లు జి.ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తా, పట్టణ వైసీపి అధ్యక్షుడు గడ్డం రాధాకృష్ణమూర్తి, నాయకులు చదలవాడశ్రీనివాసరావు, బేతపూడి కోటేశ్వరరావు, జడల లక్ష్మీవాసు, అల్లంశెట్టి శ్రీనివాసరావు, కరిముల్లా, పి.జాన్ హనోక్ తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తదితరులు

# స్పందనకు తొమ్మిది అర్జీలు

**రేపల్లె, అక్టోబరు 17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని రేపల్లె ఆర్డీవో జగన్నాథం పార్థసారథి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందనకు వివిధ సమస్యలపై, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అర్జీలను ఇచ్చారన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పరిష్కారం నిమిత్తం పంపామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.



# నేడు తూర్పుపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

**చెరుకుపల్లి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని తూర్పుపాలెంలో ఈనెల 18న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ బి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మద్యాహ్నం 3 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, ఎంపిపి మత్తి దివాకరరత్నప్రసాద్, జడ్‌పిటిసి మర్రివాడ వెంకటపావని, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొంటారన్నారు. మండలస్థాయి అధికారులు, మండలంలోని వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ప్రతి వ్యక్తికి ఆధార్ తప్పని సరి

**బాపట్లరూరల్,అక్టోబర్17,ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పదకాలు అందాలంటే ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరి అని ఎంపిడివో రాధాకృష్ణ తెలిపారు. మండల పరిదిలోని ఈస్ట్ బాపట్ల గ్రామ సచివాలయానికి నూతనంగా మంజూరు అయిన ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పని సరిగా ఉండాలన్నారు.నందిరాజు తోటలో ఆధార్ కేంద్రం మజూరు కావడం సంతోషదాయకమన్నారు.పరిశర గ్రామ ప్రజలు ఆధార్‌కేంద్రం సేవలను వినియోగించుకుని లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,మాజి సర్పంచ్ పి.వేణుగొపల్,గ్రామ పెద్దలు దేవిడ్‌రాజు,సముద్రాలు,బాస్కరరావు,రవీంద్రప్రసాద్,అధార్‌సెంటర్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు,సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.



ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎంపిడివో రాధాకృష్ణ

# మైసూర్ ప్రాంతీయ విద్యా సంస్థలో శిక్షణకు ఉపాధ్యాయురాలు యాతం సౌజన్య ఎంపిక

**బాపట్ల,అక్టోబర్17,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ర ంలోని మైసూర్‌లో నిర్వహిస్తున్న ప్రాంతీయ విద్యా సంస్థలో (ఆర్‌ఐఈ) శిక్షణకు బాపట్ల మండలం ఆసోదివారి పాలెం ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య ఎంపికైయ్యారు.సర్టిఫికెట్ కోర్సు ఇన్ స్కూల్ లైబ్రేరీ(సిసిఎస్‌ఎల్) లో వారం రోజుల పాటు శిక్షణా తరగతుల్లో అమె పాల్గొంటారు.బాపట్ల జిల్లా నుంచి ఉపాధ్యాయురాలు యాతం సౌజన్య ఎంపికైయ్యారు.ఈ నెల 17వ తేది నుంచి 22వ తేది వరకు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయ,వృత్తి పరమైన నైపుణ్యాలు, సమర్దవంతంగా పాఠశాల లైబ్రేరీ నిర్వహణ అంశాలపై శిక్షణ పొందటం జరుగుతుంది.శిక్షణ అనంతరం అన్‌లైన్‌ద్వారా శిక్షణ ఉంటుందని అమె తెలిపారు.ఈ శిక్షణకు ఎంపికైన ఉపాధ్యాయురాలు యాతం సౌజన్యను పలువురు ఉపాధ్యయులు అభినందించారు.



# బాల్య వివాహాల రహిత దేశంతీ తీర్చిదిద్దటం ప్రతి ఒక్కరి బాధ్యత

**బాపట్ల,అక్టోబర్17,ప్రభాతవార్త:**బాల్య వివాహాల రహిత దేశంతీ తీర్చిదిద్దటం ప్రతి ఒక్కరి బాధ్యత అని శిశుసంక్షేమ,సాధికారత అధికారి బి.శైలజ తెలిపారు.జిలా మహిళ,శిశు సంక్షేమ,సాధికారత, జిల్లా బాలల సంరక్షణ విభాగం అద్వర్యంలో సోమవారం బాల్య వివాహాలను అరికట్టె విధంగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా శిశుసంక్షేమ, సాధికారత అధికారి బి.శైలజ మాట్లాడుతూ బాల్య వివాహా రహిత భారతదేశంగా ఉండాలన్నారు.బాల్య వివాహాల అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందన్నారు.మన రాష్టంలో సౌత్ ఇండియాలోనే బాల్య వివాహాలల్లో ప్రధమస్థానంలో ఉండటం అందోళన కల్గించే విషయ మన్నారు.బాల్య వివాహాల వలన ఆడపిల్లల భవిష్యత్ నాశన మవుతుందన్నారు.అంతేకాక వారికి అనారోగ్య సమస్యలు కల్గుతాయన్నారు.బాల్య వివాహాల వలన వారికుటుంబంతో పాటు వారి తరువాత తరం వారు కూడా విద్య,ఆరోగ్య పరంగా ఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు.ఈ కొవో వ్వత్తుల ర్యాలీలో జిల్లా బాలల సంరక్షణ అధికారి పమిడి.దినేష్‌కుమార్,మహిళా సంరక్షణా పోలీసులు,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఐసిడిఎస్‌సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




బాల్య వివాహాల నిరోదం పట్ల అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న శిశుసంక్షేమ,సాధికారత అధికారి బి.శైలజ

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల్లో సందడి చేసిన జిన్నా చిత్ర బృందం

**బాపట్లరూరల్,అక్టోబర్17,ప్రభాతవార్త:** బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జిన్నా చిత్ర యూనిట్ సోమవారం సందడి చేసింది,కళాశాలలో ఉదయం 11 గంటలకు ప్రముఖ రచయిత,నిర్మాత,కథ,స్క్రీన్‌ప్లే,అందించిన ఈ చిత్రం ఈ నెల 21వ తేదిన విడుదల కానుంది.ఈ చిత్రం ప్రమోషన్‌లో బాగంగా స్దానిక బీఈసిలో సోమవారం హీరోవిష్ణు,కోనా వెంకట్,చమక్‌చంద్రలు పాల్గొని విద్యార్థులను ఉత్తేజ పరిచారు.తొలుత కోనాసేన అధ్వర్యంలో యువకులు బైక్‌ర్యాలీ ని పట్టనంలోని గడియార స్దంబంనుంచి ఇంజనీరింగ్ కళాశాల వరకు నిర్వహంచారు.ఈసందర్బంగా కళాశాలలో ఏర్పాటు చేసిన చిత్రం ప్రమోషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న హీరో విష్ణు మాట్లాడుతూ అంత్యంత ఖ్యాతి గడించిన బాపట్ల ఇంజనీరంగ్ కళాశాలకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు దోప్పలపూడిరామ్‌మోహన్‌రావు,గెల్లి దీలిప్‌కుమార్,కార్యదర్శి మానం నాగేశ్వరరావు,కొమ్మినేని హారిపద్మప్రసాద్,తాళ్లూరిరామకృష్ణారావు,కళాశాల ప్రిన్సిపల్ షేక నజీర్,కళాశాల సిబ్బ ంది,విద్యార్దినీ విద్యార్థులు,తదితరులుపాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళాలంటే మంచి విద్యనందించాలి

**కొల్లిపర,అక్టోబరు 17 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే ఉన్నత స్థాయికి వెళ్ళగలుగుతారని స్టేట్ అబ్జర్వర్ మహమ్మద్ ఇమాముల్ ఖాద్రి పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని ప్రాధమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులు భోదిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇమాముల్ ఖాద్రి మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు,గణితంలో నైపుణ్యం సాదించేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎంఇఓ వెంకటేశ్వరరెడ్డి,సీఆర్పీలు మృత్యుంజయరావు,రాజు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలపై అవగాహన అవసరం

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్**

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** బాల్య వివాహ రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ కోరారు. బాల్యవివాహ రహిత భారతదేశం నినాదంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ జరిగింది. బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమన్నారు. బాల్య వివాహాలను చేసినట్లుయితే అందులో పాల్గొన్నవారంతా నిందితులుగా పేర్కొనడం జరుగుతుందన్నారు. ఐసిడియస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎస్.వెంకటరమణ మాట్లాడుతూ అమ్మాయికి 18, అబ్బాయికి 21సంవత్సరాలు నిండితేనే వివాహం జరిపించాలన్నారు. మైనర్ బాల, బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుకన్య, ప్రదీప్,మునిసిపల్ సూపర్ వైజర్ యు.పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.




బాల్య వివాహ రహిత దేశం కోసం ర్యాలీ నిర్వహిస్తున్న ఐసిడియస్ ప్రాజెక్టు సిబ్బంది

# వీరాంజనేయుని దర్శించుకొన్న తెలంగాణా హైకోర్టు జడ్జి

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో తెలంగాణా హైకోర్టు జడ్జి శ్రీసుధా కుటుంబ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయం అర్చకులు జడ్జీ కుటుంంబ సభ్యులకు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్, కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, ప్రొటోకాల్ జడ్జి శ్రీదేవి,తదితరులు ఏర్పాట్లు చేశారు.



# ఘనంగా సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ జయంతి వేడుకలు

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** స్థానిక ఎపిజె అబ్దుల్ కలాం ముస్లీం షాదీఖానా ఆవరణలో అలీగడ్ ముస్లీం యూనివర్సిటీ,ఉర్దూ అకాడమీ ఫౌండర్ సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ 205వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.వక్తలు మాట్లాడుతూ భారతదేశంలోని ముస్లీంలు ధార్మిక విద్యతో పాటు ప్రపంచ విద్యలో కూడా ముందంజలో ఉండాలని అప్పుడే ముస్లీం అభివృద్ధి సాధిస్తారని ఆయన చూపిన బాట ఈ రోజు ముస్లీంలకు విద్య,ఉద్యోగ పరంగా రాణించేందుకు ఉపయోపడుతుందన్నారు. మహనీయులను స్మరించుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యమన్నారు. తొలుత సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ నాజర్, హమీద్, మౌలానా నిజాముద్దీన్, అంజాద్ హుస్సేన్, మౌలానా అల్తాఫ్ రెహమాన్ మురాది, ఉస్మాన్ మేస్త్రీ, షకీల్, సయ్యద్ ఇస్మాయల్, యక్బాల్, సుబాని, జాఫర్, మెహిద్దీన్, రైల్‌పేట కరిముల్లా, ఫైజుల్లాఖాన్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్థాయిని బట్టి విద్యాబోధన చేయాలి

**- ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ**

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయిన బట్టి విద్యాబోధన చేసే విధంగా తర్ఫీదు పొందాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ సూచించారు. టీచింగ్ ఎట్ ది రైట్ లెవల్ శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు ముందుగా శిక్షణపై పూర్తి అవగాహన చేసుకొంటే విద్యార్థులకు చక్కగా బోధించవచ్చన్నారు. మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పూర్తిస్థాయిలో చదవడం, వ్రాయడం వచ్చే విధంగా చూడాలన్నారు. విద్యార్థుల అభిరుచికి తగ్గట్టుగా బోధన చేయాలన్నారు. 3,4,5తరగతుల విద్యార్థులు బోధించే ఉపాధ్యాయులకు మొదటి విడతలో 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమం జరుగుతుందన్నారు. రీసోర్స్ పర్సన్లు షేక్ నజీర్, పి.రవికుమార్, జి.రాధికా, వీరవర్ధన్, ఎస్సార్జీ జి.వెంకటేశ్వర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు దేవరపల్లి దాసు, ఉదయశ్రీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వారైతులు, బిజినెస్ ఆపరేటర్లు లైసెన్స్ పొందాలి

**నిజాంపట్నం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** అప్సడా యాక్టు- 2020 క్రింద అందరు ఆక్వా రైతులు, బిజినెస్ ఆపరేటర్లు తప్పక లైసెన్సులు పొందాలని మత్స్యశాఖ ఎఫ్‌డిఓ 2 సాయిసందీప్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ లైసెన్సులు పొందని వారి కోసం పొడిగించిన గడువు ముగిసిన కారణంగా ఇంకా లైసెన్సులు పొందనివారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రూ.లక్ష జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష తీసుకోవటానికి మత్స్యశాఖ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఒక రైతు పది ఎకరాలపైబడి ఆక్వా సాగు చేస్తున్నా లేదా లైసెన్సు పొందకున్నా లేదా ఆక్వా జోన్ పరిధిలో చెరువులు లేకున్నా వారికి ప్రభుత్వం అందిస్తున్న కరెంటు సబ్సీడీ వర్తించదన్నారు. రొయ్యల కనీస ధర 100 కౌంట్ ప్రతి ఒక్క కిలో రూ.240లుగా నిర్ణయించబడిందని, మేత ధరలు కిలోకు రూ.2.60పైసల నుంచి రూ.2.80పైసల వరకు తగ్గించబడ్డాయన్నారు. 17-10-2022నుంచి ధరలు రాష్ట్రమంతా అమలులోకి వచ్చాయన్నారు. రైతులంతా గమనించాలని ఆయన కోరారు.



# దోమల బెడదను నివారించండి

**నిజాంపట్నం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని ప్రజలు దోమల బెడదతో అల్లాడుతున్నారు. మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక పల్లపు ప్రాంతాలలో, ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచి ఉంది. నిలిచిన వర్షపునీరు కారణంగా దోమలు వృద్ధి చెంది ప్రజల కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయి. ఇళ్ళలోని ఫ్యాన్ తిరగకపోతే దోమల దాడిని తట్టుకోలేకపో తున్నామని ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణకు మస్కిటో కాయిల్స్ వాడుతున్నా అంతగా ప్రయోజనం ఉండటంలేదని ప్రజలు చెబుతున్నారు. దోమల కారణంగా అనేక అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మండలంలోని పల్లపట్ల, కూచినపూడి, అడవులదీవి, నిజాంపట్నం ఆముదాలపల్లి తదితర 15 పంచాయితీలలోని వివిధ గ్రామాలలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# అంగన్‌వాడీలు బాధ్యతగా విధులు నిర్వహించాలి

**కొల్లూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహార పదార్థాలను సక్రమంగా లబ్దిదారులకు అందజేయాలని కొల్లూరు ఎంపిటిసి మురాల నాగలక్ష్మీ అన్నారు. సోమవారం కొల్లూరు అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీలకు, పౌష్టికాహారకిట్లను నాగలక్ష్మీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గర్భవతులకు వైద్య సహాయం అందేవిధంగా కృషి చేయాలన్నారు. కేంద్రాలలోని పిల్లల పెరుగుదలపై శ్రద్ద చూపాలన్నారు. కిశోరి బాలికలకు అవగాహన సదస్సులు నిర్వహించి బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శొంఠి ఆదిలక్ష్మీ, నీరజ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



# చిన్నారులకు పుస్తకాలు, బ్యాగ్స్ పంపిణీ


**రాజుపాలెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు గ్రామ పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల ఆశ్రమంలో వసతి పొందుతున్న చిన్నారులకు ఆశ్రమ ఛైర్మన్, ఫౌండేషన్ ఛైర్మన్ గరికపాటి శంకరరావు చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్‌ను అందించారు. ఈ సందర్భంగా గరికపాటి శంకరరావు మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి తల్లిదండ్రులు లేని చిన్నారుల కుటుంబాలు కలహాలతో భార్య భర్తలు విడిగా ఉన్న కుటుంబాల పిల్లలు ఆర్థికంగా చదువుకోవడానికి స్థోమత లేని కుటుంబాల పిల్లలు, ఉపాధి లేక తల్లిదండ్రులు పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. అట్టి చిన్నారుల కోసం దీనమ్మ అండ్ రూరల్ ఫౌండేషన్ అండగా నిలిచి వారిని అక్కున చేర్చుకుంటుందన్నారు. సొసైటీకి ప్రభుత్వ సహకారం లేకపోయినప్పటికీ కొంత మేర దాతల సహకారంతో ఈ ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు బిల్డింగ్ ఏర్పాటు చేసి వారికి ఆలనా పాలనా, వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ దొండపాటి రాంబాబు, ఆశ్రమం క్యాంపస్ ఇన్‌ఛార్జి వలియాబి, ఆశ్రమం చిన్నారులు పాల్గొన్నారు.



చిన్నారులకు పుస్తకాలను అందిస్తున్న దృశ్యం

# నాడు నేడు పథకంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి

**వెల్దుర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి చిన్నారి చదువుకోవాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు నేడు పనులలో భాగంగా పాఠశాలలను కొత్తవాటిలా చేసి కార్పోరేట్ స్థాయిలో నిలుపుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి న్నారు. సోమవారం మండలంలోని శిరిగిరిపాడులోని పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం నిమిత్తం శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుకొని ఉన్నతంగా ఎదిగాలన్న లక్ష్యంతో వారికి అమ్మ ఒడి పథకం ద్వారా రూ. 15వేలు వారి ఖాతాలలో నేరుగా వేస్తున్నారన్నారు. రైతులకు రైతు భరోసా, సచివాలయాలు, ఆర్‌బికెల నిర్మాణాల ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పట్టణం, పల్లె అని తేడాలేకుండా పేదల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. నియోజక వర్గంలో ప్రతి ఒక్క అర్హుడికి నేరుగా అభివృద్ధి పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని సన్మానించిన దృశ్యం

# మోసపూరితంగా గెలిచిన నీకు గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయి

## టీడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** నమ్మకమైన మాటలు చెప్పి మోసపూరితంగా గద్దెనెక్కిన నీకు ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని టీడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శలు గుప్పించారు. సోమవారం మండలంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో టీడిపి తప్పక గెలుస్తుందన్నారు. నియోజక వర్గంలో ప్రజలకు ఏ ఒక్క అభివృద్ధి పనులు జరగటం లేదన్నారు. కేవలం వైసిపికి కొమ్ముకాసే వారికే పనులు చేసుకుంటూ ప్రజలను గాలికి వదిలేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసిపిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త టీడిపిని గెలిపిస్తే నియోజక వర్గ ప్రజల అభివృద్ధి జరుగుతుందని విశ్వసిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గతంలో వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం చేపడతానని, లేనిపక్షంలో రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఎన్నికల ముందు తెలిపారన్నారు. ఇంత వరకు ఏ చిన్న పని కూడా వరికపూడిసెల గురించి జరగలేదన్నారు. మున్ముందు పిఆర్కే రాజకీయ సన్యాసం తీసుకునే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

# పురపాలక సంఘ అభివృద్ధికి కృషి చేయండి

**మాచర్ల టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** పట్టణంలోని పురపాలక సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు సక్రమంగా అందించాలన్నారు. అర్హులను గుర్తించి అవినీతిరహితంగా చేయాలన్నారు. పట్టణంలో ప్రతి ఒక్క అర్హుడ్ని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఎవరైనా అందని వారున్నా వారికి సకాలంలో పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రమణబాబు, మేనేజర్ నాగభూషణం, డిఈ, ఎఈలు, సర్వేయర్ వెంకటేశ్వర్లు, సచివాలయ అడ్మిన్‌లు, సిబ్బంది తదితరులున్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి వైకాపా కృషి

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఎన్నో ఏళ్ళుగా కృషి చేస్తున్నారని మైనార్టీ సెల్ నాయకులు షేక్.ఖాదర్‌బాషా, బస్టాండ్ వద్ద ఉన్న మసీదు మత పెద్దముతవల్లి, మత పెద్దలు, షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్.ఖాజావలి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మసీదులోకి వర్షం వస్తున్న నేపథ్యంలో నూతన మసీదును నిర్మించేందుకు ఎమ్మెల్యే గోపిరెడ్డిని స్థానిక మసీదు పెద్దలతో కలవడం జరిగిందన్నారు. తక్షణమే స్పందించిన ఆయన మసీదు నిర్మాణానికి అండగా నిలిచారని, ప్రభుత్వం నుండి చేయూతను ఇచ్చారని తెలిపారు. రాజకీయ లబ్ది కోసం ఆయా పార్టీల నాయకులు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న మసీదు నిర్మాణంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి నాయకత్వంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఐదు మసీదులకు సంబంధించి ముతవల్లులు, మౌజాన్‌లకు వేతనాలు ఎమ్మెల్యే గోపిరెడ్డి ఇచ్చారని తెలిపారు. అదే విధంగా ఆయా మసీదులకు సంబంధించి రూ.2లక్షలకు పైగా ఉన్న విద్యుత్ బకాయిలను ఎమ్మెల్యే గోపిరెడ్డి చెల్లించారని గుర్తు చేశారు. మైనార్టీలకు ఎల్లప్పుడు ఎమ్మెల్యే గోపిరెడ్డి అండగా నిలుస్తారని ముస్లిం పెద్దలు ఈ సందర్భంగా తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

# ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలిని పరామర్శించిన నాయకులు

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఎంఐఎం జిల్లా నాయకులు మస్తాన్‌వలిని సోమవారం పార్టీ నాయకులు మౌలాలి, కరిముల్లా తదితరులు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడారు. ఆర్టీసీ బస్టాండ్‌కు సంబంధించిన స్థలం ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. బస్టాండ్ వైపు ఉన్న షాపులను తొలగించే క్రమంలో ఎంఐఎం నాయకులు అక్కడకు వెళ్ళడం జరిగిందన్నారు. అయితే దీనిపై మస్తాన్‌వలిపై పోలీస్ అధికారులు అక్రమంగా కేసు పెట్టారని తెలిపారు. స్థానికంగా అరెస్ట్ చేసి మరో ప్రాంతంలో అరెస్ట్ చేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానికంగా జరిగిన అంశాలను తమ పార్టీ అధినేత ఒవైసి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. తక్షణమే మస్తాన్‌వలిని విడుదల చేయాలని నాయకులు కరిముల్లా, మౌలాలి కోరారు. ఈ కార్యక్రమంలో సైదావలి, కాలేషా పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంస్థ మెరుగైన సేవలు అందించాలి

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

ఆర్టీసీ సంస్థ మెరుగైన సేవలను అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. సోమవారం డిపోకు కేటాయించిన నూతన బస్ సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి సిఎం జగన్ ప్రభుత్వంలో సంస్థను కలపడం జరిగిందన్నారు. రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉన్న ఆర్టీసీని తీసుకొని ప్రభుత్వమే ఆ భారాన్ని భరించిందన్నారు. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఆర్టీసీ ఉద్యోగులు ఇప్పటికీ ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు పెరిగిన జీతాలు సెప్టెంబర్ నుండి ఇస్తున్నారని తెలిపారు. అదే విధంగా అలవెన్స్ రూ.5వేల నుండి రూ.10 వేల వరకు ఇవ్వడం జరిగిందన్నారు. హైదరాబాద్‌కు ఏడు ఎనిమిది బస్ సర్వీసులను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే తొమ్మిది నూతన బస్ సర్వీసులను నరసరావుపేట ఆర్టీసీ డిపోకు ప్రభుత్వం ఇచ్చిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి, ఆర్టీసీ ఆర్‌ఎం, ఆర్టీసీ ఉద్యోగులు, వైకాపా నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, మాగులూరి రమణారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన బస్ సర్వీసులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఆర్టీసీ అధికారులు

# మహంకాళి అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపులు

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపులు జరిగాయి. హుండీ ఆదాయం రూ.9,44,511లు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి తెలియజేశారు. 75 రోజులకు గాను ఆదాయం లభించినట్లు ఆయన వివరించారు. హుండీల ద్వారా రూ.7,28,707లు వచ్చాయన్నారు. అన్నదానం హుండీ ద్వారా రూ.1,15,804లు వచ్చాయన్నారు. లెక్కింపు పర్యవేక్షణకు దేవాదాయశాఖ అధికారులు కె.మంజూష, ఆర్.వెంకటేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరెడ్డి, చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నట్లు కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

# గింజుపల్లిలో ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

## - సంక్షేమ పథకాలు అమలు తీరు తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని మాదిపాడు సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం పండుగ వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. మాదిపాడు సచివాలయ పరిధిలోని గింజుపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గడపగడపకు వెళ్ళి పథకాల అమలు తీరు తెలుసుకున్నారు. మొదట గ్రామస్తులు పూల వర్షంతో ఎమ్మెల్యే శంకరరావు కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడపగడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అన్ని పథకాలు సరిగ్గా అమలవుతున్నాయా, వాలంటీర్ల సేవలు ఎలా ఉన్నాయో అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో వారిని కుశల ప్రశ్నలు వేస్తూ ఇంకా గ్రామంలో ఏవైనా సమస్యలున్నాయా అంటూ ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ మూడున్నరేళ్ళలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పాలన అందిస్తుందని తెలిపారు. మాదిపాడు సచివాలయ పరిధిలో సుమారు రూ.10 కోట్ల మేర సంక్షేమ సాయం పేదల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదే విధంగా సుమారు రూ.1.73 కోట్ల పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పేదల కోసం పాటు పడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. గింజుపల్లి, గింజుపల్లి తండాల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటనకు అపూర్వ స్పందన లభించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అన్నివర్గాల ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుంది.



మాదిపాడు సచివాలయ పరిధిలో రూ.12 కోట్లతో సంక్షేమాభివృద్ధి ...

అచ్చంపేట మండలం మాదిపాడు సచివాలయ పరిధిలో మూడున్నరేళ్లలో ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపంలో సుమారు రూ.10 కోట్ల మేర సాయం అందించింది. సచివాలయ పరిధిలో రూ.1.73 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టింది. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా 420 మంది ఖాతాల్లో రూ.1.57 కోట్లు జమ అయ్యాయి. వైఎస్సార్ ఆసరా ద్వారా 659 మందికి రూ.1.11 కోట్లు, వైఎస్సార్ చేయూత ద్వారా 211 మందికి రూ.1.04 కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా 100 మందికి రూ.74 లక్షలు, రైతు భరోసా ద్వారా 698 మందికి రూ.2.24 కోట్లు రైతుల ఖాతాల్లో పడ్డాయి. ఇవి కాక పెన్షన్ల రూపంలో 469 మందికి మూడున్నరేళ్ళలో రూ.3.66 కోట్లు అందాయి. పేదలందరికీ ఇళ్ళ పథకం ద్వారా 272 మందికి ఇళ్ళ స్థలాలు అందించారు. కొంత మందికి ఇళ్ళు నిర్మిస్తున్నారు. మాదిపాడు సచివాలయ పరిధిలో నాడు- నేడు పథకం ద్వారా రూ.1.23 లక్షలతో పాఠశాలలు అభివృద్ధి చేశారు. రూ.35 లక్షలతో గ్రామ సచివాలయం నిర్మిస్తున్నారు. జలజీవన్ మిషన్ ద్వారా జడపల్లి తండా, కుంటుమద్దిలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయి.

రేపు మాదిపాడు సచివాలయ పరిధిలో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం...

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండలం మాదిపాడు సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే శంకరరావు రెండవ రోజు పర్యటించనున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గడపగవకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబంధిత అధికారులు, వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

# సమస్యలు పరిష్కరించేందుకే గడప-గడపకు మన ప్రభుత్వం

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, అక్టోబర్17, ప్రభాతవార్త:** గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1వ వార్డు సచివాలయ పరిధిలో మూడవ రోజు సోమవారం ఎమ్మెల్యే బొల్లా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. వైకాపా అమలు చేస్తున్న పథకాలు వల్ల ప్రతి కుటుంబానికి సాలీనా రూ.1లక్ష నుంచి రూ. 3లక్షల వరకు లబ్ధి చేకూర్చామన్నారు. సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అందకపోయినా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ వైకాపా నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా కోట వెంకట సుభాకర్

**వినుకొండ, అక్టోబర్17, ప్రభాతవార్త:** బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా కోట వెంకట సుధాకర్‌ను నియమించినట్లు పట్టణ బీజేపీ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు ఒక ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. గత 25ఏళ్ళుగా సుధాకర్ రాష్ట్రీయ స్వయం సేవ సంఘంలో సేవకునిగా ఉన్నారు. పట్టణ మెడికల్ షాప్స్ అసోసియేషన్‌కు సభ్యునిగా కోశాధికారిగా పని చేశారు. బీజేపీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా వెంకట సుధాకర్‌కు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ బీజేపీ నాయకులు, సన్నిహితులు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు సుధాకర్ కృతజ్ఞతలు చెప్పారు.



# వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**వినుకొండ, అక్టోబర్17, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులు సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా బీరెల్ల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా జి. బాలభాస్కర్‌రావు, కార్యదర్శిగా జి. వీరాంజనేయులు, బి. అనురాధ ఎన్నికయ్యారు. పట్టణంలోని తారకరామ కళ్యాణమండపం నందు జరిగిన ఈ ఎన్నిక కార్యక్రమానికి హాజరైన పి. యలమంద, ఆర్. రాధాకృష్ణమూర్తి, వై.హెచ్ చిరంజీవిరావు తదితరులు నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందించారు.



# చేతుల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**వినుకొండ, అక్టోబర్17, ప్రభాతవార్త:** గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వారోత్సవాల్లో భాగంగా చేతుల పరిశుభ్రతపై పట్టణంలోని 1వ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాగింది. చేయి చేయి కలుపుదాం ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం, ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది అంటూ నినాదాలు చేస్తూ పుర ప్రజలకు అవగాహన కల్పించాలి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం నాగలక్ష్మి, స్వచ్ఛంద సేవా సంస్థ ఫెసిలిటేటర్ హెమీమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో ఓ మహిళ మృతి

**నూజెండ్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** విద్యుత్‌షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని మారెళ్ళవారిపాలెం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతురాలు ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన జడ అదస్తా (25). ఇరవై రోజుల క్రితం గ్రామంలోని తన అక్క ఇంటికి వచ్చింది. గేదలకు పశుగ్రాసం నిమిత్తం పొలంకు వెళ్ళగా పెన్సింగ్‌కు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి మృతి చెందింది. మృతురాలికి ఐదేళ్ళు, మూడేళ్ళ వయస్సు గల కుమారులు కలరు.

# దళిత సాధికారతపై అవగాహన

**రాజుపాలెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** రాజుపాలెం గ్రామంలో సోమవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జనవరి 22 జూన్ 22 వరకు సంబంధించిన దళిత సాధికార న్యూస్ లెటర్స్ డిబిఆర్‌సి కమ్యూనిటీ మోబి లైజర్ కోటిరత్నం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితులకు జరుగుతున్న ప్రయోజనాలను, ప్రభుత్వ పథకాలపై అవగాహనను వివరించారు. ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి దళిత హక్కులను తమశాఖ విడుదల చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కవిత, ఏపీఓ చెవుల వెంకటేశ్వర్లు, ఎన్.మాధవి తదితరులు పాల్గొన్నారు.



# పంట ముంపు గ్రామాల్లో పర్యటించిన కొమ్మాలపాటి

**పెదకూరపాడు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాటిబండ్ల, ముస్సాపురం, జలాలపురం, పరస, కంభంపాడు గ్రామాలలో సోమవారం పెదకూరపాడు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ పర్యటించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, మిరప పంటలు నీట మునిగి కాపుకొచ్చిన పిందెలు, కాయలు కుళ్ళిపోయాయని, దిగుబడి లేక రైతులు నష్టాలపాలవుతున్నారని శ్రీధర్ అన్నారు. ప్రకృతి వైపరీత్యంతో వరద దాటికి నష్టపోయిన పంట పొలాలను వ్యవసాయ అధికారులు గుర్తించి నష్టపోయిన పంటను అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలకు, అంగన్‌వాడీ సెంటర్‌లకు పోర్టిఫైడ్ రైస్ సరఫరా

**పెదకూరపాడు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

జగనన్న గోరుముద్ద, సంపూర్ణ పోషణ అమలు జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లకు నేరుగా బియ్యం సరఫరా చేయడం హర్షనీయమని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పిసి ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అంకాళ్ళ శాంత భూలక్ష్మి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి ప్రత్యేకంగా పోర్టిఫైడ్ రైస్ ఇస్తుందన్నారు. గతంలో స్థానిక రేషన్ డీలర్ షాపుల వద్ద నుండి బియ్యం తెచ్చుకోవడం వల్ల అదనపు రవాణా భారం పడేదని, ప్రస్తుతం రేషన్ డోర్ డెవలిరీ వాహనాల ద్వారా బియ్యం సరఫరా చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సిఆర్‌పి శివ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలను, రైతులను ఆదుకోవాలి

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు పల్నాడు జిల్లాలో రైతులు పంటలను నష్టపోయారని వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, పార్టీ నాయకులు

సమావేశంలో వారు మాట్లాడారు. రైతులను పట్టించుకునే తీరిక ప్రభుత్వానికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేదన్నారు. ధాన్యం అమ్మితే రైతులకు ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ధాన్యం బకాయిలను వడ్డీతో సహా చెల్లించాలన్నారు. వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదన్నారు. రైతుల ఆత్మహత్యల విషయంలో ఏపి రాష్ట్రంలో దేశంలోనే రెండవ స్థానంలో ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతు దోపిడి కేంద్రాలుగా మారాయని విమర్శించారు. ఈ నెల 19న పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు చిలకలూరిపేట, గురజాల నియోజకవర్గాలలో పర్యటిస్తారని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొట్టా కిరణ్, వల్లెపు నాగేశ్వరరావు, దారునాయక్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బిసి వెల్ఫేర్ జేఏసి నాయకులు

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా నరసరావుపేట బిసి వెల్ఫేర్ జేఏసి నాయకులు సోమవారం ఎమ్మెల్యే గోపిరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. బిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నెల 12వతేదీన తాడేపల్లిలో సంఘం నాయకులు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హాజరై బిసి సమస్యలపై ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యలు బిసిలకు సంబంధించి ఏవైనా ఉంటే తమ దృష్టికి



తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల వెంకటేష్, బొందిలి శ్రీనివాససింగ్, డాక్టర్ పి.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన జనసేన నాయకులు

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని సోమవారం స్పందన కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం జనసేన నాయకులు ఎన్.శ్రీనివాసరావు, స్థానిక ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ, నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అష్రూఫ్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం వైకాపా, జనసేన పార్టీలకు సంబంధించి ఫ్లెక్సీ వివాదం జరిగిందన్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీస్ అధికారులు తనను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి అవమానించారన్నారు. ఆత్మాభిమానం దెబ్బతినే విధంగా ధూషించారని పేర్కొన్నారు. ఇందుకు కారణమైన పోలీస్ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు, జనసేన నాయకులు కోరారు.

# ఎస్పీ స్పందనకు 69 ఫిర్యాదులు

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి ప్రజల నుండి 69 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొత్తం 69 ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు. వడ్డీ కోసం, ఇతర లాభం కోసం ఆశపడి ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దన్నారు. అదే విధంగా రైతులను మోసం చేయడం తగదని, అటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలను అకారణంగా, అనవసరంగా శారీరక ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా తగు చర్యలు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

తీసుకుంటామన్నారు. పల్నాడు జిల్లా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసులు అందుబాటులో ఉంటారని, ఏదైనా సహాయం కావాలంటే డయల్‌యువర్ 100కు ఫోన్ చేయాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో డిఎస్పీలు విజయభాస్కరరెడ్డి, విజయభాస్కరరావు, జయరాంప్రసాద్, రవిచంద్ర పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన జొన్నలగడ్డ రైతులు

**నరసరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** చీరాల ఓడరేవు నుండి నకరికల్లు వరకు నిర్మించనున్న బైపాస్ రోడ్డును వెంటనే విరమించుకోవాలని రైతులు కోరారు. ఈ మేరకు రైతులు వినతిపత్రాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు వెళ్ళే



మార్గంలో సన్న, చిన్నకారు రైతులకు ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు. తక్షణమే రోడ్డు ప్లాన్‌ను మార్చాలన్నారు. దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి స్పందించి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న భూమి మార్కెట్ రేటును పెంచే విధంగా అధికారులతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందన్నారు. అదే విధంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలును కలుపుకొని ఇతర ఉన్నతాధికారులను కలుస్తామన్నారు. రైతులకు తప్పకుండా న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు నల్లపాటి రామారావు, సత్యనారాయణ, సాంబశివరావు, యర్రం వెంకటేశ్వర్లు, జగన్‌మోహన్‌రావు, వెంకట్రావు, దొండేటి వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.సెట్‌లో ఏపి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**విజయపురిసౌత్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పి.జి.సెట్‌లో ఏపిఆర్‌డిసీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి సోమవారం తెలియజేశారు. టి.వంశీ మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్‌లో మొదటి స్థానం, ఇ.మహేష్ చరిత్ర సబ్జెక్ట్‌లో రెండవ స్థానం సాధించారన్నారు. ఇ.మహేష్ పూనాలోని ప్రతిష్ఠాత్మక డక్కన్ కాలేజీలో ఆర్కియాలజీ విభాగంలో సీటు సాధించారన్నారు. జాతీయ స్థాయిలో సెంట్రల్ యూనివర్శిటీలకు నిర్వహించిన సియుసిఇటి లో కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి కళాశాల పేరు ప్రతిష్ఠలను నిలిపారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి అభినందించారు.

# ట్రిపుల్ ఐటి సీట్ సాధించిన విద్యార్ధినికి రూ5వేలు నగదు బహుమతి

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:**

మండలంలోని బొప్పూడి గ్రామంలో ఉన్న పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులురాలయిన తాళ్లూరి కుమారి నూజివీడు ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన సందర్భంగా సోమవారం బొప్పూడి క్షత్రియ సేవాసంస్థ వారి ద్వారా అల్లూరి సీతారామరాజు రూ5వేలు నగదు బహుమతిని ఆ విద్యార్ధినికి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం బి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుబ్బారావు, గణేష్‌బాబు, హేమలతాదేవి, ఎ రేణుకాదేవి, నాగమల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, రాఘవులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల ముంపు సమస్య పరిష్కరిస్తా..

**కొల్లిపర, అక్టోబరు 17 ప్రభాతవార్త:**

పంట పొలాల ముంపు సమస్య వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పష్టం చేసారు. సోమవారం మండల పరిధిలోని వల్లభాపురం స్లూయిజ్ వద్ద ముంపుకు గురైన పంట పొలాలను స్థానిక నేతలు..అధికారులతో కలసి పరిశీలించారు. ఈ స్లూయిజ్ వద్ద సమస్య ఏమిటని రైతులను అడిగారు. వెంటనే రైతులందరూ మూకుమ్మడి వచ్చి సమస్యను ఎమ్మెల్యే ముందు ఉంచారు. మేమంతా



వల్లభాపురం స్లూయిజ్ వద్ద ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

చిన్న..సన్నకారు రైతులమని..వ్యవసాయమే తమ జీవనాధారమని..అలాంటి పరిస్థితిలో ఉన్న మాకు వరదలు వచ్చినప్పుడు వందలాది ఎకరాలు ముంపుకునకు గురౌతున్నాయని సమస్యను పరిష్కారించాలని శివకుమార్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులను పిలిచి తన నిధుల నుంచి రూ.10 లక్షలు ఇస్తానని..స్లూయిజ్ వద్ద వెంటనే ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు..రేపల్లె కాలువకు గేట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రం కొల్లిపర గ్రామ శివారు ప్రాంతమైన గుదిబండివారిపాలెంలో శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో శివకుమార్ పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వల్లభాపురం నిర్మల, పిల్లి రాధిక, ఉప సర్పంచ్‌లు అవుతు పోతిరెడ్డి, అవుతు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, వైసీపీ నాయకులు కళ్ళం వీరారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, జొన్నల శివారెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కి మళ్ళీ ప్రజలు ఓటువేసి పొరపాటు చేయొద్దు

**మంగళగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

ప్రజలు మళ్ళీ వైసీపీకి తమ అమూల్యమైన ఓటువేసి పొరపాటు చేయొద్దని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మంగళగిరి పట్టణంలో సోమవారం సాయంత్రం 14వ వార్డు షరాఫ్ బజార్లో, రెండు



రామమందిరాలు గుడివద్ద నుండి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ పెరిగిన నిత్యావసర సరుకులు వ్యాత్యాసాన్ని వివరిస్తూ కరపత్రాల పంపిణీచేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ నిత్యావసరాలు గ్యాస్, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలు పెట్రోల్ పై పెనుభారం మోపి జగన్ సరాకరు, సామాన్య ప్రజలను అధోగతిన పాలుచేస్తుందన్నారు. ఇసుక, మద్యం భూకబ్జాలు చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. కొత్తగా నిర్మాణాలు చేపట్టడం చేతకాని, జగన్ ప్రభుత్వం ఉన్న వాటి పేర్లను మార్చడం దుర్మార్గమైన చర్యఅన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, 14వ వార్డు మాజీ కౌన్సిలర్ వింజమూరు ఆశాబాల, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు భోగి వినోద్, నల్లగొండ పరమేశ్వరరావు, కార్యదర్శి బైరబోయిన శ్రీనివాసరావు, నియోజకవర్గ టిఎన్‌టియుసి కార్యదర్శి మోడీ తిరుపతయ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచిన అకాల వర్షాలు

## : మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**యడ్లపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

గడచిన పదిహేను రోజుల నుండి కురుస్తున్న అతి భారీ వర్షాలతో రాష్ట్రంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, పత్తి పంట కుళ్ళిపోయి ఎకరాకు 10క్వింటాలు దిగుబడి రావాల్సి ఉండగా ఇప్పుడు



లింగారావుపాలెం గ్రామంలో నీటిలో తడిచిన పంటలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

5క్వింటాళ్ల పత్తి పూర్తిగా కుళ్ళిపోయినాశనం అవ్వడమే కాకుండా మిగతా 5క్వింటాళ్ల పత్తి కూడా నాసిరకం పత్తి రావడం జరుగుతుందని, రైతులను నిండా ముంచిన అకాల వర్షాలకు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులను అదుకోవాలని మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగారావుపాలెం, సొలస గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పత్తితోపాటు మిర్చి పంట వేసిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయల పంట నష్టపరిహారం చెల్లించినా వారి కష్టాన్ని తీర్చలేమని, ఇలాంటి పరిస్తితుల్లో ప్రభుత్వం పంట నష్టపరిహారం అంచనాలు వెంటనే తయారు చేసి త్వరగా రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తాడేపల్లి నివాసం బయటకు రాని ముఖ్యమంత్రి బయటకు వచ్చి పంట నష్టపోయిన రైతులను ఓదార్చి వారికి సరైన రీతిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంట నష్టపోయిన రైతులను ఓదార్చి వారికి అండగా నిలబడటానికి మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19వ తేదిన పల్నాడు పర్యటన నిమిత్తం వస్తున్నారని వారికి ఈ విషయాలన్నీ తెలియజేసి ప్రభుత్వం మెడలు వంచేలా పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా అనిశెట్టి సుబ్బారావు జయంతి

## : డాక్టర్ పివి సుబ్బారావు

**నాదెండ్ల, అక్టోబరు17, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో గణపవరం సిఆర్ కళాశాలలో అభ్యుదయ రచయిత అనిశెట్టి సుబ్బారావు జయంతి సాహితి సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పివి సుబ్బారావు పాల్గొని ప్రసంగిస్తూ అభ్యుదయ రచనలు చేయటంలో అనిశెట్టి సుబ్బారావుది అందెవేసిన చేయి అన్నారు. అనిశెట్టి ప్రజా ఉపయోగమైన పలు నాటకాలు, సినీ గేయాలు, పలు పుస్తకాలు రాసారన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, సిఆర్ కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ చైతన్య, క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాచుమల్లు వరలక్ష్మీ చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు17, ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు రాచుమల్లు సూర్యారావు సతీమణి వరలక్ష్మి ఇటీవల మృతిచెందారు. కాగా సోమవారం మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి వరలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సూర్యారావును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు పార్టీనాయకులు చేవూరి కృష్ణమూర్తి, రాచుమల్లు బదరీనారాయణ మూర్తి, మద్ది శివశంకర్ గుప్తా, తవ్వా చలపతి, పి హనుమంతరావు, షేక్ జామల్‌భాష, కొత్త కోటేశ్వరరావు, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీతిరుమల, కూనల ప్రమీల, వార్డు నాయకులు పాల్గొని తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.

# మూడు సంవత్సరాలలో కొండవీడు అభివృద్ధికి రూ 20 కోట్లు

## : మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:** కొండవీడు అభివృద్ధికి 3సంవత్సరాల కాలంలో రూ 20కోట్లు ఖర్చుచేయటం జరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదాల రజిని తెలిపారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో కొండవీడు అభివృద్ధి పనులపై అటవీశాఖ జిల్లా అధికారి రామచంద్రరావుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్తిక మాసంలో కొండవీడుకి కొత్త శోభ చేకూరేటట్లు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరో



కొండవీటి కోట అభివృద్ధిపై డియఫ్ఒ రామచంద్రరావుతో చర్చిస్తున్న మంత్రి విడదల రజిని

2 రోజులలో 30 కోట్ల రూపాయిలతో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. జగనన్న నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా కొండవీడును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ 11కోట్లతో ఘాట్‌రోడ్, రూ 9కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కార్తీక మాసంలో వన భోజనాలకోసం వచ్చే యాత్రికులకు ప్రత్యేక ఎర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఘాట్ రోడ్ మార్గంలో నాలుగు చోట్ల పర్యాటకులు విశ్రాంతి తీసుకునేందుకు షెల్టర్లు నిర్మాణంచేయటం జరిగిందన్నారు. ఆసంపూర్తిగా మిగిలిపోయిన ఘాట్‌రోడ్ నిర్మాణాన్ని పూర్తిచేశామన్నారు. వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్ నిర్మాణాలు చేపట్టామన్నారు. రోడ్డు పొడవునా మొక్కలు నాటటంతోపాటు వాటికి నీటి సరఫరా కోసం పైపులైన్లు ఎర్పాటు చేయటం జరిగిందన్నారు. త్వరలో లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు.

# గోవిందపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:** వైయస్‌ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలందరికి అన్నిరకాల వ్యాధులకు ఉచిత వైద్యాన్ని జగనన్న అందిస్తున్నారని రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి



గోవిందపురం గ్రామంలో గడప గడప కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

విడదల రజిని అన్నారు. మండలంలోని గోవిందపురం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి విడదల రజిని పాల్గొని గ్రామంలోని మహిళలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆ సమస్యలను పరిష్కరించమని అధికారులను ఆదేశించారు. మూడున్నర సంవత్సరాల కాలంలో జగనన్న ప్రవేశపెట్టిన నవరత్న పథకాలతో ముద్రించిన బుక్‌లెట్స్‌ను ప్రతి ఇంటికి మంత్రి విడదల రజిని అందచేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ అన్నివిధాల ఆదుకుంటున్న జగనన్నకు రానున్న కాలంలో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు గుత్తా వేమలయ్య, పట్టణపార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, జడ్‌పిటిసి కోడె సుధారాణి, గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎయంజి వ్యవస్థాపకులు డాక్టర్ జాన్‌డేవిడ్ 97వ జయంతి

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఎయంజి ఇండియా ఇంటర్‌నేషనల్ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్‌డేవిడ్ 97వ జయంతి వేడుకలను పట్టణంలో ఎయంజి, వేద, ఫార్‌కార్నర్స్, వైసిపి కార్యాలయంలో, పలు సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి కార్యాలయంలో డాక్టర్ జాన్‌డేవిడ్ చిత్రపటానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొని డాక్టర్ జాన్‌డేవిడ్‌కు నివాళులు అర్పించారు. అదేవిధంగా ఫార్‌కార్నర్స్ ఇండియా ఆధ్వర్యంలో



వేద పాఠశాలలో డాక్టర్ జాన్‌డేవిడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

డైరక్టర్ డాక్టర్ జెస్సియస్ బర్నబాస్ పట్టణంలోని రిజిష్టార్ కార్యాలయం వద్ద నున్న డాక్టర్ జాన్‌డేవిడ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రాంతంలో ఎయంజి సంస్థను స్థాపించి కులాలకు మతాలకు అతీతంగా పాఠశాలల ద్వారా పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించారన్నారు. కుష్టు, క్షయ వ్యాధి నివారణకు డాక్టర్ జాన్‌డేవిడ్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవాలని దేవుడు చూని మార్గంమేరకే ఆయన



ఎన్నోసేవలు అందించారని పేర్కొన్నారు. ఎయంజి సిఎఒ మాశిలామణి మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రజలకు దాహార్తిని తీర్చడంలో జాన్‌డేవిడ్ చేసిన కృషి ఎప్పటికి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో వేద సంస్థల డైరక్టర్, సిఎఒలు యోహోయాకిన్, పెర్సి స్వరూప, సిడిఒ జాన్‌రాజ్, మోజెస్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగావ వేద పాఠశాలలో డాక్టర్ జాన్‌డేవిడ్ చిత్రపటానికి పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప, అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ డాక్టర్ జాన్‌డేవిడ్ జీవిత విశేషాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ కె గౌస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా మిత్ర సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో డాక్టర్ జాన్‌డేవిడ్ విగ్రహనికి సొసైటి సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


# 19న పల్నాడు జిల్లాలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పర్యటన

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించటానికి ఈ నెల 19వ తేది బుధవారం పల్నాడు జిల్లాలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చం ద్రబాబునాయుడు పర్యటిస్తారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవటానికి, వారిని పరామర్శించి భరోసా కల్పించటానికి మహానాడు కార్యక్రమాన్ని సైతం రద్దుచేసుకొని చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు నరసరావుపేట, గురజాల నియోజకవర్గాలలో చంద్రబాబు పర్యటించనున్నారని ప్రత్తిపాటి వివరించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో తిమ్మాపురం హైవే పక్కన పెట్రోల్‌బంకు వద్దనుండి చంద్రబాబునాయుడు పర్యటన ప్రారంభమై నాదెండ్ల మండలం మీదుగా సాతులూరు గ్రామం వరకూ కొనసాగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. నాదెండ్ల మండల పరిసరాలలో పంటలను చంద్రబాబు పరిశీలిస్తారని అనంతరం నాదెండ్లలో రైతులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తారని ప్రత్తిపాటి వివరించారు. అక్కడనుంచి నరసరావుపేట, గురజాల నియోజకవర్గాలలో చంద్రబాబు పర్యటన కొనసాగుతుందని ప్రత్తిపాటి వివరించారు. అకాల వర్షాలవలన నష్టపోయిన రైతుసోదరులందరూ, మొద్దునిద్రపోతున్న అధికారపార్టీ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ, పార్టీలకతీతంగా చంద్రబాబే స్వయం గా పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఇంటిపై దాడి
## కార్లు ధ్వంసం చేసిన దుండగులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతిమలివాల్ ఇంటిపై సోమవారం కొందరు దుండగులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ ఇంట్లో ఉన్న కార్లను ధ్వంసం చేశారు. ఈ ఘటనను ఓ ట్వీట్ ద్వారా మలివాల్ వెల్లడించారు, ఆ సమయంలో తానుగానీ, తన తల్లిగానీ ఇంట్లో లేమని, ఉండిఉంటే ఏమి జరిగి ఉండేదోనని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇద్దరి కార్లను ధ్వంసం చేశారంటూ..ఆ ఫోటోలను షేర్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఓ నిందితుడిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. ఉత్తర ఢిల్లీలోని సివిల్ లైన్స్ ఏరియాలో స్వాతిమలివాల్ నివాసమున్నది. ఈ ఘటనపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి బాగాలేదన్నారు. బహిరంగంగానే హత్యలు జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ పోలీసులు అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) ఆదేశాలకనుగుణంగా పని చేస్తారన్నది గమనార్హం. ఢిల్లీలో లా అండ్ ఆర్డర్ ఎల్‌జి చేతుల్లోనే ఉంటాయి. స్వాతి ఇంటిపై దాడికి పాల్పడింది ఎవరన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఆమె ఇటీవల చేసిన కామెంట్స్‌పై



కొందరు తీవ్రంగా స్పందించారు. దాంతో, ఆ వర్గాలకు చెందిన వారెవరైనా దాడికి పాల్పడి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీ మిరండా హౌస్ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆమె ఒక ట్వీట్ చేసిన కొన్ని గంటలకే ఈ దాడి ఘటన జరిగింది. ఈ నెల 14న మహిళా కళాశాల ప్రాంగణం మిరండా హౌస్‌లో దివాళీ మేళా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి పురుషులకు అనుమతి లేదు. కాగా, కొందరు యువకులు కళాశాల గోడలు ఎక్కి సెక్సియెస్ట్ నినాదాలు చేశారని, విద్యార్థినులను వేధించారన్న ఆరోపణలొచ్చాయి. దీనిపై ఆగ్రహించిన స్వాతిమలివాల్ ఢిల్లీ పోలీసులతోపాటు యూనివర్సిటీ అధికారులకు నోటీసులు జారీ చేశారు.

విద్యార్థినులకు తగిన భద్రత కల్పించకపోవడాన్ని తప్పు పట్టారు. కొన్నిరోజుల క్రితం రియాల్టీ షో బిగ్‌బాస్ నుంచి బాలీవుడ్ దర్శకుడు సాజిద్‌ఖాన్‌ను తొలగించాలని కోరుతూ స్వాతిమలివాల్ కేంద్రానికి లేఖ రాశారు. దానిపై ఆగ్రహించిన కొందరు తనను రేప్ చేస్తామంటూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు సాజిద్‌ఖాన్‌పై ఆరోపణలున్నాయి.

# పోటీ నుంచి తప్పకున్న
# అంధేరి ఈస్ట్ బిజెపి అభ్యర్థి



**ముంబయి, అక్టోబరు 17:** మహారాష్ట్రలోని అంధేరి తూర్పు నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలో తమ పార్టీపరంగా అభ్యర్థిని పోటీకి నిలపడంలేదని పార్టీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే తెలిపారు. దీనితో ప్రస్తుతం ఉద్ధవ్‌థాకరే వర్గానికిచెందిన శివసేన అభ్యర్థి రుతుజా లత్కే ఎలాంటి పోటీలేకుండా ఎన్నికయ్యేందుకు అవకాశం ఏర్పడింది. మహారాష్ట్రలో సుదీర్ఘకాలంగా అనుసరిస్తున్న సాంప్రదాయాన్ని గౌరవించి ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఎన్‌సిపి, రాజ్‌థాకరే, ఇతర పార్టీలనుంచి కూడా పార్టీల సాంప్రదాయాన్ని గౌరవించాలని, రుతుజా ఏకగ్రీవ ఎన్నికకకు సహకరించాలని విజ్ఞప్తులుచేయడంతో బిజెపిపరంగా అభ్యర్థిని పోటీకి దించడంలేదని చంద్రశేఖర్‌వెల్లడించారు. బిజెపినుంచి నామినేషన్ దాఖలుచేసిన ముర్జిపటేల్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకుంటారని ఆయన స్పష్టంచేసారు. శివసేన ప్రస్తుత ఎమ్మెల్యే రమేష్ లత్కే దుబాయిలో ఆకస్మిక మృతిచెందడంతో ఈనియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఏక్‌నాథ్‌షిండే ఎంవిఎ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత మొట్టమొదటి ఉప ఎన్నికగా జరుగుతోంది. గతంలోజరిగిన ఇలాంటి ఉప ఎన్నికల్లోనే బిజెపి కూడా పోటీచేయలేదని చంద్రశేఖర్ వెల్లడించారు. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన చీఫ్, ఉద్ధవ్‌సోదరుడు రాజ్‌థాకరే, ఎన్‌సిపి చీఫ్‌శరద్‌పవార్‌లు కాషాయం పార్టీకి తమ అభ్యర్థిని ఉపసంహరింపచేయాలని విజ్ఞప్తిచేసారు. దివంగత ఎమ్మెల్యేకు గౌరవ సూచకంగా ఎలాంటి పోటీ లేకుండా రుతుజాను ఎన్నిక చేయాలని కోరారు. బిజెపి మహారాష్ట్ర ఇన్‌ఛార్జి సిటిరవికూడా ఇదే అభిప్రాయం వెల్లడించారు.

అంతకు ముందురోజే మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఉప ఎన్నికలో అభ్యర్థిపోటీ విషయమై పార్టీ హైకమాండ్‌తో సంప్రదింపులు జరుపుతామని, అలాగే ముఖ్యమంత్రితో కూడా చర్చలు జరుపుతామని తెలిపారు. అందుకు అనుగుణంగానే షిండేవర్గం ఎమ్మెల్యే ప్రతాప్ సర్నాయక్ ముఖ్యమంత్రి షిండేను బిజెపితో మాట్లాడి బరిలో ఉన్న అభ్యర్థిని ఉపసంహరింప చేయాలని కోరారు. దీనితో లత్కేసతీమణి ఏకగ్రీవ ఎన్నికకు వీలు కలుగుతుందన్నారు.



# గంగూలీని తొక్కేస్తున్నారు
### మీరు జోక్యం చేసుకోండి
### మోడీకి మమతా బెనర్జీ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రెండో పర్యాయం బిసిసిఐ అధ్యక్షుడిగా కొనసాగాలని భావించిన సౌరవ్ గంగూలీకి బోర్డులో వ్యతిరేకత ప్రతికూలంగా మారిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అటు ఐసిసి చైర్మన్‌గా వెళ్లేందుకు అవసరమైన మద్దతు కూడా గంగూలీకి లభించడం లేదని ప్రచారం జరుగుతోంది. దాంతో గంగూలీ చివరికి తన సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ క్రికెట్ సంఘం కార్యకలాపాలు చూసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. సౌరవ్ గంగూలీ అణచివేతకు గురవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగూలీని అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్‌గా పంపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. 'ఏం తప్పు చేశాడని గంగూలీని తొక్కేస్తున్నారు? ఈ పరిణామాల పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. గంగూలీ పరిస్థితి పట్ల దిగ్భ్రాంతికి కూడా గురయ్యాను. సౌరవ్ ఎంతో ప్రజాదరణ ఉన్న వ్యక్తి. భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించినవాడు. భారత క్రికెట్‌కు ఎంతగానో సేవలందించాడు. అతడు బెంగాల్‌కు మాత్రమే కాదు, భారతదేశానికే గర్వకారణం. ఎందుకు అతడిని ఇంత అమర్యాదకర రీతిలో సాగనంపుతున్నారు? అంటూ మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సౌరవ్ గంగూలీ విషయంలో ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలని, ఐసిసి పదవి కోసం పోటీపడేందుకు గంగూలీకి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బిసిసిఐ అధ్యక్షుడిగా సౌరవ్ గంగూలీ త్వరలోనే పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో మాజీ క్రికెటర్ రోజర్ బిన్నీ బోర్డు పాలనా పగ్గాలు అందుకోనున్నారు.

# భారత్‌లో నాలుగురోజులపాటు ఇంటర్‌పోల్ వార్షిక సమావేశాలు
## తొలిరోజు సర్వప్రతినిధుల సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రాజధానిలోని ప్రగతిమైదాన్‌లోజరిగే 90వ ఇంటర్‌పోల్ సర్వసభ్యసమావేశంలో ప్రధానిమోడీ ప్రసంగించనున్నారు. 25 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ నేరదర్యాప్తుసంస్థ ఇంటర్‌పోల్ తన సర్వసభ్యసమావేశాలను భారత్‌లోనిర్వహిస్తోంది. ఈనెల 18 నుంచి 21వ తేదీవరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. మొత్తం 195 ఇంటర్‌పోల్ సభ్యదేశాలనుంచి ప్రతినిధులు, మంత్రులు, ఆదేశాల పోలీస్‌చీఫ్‌లు, వివిధ దేశాల సెంట్రల్ బ్యూరోలు, సీనియర్‌పోలీస్ అధికారులు పాల్గొంటారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఇంటర్‌పోల్ పనివిధానం మెరుగుపరచుకునేందుకు ఏడాదికి ఒకసారి సమావేశం అవుతుంది. వివిధ అంశాలపై చర్చలు అనంతరం కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. 1997లో భారత్‌లో నిర్వహించిన తర్వాత మళ్లీ ఈనెల్లోనే జరుగుతోంది. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల సందర్భంగానే ఇంటర్‌పోల్ అంతర్జాతీయ సమావేశాలను భారత్‌లోనిర్వహించాలని భారత్‌ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఐక్యరాజ్యసమితిలోకూడా పూర్తిమెజార్టీతో ఆమోదం పొందింది. భారత్‌లోని శాంతిభద్రతల వ్యవస్థను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ సమావేశాలు వేదిక అవుతాయని పిఎంఒ వెల్లడించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఇంటర్‌పోల్ అధ్యక్షుడు అహ్మద్ నాసర్ ఆల్ రైసీ, సెక్రటరీజనరల్ జుర్గెన్‌స్టాక్, సిబిఐ డైరెక్టర్లు కూడా ఈ సమావేశాల్లో పాల్గొంటారు. ప్రధానిమోడీ తొలిరోజు సమావేశాలను ప్రారంభిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముగింపు సమావేశాల్లో 21వ తేదీ పాల్గొంటారు. జనరల్ అసెంబ్లీ అనేది ఇంటర్‌పోల్‌కు సుప్రీం పాలకమండలి మొత్తం 195 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. సాలీనా సమావేశాలు నిర్వహిస్తుంది. ప్రతిదేశంనుంచి ఒకరు లేదా కొందరుప్రతినిధులు పాల్గొంటారు. వీరంతా మంత్రులు, పోలీస్ చీఫ్‌లు, ఇంటర్‌పోల్ నేషనల్ సెంట్రల్ బ్యూరోల చీఫ్‌లు, ఇతర సీనియర్ మంత్రిత్వశాఖల అధికారులు మాత్రమే పాల్గొంటారు.



# ప్రపంచదేశాల్లో 63 కోట్లకుపైబడిన వైరస్ కేసులు
## 65.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 17:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 63కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 65.71 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. మరో 38,611 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.15 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.64 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటేవారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7777మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.25 కోట్లకుపైగా నమోగయ్యాయి. మరో 31.84 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.18కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు.మరో 9520 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.59 కోట్లకుపైగా నమోదుకాగా 44.99 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు.

# కోతుల పేరిట 32 ఎకరాల భూమి

**ముంబై, అక్టోబరు 17:** ఎక్కడైనా మనుషుల పేరిట, వివిధ సంస్థల పేరుమీద, ఆలయాల పేరుమీద భూములు రిజిస్ట్రేషన్ అయి ఉండడం ఎవరైనా చూసి ఉంటారు. కానీ జంతువుల పేరు మీద భూముల రిజిస్ట్రేషన్ ఎక్కడా ఎవరూ చూసి ఉండరు. కానీ ఇది నిజం. మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలోని ఓగ్రామంలో మనుషుల పేరు మీద కాకుండా కోతుల పేరు మీద 32 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ అయి ఉంది. ఉస్మానాబాద్‌లోని ఉప్లా గ్రామంలో కోతుల పేరుమీద భూమి రిజిస్ట్రేషన్ అయి ఉండడం మనకు ఆశ్చర్యంగా అనిపించినా, ఆ గ్రామస్తులలో మాత్రం ఎటువంటి ఆశ్చర్యం లేదు. అయితే ఈ భూమిని ఎవరు కోతుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేశాం తమకు తెలియదని, అది ఎప్పుడు జరిగిందో కూడా తెలియదని గ్రామ సర్పంచ్ బప్పా పడ్వాల్ తెలిపారు. అంతేకాకుండా తమ గ్రామంలోని ప్రజలకు కోతులపైన ఎనలేని అభిమానం ఉంటుందని, కోతులు ఎవరైనా ఇంటి గుమ్మం ముందుకు వస్తే వాటికి ఆహారం పెట్టకుండా పంపించరు అని చెబుతున్నారు. గతంలో పెళ్లిళ్లలో ప్రతి వేడుకలలోనూ కోతులకు సరైన ప్రాధాన్యత ఇచ్చేవారమని వివరించారు. ఇళ్లల్లో శుభకార్యం జరిగితే ముందు కోతులకు బహుమానాలు ఇచ్చేవారని ఆయన పేర్కొన్నారు. గతంలో తమ గ్రామంలో పెద్ద సంఖ్యంలో కోతులు ఉండేవని పేర్కొన్న గ్రామ సర్పంచ్, ప్రస్తుతం కోతుల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని వెల్లడించారు. ప్రస్తుతం గ్రామంలో 100 వరకు కోతులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇక కోతుల పేరుతో ఉన్న 32 ఎకరాల భూమిలో గతంలో ఫారెస్ట్ అధికారులు పెద్ద మొత్తంలో మొక్కలు నాటారని చెప్పారు. కోతుల పేరుతో భూములు ఉండడమే విశేషమైతే, సంవత్సరాలుగా ఆ భూములను ఎవరూ కబ్జా చేయకపోవడం మరింత ఆసక్తిని కలిగించే అంశం. మనుషుల పేరు మీద రిజిస్టర్ అయిన భూములనే కబ్జాలు చేస్తున్న ఈ రోజుల్లో, కోతుల పేరుతో ఉన్న భూమిని కబ్జా చేయకపోవడం ఒకింత ఆసక్తికరమైన అంశం.



### రాళ్లతో కొట్టి చంపుతారన్న అవమానంతో..
# అఫ్ఘాన్ మహిళ ఆత్మహత్య

**కాబూల్, అక్టోబరు17:** తాలిబన్ల చేతిలో అవమానకర మరణం ఇష్టంలేక ఓ మహిళ ముందుగానే ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అఫ్ఘానిస్థాన్‌లో జరిగింది. ఈ కథనాన్ని స్థానిక మీడియా ఖామా ప్రెస్ బహిర్గతం చేసింది. పెళ్లైన ఓ వ్యక్తిని ఇష్టపడిన మహిళ అతడితో కలిసి వెళ్లిపోయింది. ఆ తర్వాత ఆ జంట తాలిబన్ల చేతికి చిక్కింది. అతణ్ని ఈ నెల 13న తాలిబన్లు ఉరితీసి చంపారు. ఆ తర్వాత ఆమెను రాళ్లతో కొట్టి చంపాలని తీర్మానించారు. దాంతో, ఆమె వారి చేతిలో అవమానకరంగా చనిపోవడానికి ఇష్టంలేక చున్నీతో ఉరేసుకొని చనిపోయింది. ఈ ఘటన ఘోరీ రాష్ట్రంలో జరిగింది. ఆ రాష్ట్ర పోలీస్ చీఫ్ అబ్దుల్ రహ్మాన్ దీనిపై వివరణ ఇచ్చారు. మహిళలకు జైళ్ల కొరత ఉన్నందున బహిరంగంగా రాళ్లతో కొట్టి చంపాలని తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఘోరీ రాష్ట్రంలోని మహిళలు ఇండ్లు వదిలి పారిపోతున్న ఘటనలు ఎక్కువయ్యాయి. చిన్న పొరపాట్లకే తాలిబన్లు వారికి పెద్ద శిక్షలు విధించడమే అందుకు కారణమని భావిస్తున్నారు. విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లోనూ మహిళలపై తాలిబన్లు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత మీడియా రంగంలో 80 శాతంమంది మహిళలు ఉద్యోగాలు మానేశారు. వైద్య, సామాజిక సేవా రంగాల్లోనూ మహిళలను ఉద్యోగాల నుంచి తొలగించారు. తాలిబన్ల అనుమతి లేకుండా మహిళలు ట్యాక్సీల్లో వెళ్లడంపైనా నిషేధం ఉంది.

# సింగిల్ బ్రాండ్ భారత్‌తో అన్ని సబ్సిడీ ఎరువులు: మోడీ కొత్త స్కీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** కేంద్రం ప్రధాన మంత్రి భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన కొంద్ 'వన్ నేషనల్ వన్ ఫెర్టిలైజర్' అనే కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద అన్ని సబ్సిడీ ఎరువులను ఒకే బ్రాండ్ కింద మార్కెట్ చేయడం తప్పనిసరి చేశారు. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిఎం కిసాన్ సమ్మేళన్ 2022 సందర్భంగా జరుగుతున్న రెండు రోజుల కార్యక్రమంలో సింగిల్ బ్రాండ్ భారత్ పేరుతో ఈ కొత్త పథకాన్ని ప్రారంభించారు. సబ్సిడీ ఎరువుల అక్రమ మార్గంలో తరలింపుకు చెక్‌పెట్టేలా ఈ పథకాన్ని తీసుకువచ్చారు. ఈ పథకం కింద యూరియా, డి అమ్మోనియా ఫాస్పేట్ (డిఏపి), మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (ఎంఒపి), ఎన్‌పికె వంటివి ఒకే బ్రాంక్ కింద విక్రయాలు జరుగుతాయి. అంతేకాకుండా సుమారు 600 పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను (పిఎంకెఎస్‌కె) కూడా ప్రారంభించారు. ఇవి రైతులకు వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల ఉత్పత్తులు అందించడమే కాకుండా బహుళ సేవలను అందించే ఒక షాపుగా పనిచేస్తుంది. దేశంలో దాదాపు 3.5 లక్షలకుపైగా ఉన్న రిటైల్ దుకాణాలను పిఎంకెఎస్‌కెగా మార్చాలని కేంద్రం భావిస్తోంది. ఈ కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వంటివి అందించడమే కాకుండా, మట్టి, విత్తనాలు, ఎరువులకు సంబంధించిన పరీక్ష సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా అందిస్తుంది. మోడీ ఈ రెండు రోజుల కిసాన్ సమ్మేళన్ కార్యక్రమంలో "ఇండియన్ ఎడ్జ్" అనే ఈ మ్యాగజైన్ కూడా ప్రారంభించారు. దీనిలో దేశీయ, అంతర్జాతీయ ఎరువుల సమాచారం, ఇటీవల ఉన్న ధరలు అభివృద్ధి, వినియోగాలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం అందిస్తుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా తదితరులు పాల్గొన్నారు. లక్షలకుపైగా ఉన్న రిటైల్ దుకాణాలను పిఎంకెఎస్‌కెగా మార్చాలని కేంద్రం భావిస్తోంది. ఈ కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వంటివి అందించడమే కాకుండా, మట్టి, విత్తనాలు, ఎరువులకు సంబంధించిన పరీక్ష సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా అందిస్తుంది.

మోడీ ఈ రెండు రోజుల కిసాన్ సమ్మేళన్ కార్యక్రమంలో "ఇండియన్ ఎడ్జ్" అనే ఈ మ్యాగజైన్ కూడా ప్రారంభించారు. దీనిలో దేశీయ, అంతర్జాతీయ ఎరువుల సమాచారం, ఇటీవల ఉన్న ధరలు అభివృద్ధి, వినియోగాలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం అందిస్తుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా తదితరులు పాల్గొన్నారు.



# అన్నాడిఎంకె ఫౌండేషన్‌డే
# ఒపిఎస్,ఇపిఎస్ వర్గాల పోటాపోటీ


**చెన్నై, అక్టోబరు 17:** అన్నా డిఎంకె 51వ వ్యవస్థాపక దినోత్సవంరోజున పార్టీ వైరివర్గాలు వేరువేరుగా వేడుకలునిర్వహించాయి. తాత్కాలి ప్రధాన కార్యదర్శి మాజీ సిఎం ఎడప్పాడి పళనిసామి, మాజీ కోఆర్డినేటర్ ఒ పన్నీర్‌సెల్వం వర్గాలమధ్య పోటాపోటీ వేడుకలునిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పళనిసామి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పన్నీర్‌సెల్వం పార్టీ వ్యవస్థాపకుడు ఎంజి రామచంద్రన్ స్మారకవనంలోకి వెళ్లి అక్కడ నివాళులర్పించారు. ఆర్కాట్ వీధిలోని స్మారకవనంవద్ద ఆయన పతాకావిష్కరణచేసారు. సరిగ్గా ఏడాదిక్రితం ఇక్కడే ఆనాటి పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వికెశశికళ ఎంజిఆర్ స్మారక ఇంటివద్దనే గోల్డెన్‌జూబ్లి వేడుకలునిర్వహించాలని నిర్ణయించారు. పన్నీర్‌సెల్వం ఇందుకు వీలుకాదని ధ్వజమెత్తారు. మిఠాయిలు పంచిన పళనిసామి ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్దిదారులకు ధోతీలు, చీరెలను పంపిణీచేసారు. కెపి మునుస్వామి, నాథన్ ఆర్ విశ్వనాథన్, డిజయకుమార్, ఇతర మాజీ మంత్రులందరూ పాల్గొన్నారు. పన్నీర్‌సెల్వంవైపు ఆయన సహచరులు ఆర్ వైతిలింగమ్, జెసిడి ప్రభాకర్ తదితరులు వచ్చారు. ఎంజిఆర్, జయలలిత హయాంలో పార్టీకి ఇపనిచేసిన వారంతా కలిసిరావాలని పార్టీకోసం పనిచేయాలని పన్నీర్‌సెల్వం పిలుపునిచ్చారు. అసెంబ్లీ బిఎసికి హాజరైన తర్వాత మాజీ కోఆర్డినేటర్ సెల్వం మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బైలాలను సవరించడం ప్రమాదకరమైన చర్య అని అన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలను కూడా పార్టీకోసం గుర్తించిన పరిస్థితి ఉండేదని, ఇపుడు కొత్త నియమనిబంధనలు కేవలం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికోసం పుట్టించారని ఆరోపించారు. జులై 11వ తేదీ పార్టీ సర్వసభ్య మండలి సమావేశంలోనే ఈనిర్ణయాలు జరిగాయని ఆయన అన్నారు. అదేరోజు పన్నీర్‌సెల్వంను పార్టీనుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే.

# ఉత్తర-దక్షిణ కొరియాల మధ్య మళ్లీ యుద్ధ వాతావరణం

**ప్యాంగ్యాంగ్, అక్టోబరు 17:** ఎప్పుడూ ఉప్పు-నిప్పులా ఉండే శత్రు దేశాలు ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇరుపక్షాల సైనిక కార్యకలాపాలు రెండు దేశాల మధ్య వాతావరణాన్ని వేడెక్కించాయి. ఉత్తర కొరియా అణ్వాయుధాలు, క్షిపణులను పరీక్షించాలని చూస్తుండగా, దానికి దక్షిణ కొరియా దీటుగా స్పందించేందుకు సంసిద్ధం అవుతోంది. తమ ఆయుధ సామర్థ్యాన్ని పరీక్షించుకుంటోంది. ఈ క్రమంలో తమ వార్షిక హోగుల్ మిలటరీ డ్రిల్‌ను దక్షిణ కొరియా దళాలు సోమవారం ప్రారంభించాయి. అమెరికా, జపాన్ ఉమ్మడి మిలటరీ డ్రిల్స్ ఈ శనివారం ముగియనున్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ఈ యేడాది వేగంగా ఆయుధ పరీక్షలను నిర్వహిస్తోంది. భారీ ఆయుధాలతో కూడిన అంతర్-కొరియా సరిహద్దు సమీపంలో స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. దాంతో దక్షిణ కొరియా కూడా ఆయుధ పరీక్షలకు దిగింది. అమెరికాతో కలిసి దాయాది దేశం ఉమ్మడి సైనిక కార్యకలాపాలపై ఉత్తర కొరియా కోపంగా ప్రతిస్పందించింది. ఇది తమను రెచ్చగొట్టడం, ప్రతిఘటనలను పురిగొల్పడం అని పేర్కొంది. దక్షిణ కొరియా ప్రభుత్వం మాత్రం ఇది తాము నిర్వహించే రక్షణ కార్యక్రమాలు అని చెబుతోంది. గత వారం ఉత్తర కొరియా క్షిపణిని ప్రయోగించడం, దాదాపు 500 రౌండ్ల ఫిరంగులను కాల్చడంతో పాటు సముద్ర సరిహద్దు సమీపంలో అనేక యుద్ధ విమానాలను ఎగురవేయడంతో ఉద్రిక త్తలు చెలరేగాయి. ఈ చర్యను దక్షిణ కొరియా ఖండించింది. సరిహద్దు ప్రాంతంలో శత్రు చర్యలను నిషేధించే ఒప్పందాన్ని ఉల్లంఘించి నట్లు అభివర్ణించింది.

# పన్నుకోత నిర్ణయాలను రద్దుచేసిన బ్రిటన్ ఆర్థికమంత్రి
### పార్లమెంటులో సుదీర్ఘ ప్రకటన చేసేందుకు కసరత్తులు

**లండన్, అక్టోబరు 17:** బ్రిటన్ ఆర్థికమంత్రి జెరెమీ హంట్ ఎన్నికలకుముందు ప్రకటించిన పన్నులకోత నిర్ణయాలను పూర్తిగా వెనక్కి తీసుకున్నారు. రెండువారాలక్రితం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఆదాయపు పన్నులో



కోత విధిస్తామని హామీలిచ్చినసంగతి తెలిసిందే. ఈ నిర్ణయం ఆర్థిక మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. మొత్తం అన్ని పన్నులకోతలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ వ్యయంలోకూడా కోతపెడుతున్నట్లు ప్రకటించారు. ఆదాయపు పన్నులో వ్యూహాత్మకంగా ఒక పర్సంటేజిపాయింట్‌కోతను వచ్చే ఏడాదినుంచి అమలుచేయాలని భావించామని, ఇకపై ఆ నిర్ణయం అమలుకాబోదన్నారు. అలాగే ఇంధన ధరలపై పరిమితులు విధించారు. దీనివల్ల గృహావసరాల వినియోగదారులు వారి బిల్లులను చెల్లించుకోగలుగుతారు. మరోసారి వచ్చే ఏప్రిల్‌లో సమీక్షచేస్తామని కూడా ప్రకటించారు. కొత్త ఆర్థికమంత్రిగా క్వాసి క్వార్టెంగ్‌ను తొలగించిన తర్వాత ప్రధాని లిజ్‌ట్రస్ హంట్‌ను ఆర్థిక మంత్రిగా నియమించారు. అంతకు ముందున్న క్వార్టెంగ్ కనీసం ఆరువారాలుకూడా పట్టుమని ఆర్థికశాఖలో లేరు. ఎన్నికల్లో 45 బిలియన్ పౌండ్లు అంటే 50 బిలియన్ డాలర్ల పన్నులకోతను తీసుకువచ్చే హామీలు గుప్పించారు. ఎన్నికలయిన తర్వాత అధికారంలోకి వచ్చినవెంటనే నిర్ణయాలపై సమీక్షచేయడంతో ఆర్థిక మార్కెట్లకు విఘాతం కలిగింది. దీనితో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అత్యవసర చర్యలు చేపట్టాల్సి వచ్చింది. భారీ ఆదాయవనరులున్న వారికి కూడా ఆదాయపు పన్నుల్లో తగ్గింపులపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

పౌండ్ మారకం విలువలు రికార్డుస్థాయికి పడిపోయాయి. దీనివల్ల ప్రభుత్వ రుణపరపతి కూడా పెరిగిపోయింది. ప్రభుత్వ బాండ్లను కొనుగోలుచేయడంద్వారా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ కొంతమేర ఆర్థికసంక్షోభాన్ని కట్టడిచేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్ ఆండ్రూ బెయిలీ, ప్రధాని లిజ్‌ట్రస్‌లతో సుదీర్ఘచర్చలు కూడా జరిపారు. పార్లమెంటులో ఇందుకు సంబంధించి ఆర్థికమంత్రి ప్రకటన కూడా చేయనున్నారు. బ్రిటన్ కరెన్సీ పౌండ్ ఈ పన్నులకోత రద్దునిర్ణయాలతో 0.5శాతం పెరి గింది. లండన్‌లో ఒక పౌండ్‌కు 1.1229 డాల ర్లుగా చెలామణి అయింది. పదేళ్ల ప్రభుత్వ బాండ్లపై రుణపరపతి వ్యయాలు 4.060శాతంగా ఉన్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2056, మృతులు 6
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,30,888

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2675 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,23,997కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,68,557 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,857కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,27,699కి చేరగా, 79,76,507మంది వరకు కోలుకున్నారు. 1,48,372మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,17,127కి చేరింది. అందులో 67,40,959మంది కోలుకున్నారు. 71,310మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,66,813కి చేరింది.




# రాష్ట్రానికి ఒకటే రాజధాని ఉండాలి .. అది అమరావతే

## రైతుల పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా పరిటాల శ్రీరామ్

**అనంతపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలి.. అది అమరావతే కావాలని టీడీపీ అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్రకు తన సంఘీభావం తెలిపారు. సోమవారం 36వ రోజుపాదయాత్రలో పాల్గొనేందుకు ఆయన రాజమహేంద్రవరం వెళ్లారు. వంగవీటి రాధా, బిఆర్ నాయుడు తదితర ప్రముఖ నాయకులతో కలిసి ఆయన కొవ్వూరు నుంచి రాజమండ్రి వరకు గోదావరి వంతెనపై 7 కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొన్నారు. పరిటాల శ్రీరామ్ పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన రైతులను కలిసి పాదయాత్ర జరుగుతున్న తీరు తెలుసుకున్నారు. రాజధాని ప్రాంత రైతులు శ్రీరామ్‌కు కలిసేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. అభివృద్ధి వికేంద్రీకరణ ఎవరూ కాదనడం లేదని అయితే 3 రాజధానుల వలన ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.

అసలు గ్రామ సచివాలయాలు ఉండగా, రాజధానిలో ఉండే సచివాలయం ఎందుకని ప్రశ్నించే నాయకులు వైసీపీలో ఉన్నారని, దీనిని బట్టి అవగాహణ రాహిత్యం ఎంతో తెలుస్తోందన్నారు. ఈ మూడేళ్లలో ఏ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని రైతులకు మా మద్దతు ఎప్పటికీ ఉంటుందని, వారి ఉద్యమానికి అవసరమైన సాయం అందిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# వ్యవసాయాన్ని పండుగ చేశాం

## - స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యవసాయం పండుగలా మారిందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కుందుర్పి మండలానికి చెందిన బెస్తర పల్లి వరసగా నాలుగో ఏడాది అందిస్తున్న రైతు భరోసా రెండవ విడత నగదు బదిలీ కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, డిసిసిబి చైర్‌పర్సన్ లిఃత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోమంత్రి మాట్లాడుతూ.. మనసున్న నాయకుడి పరిపాలనలో కరువు జిల్లా అయిన అనంతపై దేవుడు కరుణ చూపి వర్షాలు కురిసేలా చేస్తున్నారన్నారు. ఇరవై ఐదేళ్ల కాలంలో ఎప్పుడూ చూడని నీళ్లు జిల్లాలో చూస్తున్నామన్నారు. 207 మంది ఆర్ఎఫ్ఆర్ పట్టా రైతులను కలుపుకుని మొత్తం 2,83,063 మంది రైతులకు సంబంధించి రూ.113.23 కోట్ల చెక్కును సమావేశంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రం ప్రారంభం: బెస్తరపల్లి గ్రామంలో రూ.21.80 లక్షలు వ్యయంతో నూతనంగానిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి,


చెక్కు అందజేస్తున్న మంత్రి, కలెక్టర్ తదితరులు

కలెక్టర్‌ప్రారంభించారు. ఓ లబ్ధిదారురాలుకి యూరియా పంపిణీ చేసి లాంఛనంగా ఆర్‌బికె కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రం వద్దే రైతులకు వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగులమందులు, విత్తన కొనుగోలు వంటి సేవలన్ని అందిస్తున్నామన్నారు. ప్రతి రైతు ఈ క్రాప్, ఈకెవైసి తప్పనిసరిగా పూర్తి చేసు కోవాలన్నారు. క్రితం సారి ఒక్క అనంతపురం జిల్లాకే పంట నష్ట పరిహారంగా ప్రభుత్వం రూ.600 కోట్లు చెల్లించిందని, ఏ ఒక్క రైతు ఈ క్రాప్, ఈకెవైసి చేయించుకోని కారణంగా పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడి పొందని పరిస్థితి రాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు చైర్‌పర్సన్ లిఃత, వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, జడ్పిటిసి నాగయ్యస్వామి, ఎంపిపి కమల నాగరాజు, సర్పంచు మమత, ఎంపిటిసి కవిత, ఎంపిడిఓ నారాయణస్వామి పాల్గొన్నారు.



# చేగు విద్యాలయ వ్యవస్థాపకుల జన్మదిన వేడుకలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ఉత్తమ క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వేలాదిమంది బాలలకు ఉజ్వల భవిష్యత్తుకు కారకులైన దివంగత చేగు వెంకటకృష్ణారావు 105వ జన్మదినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యాలయంలో వెంకటకృష్ణారావు విగ్రహానికి ఆయన సతీమణి లక్ష్మీకుమారి, విద్యాలయ పాలకవర్గ ప్రతినిధులు, ప్రిన్సిపాల్ పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నేతృత్వంలో కొనసాగుతున్న అన్నక్యాంటీన్‌లో పేదలకు 91వ రోజున వితరణతో భోజనాలు పంపిణీచేశారు. ఈకార్యక్రమాల్లో స్థానిక ప్రముఖులు శ్రీరాం రామ్మూర్తి, శ్రీరాం సాయిప్రసాదు, శ్రీరాం ధనుంజయ, మేకా వెంకటేశ్వర్లు, కంభంపాటి మోహన్, బండారు కిరణ్, పెద్దవరపు వేణు, పెనుగొండ రాజీవ్ తదితరులు భోజనాలు వడ్డించారు. వెంకటకృష్ణారాజు జన్మదినోత్సవంలో విద్యాలయ వ్యవస్థాపక ప్రతినిధులు తాడేపల్లి సోమేశ్వరరావు, కొత్తమాసు మల్లిఖార్జునరావు, ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు, పి రాజీవ్ కూడా పాల్గొన్నారు.

# బహుజనులు ఇకనైనా మేలుకోవాలి

## బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు కొదమల ప్రభుదాసు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు ఈప్రభుత్వాలు ఎంత అన్యాయం చేస్తున్నాయో గమనించి ఇప్పటికైనా బహుజనులు మేలుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు కొదమల ప్రభుదాసు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం ముఖ్యనాయకులతో సమావేశమైన ప్రభుదాసు అణగారిన వర్గాలకు ఎప్పుడు రాజ్యాధికారం దక్కుతుందో అప్పుడే సామాజిక న్యాయం కలుగుతుందన్నారు. విశాఖలో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పర్యటనకు అంతరాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కుట్రలకు పాల్పడిందని ఆరోపించారు. కాగా కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు షేక్ బాషా, బండారు రమణ, కొదమల హెప్సిబా, చింతల రమణ తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో లోపించిన పారిశుధ్య నిర్వహణ కారణంగా విషజ్వరాలు ప్రబలుతూ ప్రజలు ఆందోళన చెందుతున్నారని విచారం వ్యక్తంచేశారు. పట్టణంలోని 10, 15 వార్డుల్లో పర్యటించిన బిజెపి ప్రతినిధులు పారిశుధ్యం నిర్వహణ లోపభూయిష్టంగా ఉన్నదని పేర్కొంటూ మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి వినతిపత్రం సమర్పించారు.

# తండ్రి లేని విద్యార్థిని సిఏ చదువుకు వితరణ

**జగ్గయ్యపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మానవత్వాన్ని ప్రదర్శిస్తూ ఒక పేద విద్యార్థిని ఉన్నత విద్యకోసం కరోనాతో కన్నతండ్రిని


విద్యార్థిని వినోత్సకి ఆర్థికసాయాన్ని కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో అందజేస్తున్న టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ.

కోల్పోయిన సిఏ విద్యార్థినికి చేయూతనందించేందుకు టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ముందుకు వచ్చారు. పసుల శ్రీనివాసరావు-శైలజల కుమార్తె విజయవాడలో సిఏ ద్వితీయ సంవత్సర విద్యను అభ్యసిస్తున్నారు. ఏడాదిన్నర క్రితం శ్రీనివాసరావు కరోనాతో పోరాడి కన్నుమూశారు. విద్యార్థిని చదువుకు తాను ఆర్థిక సాయం అందిస్తానంటూ బొల్లా రామకృష్ణ స్పందించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కాకతీయ సేవా సమితి కార్యాలయంలో సేవా సమితి సభ్యుల సమక్షంలో విద్యార్థినికి రామకృష్ణ రూ.20 వేల ఆర్థియసాయం అందించారు. కార్యక్రమంలో సేవాసమితి నాయకులు నెట్టెం శివరామ్, కళ్యాణం కోటేశ్వర రావు, యలమంచిలి రాఘవ, మద్దుకూరి రాంబాబు, గట్టిడి దుర్గాప్రసాదు, చెరుకూరి రమేష్, పర్వతనేని రత్నకుమార్, యార్లగడ్డ వెంకట్రావు, కనపర్తి వెంకటేశ్వరరావు, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, తుమ్మల వెంకయ్య, ముక్కపాటి జానకిరామయ్య, ఇందుగపల్లి హరినరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న వైసిపి ప్రభుత్వం: వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని, నిజాయితీతో కూడిన పరిపాలన చేతకాక అక్రమ కేసులతో ప్రతిపక్షాలను ఇబ్బందులపాల్జేయాలని తాపత్రయ పడుతుందని టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖలో జనసేన నాయకులు, కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేస్తూ పరిపాలన చేయటం సిగ్గుచేటన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అత్యాచార చట్ట పరిధిలో నమోదైన కేసులు తక్షణ పరిష్కారం

**విజయవాడ, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ కేసుల్లో బాధిత కుటుంబాలకు సతర్వ న్యాయం జరగాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు, సూచనలపై తీసుకోవాలి స్న చర్యలపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఈ అంశంపై స్పష్టమైన విధి, విధానాలతో కార్యచరణకు దిగాలన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై. వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ఎస్సీ,ఎస్టీలపై దాడులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టంపై ప్రజలందరికి, కీలకంగా దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాలకు విస్తృత ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వారికి రాజా ్యంగం కల్పించిన హక్కులను అడ్డుకునేందుకు యత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేసేందుకు పూర్తి స్థాయి నిఘాను ఏర్పాటు చేసింది. ఎస్టీ.,ఎస్సీ అత్యాచార చట్టాల పరిధిలో ఏ కేసు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర యలకు తీసుకోవాలని నిర్ణయించారు. ఎస్టీ,ఎస్సీ వర్గాలకు చెందిన బాలికలపై లైంగిక వేధింపులు, దాడులు, అత్యాచార ఘటనల్లో దోషులను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఈ కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అన్ని సందర్భాల్లో అండగా నిలిచేందుకు వీలుగా అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదన్నారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై. సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అతా ్యచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్. మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు. ఎస్సీ.ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు, ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో సాధిస్తు న్న ఫలితాలపై సీఎం జగన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నత పోలీసు అధికారులకు కీలకమార్గ దర్శకాలు జారీ చేసారు. ఎస్టీ,ఎస్సీ వర్గాలకు సంబంధించి వచ్చిన అత్యాచార ఘటనలు, ఇతరంశాలపై ఫిర్యాదులపై అధికారులు స ్పందించాలని ఈ సందర్భంగా సీఎం జగన్ స్పష్టం చేసారు. ఈ కేసుల్లో ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఫిర్యాదుదారుల పట్ల పోలీసు స్టేషన్‌లో మానవతాదృక్పథంతో వ్యవహరించాలన్నారు. పిర్యాదు స్వీకరణ స్థాయిలో తమకు పోలీసు అండగా నిలవడం లేదనే అభిప్రాయం రాకూడదన్నారు. తమ హక్కుల రక్షణకు పోలీసులు, ఇతర యంత్రాంగం అండగా నిలుస్తాయనే నమ్మకం ఎస్సీ,ఎస్టీ వర్గాల ఫిర్యాదుదారులకు కలగాలన్నారు. తద్వారా ప్రభుత్వం తమ సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యల పట్ల విశ్వసనీయత కలగాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా ,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాదితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఆ ఉద్దేశంతో హోంమంత్రి మంత్రి పదవిని మళ్ళీ ఏస్సీ మహిళ తానేటి వనితకు ఇచ్చామన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే, వారికి కంపర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణాభివృద్ధి, పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సరేష్‌ను నియమించామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ ఎస్టీ అతా ్యచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. ఎస్సీ,ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామనా ్నరు. ఇప్పటికి విపక్షం బుద్ధి మారలేదన్నారు, ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఓపీ పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్ర క్రియను అనుసరిస్తున్నారా, లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు. లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్ళాలనా ్నరు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారుఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్ట పరిహారం ఇస్తున్న ఎకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు. ఆరేళ్ళ డేటాను చూస్తే 2021లో ఎస్సీ,ఎస్టీల హత్య కేసుల్లో కేసుల్లో భారీ తగ్గుదల కన్పించిందన్నారు. అత్యాచార కేసుల్లో(376ఐపిసి) 17శాతం తగ్గుదల కన్పించిందన్నారు. ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ,ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు. గతంలో ఈ కేసుల దర్యాప్తుకు 178 నుంచి 264 రోజులు పట్టేదన్నారు. అయితే గత ఏడాది ఈ కేసులను 50 రోజుల్లో పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఆయా కేసుల్లో చార్జ్ షీటు నమోదులో 55శాతం కుడాలేని పరిస్థితులున్నాయన్నారు.౹. ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.



చట్టం అత్యంత కఠినంగా అమలు

- ఎస్సీఎస్టీ అత్యాచారం, హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం

ఈ కేసులో బాధితులకు రూ.10లక్షల వరకు నష్ట పరిహారం

# 19న నెక్కల్లుకు గవర్నర్ రాక

## బ్రహ్మకుమారీస్ యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్ ప్రారంభం

**తుళ్లూరు (గుంటూరుజిల్లా), అక్టోబర్17, ప్రభాతవార్త:** తుళ్లూరు మండల పరిధిలోని నెక్కల్లులో బ్రహ్మకుమారీస్ యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్‌ను ప్రారంభించడానికి ఏపీ గవర్నర్ హరిచందన్ బిశ్వభూషన్ రానున్నారని బ్రహ్మ కుమారీస్ ప్రతినిధి భారతి తెలిపారు. సోమవారం నెక్కల్లులోని బ్రహ్మకుమారీస్ యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఇక్కడ నేర్పించే రాజయోగ మెడిటేషన్ ద్వారా మనఃశాంతి పొందవచ్చన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అన్ని వర్గాల వారు రాజయోగ మెడిటేషన్ చేయవచ్చన్నారు. బుధవారం జరగనున్న బ్రహ్మకుమారీస్ యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి 2000 మంది హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు పద్మజ, జయ, రాధ, కాశీ రత్నం తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు భరోసా

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేకుండా వారి



వైద్యానికి అవసరమైన ఆర్థికసాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక వేలమందికి వైద్యసేవలు అందుతున్నాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గుండబోయినపాలెం గ్రామానికి చెందిన బుడ్డి గోపీకృష్ణకు వైద్యం అందిందేందుకు మంజూరైన రూ.4 లక్షల చెక్కును సోమవారం ఉదయభాను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో కూడా మార్పులు తెచ్చి మరికొన్ని రుగ్మతలకు కూడా చికిత్స పొందే వీలుకల్పించారని, ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పేర్కొన్నారు.

# కార్తీక మాసోత్సవాల్లో భవానీదీక్షలు

# 25న గ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 17, ప్రభాత:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఈ నెల 23 ఉదయం 6 గంటలకు ధన త్రయోదశి సందర్భముగా రుద్రహోమ యాగశాలలో మహాలక్ష్మి యాగం, 24న దీపావళి సందర్భంగా ఆలయంలో ధనలక్ష్మి పూజ, తదుపరి సాయంత్రం 7 గంటలకు కవాట బంధనం, 25న అమావాస్య రోజున కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా ఉదయం 11 గంటలకు అమ్మవారి ఆలయం మరియు ఉపాలయాలు కవాట బంధనము. తిరిగి 26న స్నపనాభిషేకములు అనంతరం అర్చన, మహా నివేదన, హారతి అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు దర్శనం, తదుపరి ఈ నెల 26 నుండి వచ్చే నెల 23 వరకు కార్తీక మాస ఉత్సవాలు సందర్భముగా ఆకాశదీపం, సహస్ర లింగార్చనతో మొదలైన ఉత్సవాలు ఈ నెల 27న అమ్మవారికి గాజుల అలంకారం, 29న నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఉదయం 4 గంటలకు అభిషేకము, నవంబర్ నెల 4న ప్రారంభమై 8న ఉదయం 8 గంటల వరకు శ్రీ భవానీ దీక్ష మాలధారణలు కొనసాగనున్నాయి. నవంబర్ నెల 7న కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవము, శివాలయ మార్గములో ఉచిత ప్రసాదము ప్రదేశము ఎదురుగా జ్వాలాతోరణం. నవంబర్ 8న చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయము మరియు ఉపాలయాలు కవాట బంధనము, స్నపనాభిషేకం అనంతరం తిరిగి 9న భక్తులకు దర్శనం, నవంబర్ 22న మాస శివరాత్రి సందర్భంగా 500 మందికి మహామండపం 7వ అంతస్తు రాజగోపురం ఎదురుగా అన్నప్రసాద వితరణ, నవంబర్ 24 నుండి 28 వరకు శ్రీ భవానీ అర్ధమండల దీక్షాదారణలు, డిసెంబర్ 7న కలశజ్యోతి ఉత్సవాలు - సత్యనారాయణపురం, శివరామ నామక్షేత్రము (రామకోటి) నుండి సాయంత్రం 6.30 లకు బయలుదేరి నగరోత్సవంగా అమ్మవారి ఆలయమునకు చేరుకొనుట, డిసెంబర్ 15 ఉదయం 6.30 నుండి భవానీ దీక్షా విరమణలు ప్రారంభమై డిసెంబర్ 19న అగ్నిప్రతిష్టాపన, శత చండీయాగం, గిరి ప్రదక్షిణలు, ఉదయం 10 గంటలకు పూర్ణాహుతితో భవానీ దీక్షల విరమణలు సంపూర్ణమవుతాయి. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీకమాసమును పురస్కరించుకొని ఈ నెల 26 నుండి నవంబర్ 23 వరకు శ్రీ అమ్మవారి ప్రధానాలయము, శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వారి ఆలయములలో ఆకాశ దీపము ఏర్పాటు, శ్రీ మల్లేశ్వర స్వామి వారి బాలాలయంలో బిల్వార్చనలు, ఉదయం 9 నుండి 12 వరకు సహస్ర లింగార్చనలు, పారాయణలు, అభిషేకములు మరియు 29న శనివారం నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయంలో ఉదయం 4 గంటలకు అభిషేకం, నవంబర్ 7న సోమవారం కార్తీక పౌర్ణమి "కోటి దీపోత్సవం" సాయంత్రం 7 గంటలకు శ్రీ మల్లిఖార్జున మహామండపం 7వ అంతస్థులో రాజగోపురం ఎదురుగా మరియు ఉచిత ప్రసాద వితరణ ప్రదేశం ఎదురుగా "జ్వాలా తోరణం" నిర్వహించబడతాయని ఆలయ ఇవో తెలిపారు. 1రోజు సహస్ర లింగార్చనకు రూ.500/-లు, 1రోజు రుద్రహోమమునకు (ఇది నిత్య ఆర్జిత సేవ) రూ.1,000/-లు, 1 రోజు ఊంజల్ సేవకు ఒక టికెట్ ఒకరికి మాత్రమే రూ.50/-లు, నెల రోజులకు సహస్ర లింగార్చనకు రూ.5,116/-లు చొప్పున నిర్ణయించినట్లు చెప్పారు.

## నాదెండ్లలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలన

**నాదెండ్ల, అక్టోబరు17, ప్రభాతవార్త:**
మండలంలోని పలుచోట్ల ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను సోమవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి పంటలన్ని పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రైతుల ఆవేదన



నాదెండ్ల మండలంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

వినేవారు లేరని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రత్తి, మిరప తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు ఉన్నారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం సీజన్ ముగింపులోపు రైతుల ఖాతాలో జమచేస్తానని అధికారులు ప్రకటనలు చేస్తున్నారు తప్ప ఆచరణలో మా త్రం పూర్తిగా విఫలం చెందారని ప్రత్తిపాటి అన్నారు. చేతికోచ్చిన పంటలు నీట మునిగాయని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ సందర్బంగా ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యమని కొంతమంది రైతులు ప్రత్తిపాటి తమ ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించటానికి కూడా రావటంలేదని, వైసిపి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని యంయల్‌ఎలు, మంత్రుల, నాయకులు చెప్పుకుంటున్నారు తప ్ప రైతులను ఆదుకునేవారే లేరని ప్రత్తిపాటి విమర్శించారు. ప్రత్తిపాటితో పాటు వివిధ హోదాలలో ఉన్న పార్టీనాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు కోటయ్య భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:**
మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు తంగిరాల కోటయ్య సోమవారం మృతిచెందారు. కాగా ఆయన భౌతికకాయాన్ని మాజీమంత్రి ప్రత్తి_పాటి పుల్లారావు సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీనాయకుల జవ్వాజి మదన్‌మోహన్, కందిమళ్ల రఘురామారావు, రమేష్, లక్ష్మణ్, వెంకట్రావు, గ్రామ పార్టీనాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పసుమర్రులో వెంకటక్రిష్ణ కుటుంబసభ్యులకు పరామర్శ

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:**
పసుమర్రు గ్రామానికి చెందిన బూరుగుపల్లి వెంకటక్రిష్ణ ఇటీవల మృతి చెందారు. కాగా వారి నివాసానికి సోమవారం మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి వెంకటక్రిష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రత్తిపాటితో పాటు పార్టీనాయకులు జవ్వాజి మదన్‌మోహన్, గద్దె హరిబాబు, పొన్నం రామాంజనేయులు, దొడ్డావేణు, అంబటి ప్రభుదాస్, ఇస్మాయిల్, గరికపాటి ఆదిత్య, దొడ్డా చైతన్య, బాచిన శరత్, కోటకిషోర్ గ్రామపార్టీనాయకులు పాల్గొని సంతాపం వెలిబుచ్చారు.

## షేక్ బాజి చిత్రపటానికి ఘననివాళి

**నాదెండ్ల, అక్టోబరు17, ప్రభాతవార్త:**
మండలంలోని గొరిజవోలు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు షేక్ బాజి సోమవారం మృతిచెందారు. కాగా ఆయన భౌతికకాయాన్ని చిలకలూరిపేట మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, యన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## తహసిల్దార్ కార్యాలయంలో రీసర్వే రికార్డులు తనిఖీ

**చిలకలూరిపేట, అక్టోబరు17, ప్రభాతవార్త:**
తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ



శ్యాంప్రసాద్ మండలంలోని గొట్టిపాడు గ్రామానికి సంబందించిన రీసర్వే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా తహసిలా ్దర్ జి సుజాతతో మాట్లాడుతూ మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో పట్టా దారులకు భూమి హక్కు పట్టాలు ఇచ్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## శ్రావ్యంగా ఐశ్వర్య గాత్ర కచేరి

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ కళావేదికగా శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం 44వ వార్షికోత్సవ సభ మరియు వాగ్గేయకారుల సంగీత మహోత్సవాలు ముగింపుగా సోమవారం సాయంత్రం సంస్థ సహాయ కార్యదర్శులు ఎస్.గిరిజాశంకర్, వల్లూరి కృష్ణకిషోర్‌ల ఆధ్వర్యంలో ఐశ్వర్య విధ్యారఘునాధన్, బెంగళూరు వారిచే నిర్వహించబడిన గాత్రకచేరి వీనుల విందుగా సాగి సంగీతాభిమానులను అలరించింది. వీరికి వయోలిన్‌పై ఆర్.దినకర్, మృదంగంపై పి.ఫల్గుణ్ లు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. సంస్థ కార్యదర్శులు వల్లూరి కృష్ణకిషోర్, గిరిజాశంకర్‌ల ఆధ్వర్యంలో కళాకారులను, అతిధులను సత్కరించారు.. ఈ సందర ్భంగా వి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ శ్రీ త్యాగరాజ కళావేదిక రూపురేఖలు మార్చి ప్రతిఒక్కరిని అబ్బురపరిచే విధంగా నవీకరించిన కృష్ణకిషోర్, గిరిజాశంకర్ వారి బృందాన్ని ప్రశంసించారు.

## అంబేడ్కర్ భావజాలాన్ని ఉనికిపుచ్చుకున్న ఆచార్య ఎన్జీరంగా

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** దళితులు, అణగారిన వర్గాల ప్రజల సాంఘీక జీవనం వారి అభివృద్ధికోసం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సమకాలీకుడిగా ఆచార్య ఎన్జీరంగాలో ఆలోచనలు, తగిన శ్రమ ప్రస్ఫూటంగా చూడవచ్చని రాష్ట్ర మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని పద్మావతి కళ్యాణ వేదికపై చెన్నపురి తెలుగు అకాడమీ తెలుగువీర లేవరా స్మృత్యంకిత సభా వేదిక ద్వారా 1857నుంచి 1947వరకు 116మంది తెలుగు భాషా కోవిదులు, సాహిత్యవేత్తలు, స్వాతంత్ర్య సమరయోధులు చరిత్రలకు సంబంధించి మూడు సంచికలు ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన చెన్నై విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు, ప్రొఫెసర్ జి.కోటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు వీర లేవరా పేరుతో ఆచార్య ఎన్జీరంగా, మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు, మోటూరి సత్యనారాయణ పేర్లతో మూడు స్మృత్యంకితల సంచికలను భావితరాలకు ఉపయోగపడేలా డాక్టర్ తూమాటి సంజీవరావు తీసుకురావడం అభినందనీయమని చెప్పారు. ప్రముఖ సాహిత్యవేత్త రావెల సాంబశివరావు మాట్లాడుతూ చెన్నపురి తెలుగు అకాడమీ దశాబ్ధాలుగా పరరాష్ట్రంలో తెలుగు భాషా వికాసానికి పెద్దఎత్తున కృషిచేయడం తెలుగు వారందరికీ గర్వకారణం అని తెలియజేశారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతిప్రజ్వలన గావించగా సభా కార్యక్రమాన్ని ఎం.వి.శాస్త్రి నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, భాషాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ విజయవంతానికి వైద్యాధికారులు కృషిచేయాలి

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం విజయవంతానికి వైద్యాధికారులు కృషిచేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిణి డాక్టర్ సుమయాఖాన్ పేర్కొన్నారు. ఈనెల 21నుంచి గుంటూరు జిల్లాలో



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం హెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్

అమలు కానున్న ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ విధి-విధానాలను వివరిస్తూ గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమయాఖాన్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. స్టేట్ నోడల్ ఆఫీసర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు వైద్యాధికారిని "ఫ్యామిలీ డాక్టర్"గా గురించే విధంగా అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాప్రోగ్రాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ గోల్డుకు పెరుగుతున్న ఆదరణ


**గుంటూరు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** సుప్రసిద్ధ కన్స్యూమర్ డాటా ఇంటెలిజెన్ ్స కంపెనీ, యాక్సిస్ మై ఇండియా, భారతదేశపు ఇన్‌వెస్ట్‌మెంట్ బిహేవియర్ నివేదికను విడుదల చేసింది. భారతదేశపు వినియోగదారులు పెట్టుబడుల పరంగా అనుసరిస్తున్న వివిధ మార్గాలను పూర్తిగా అర్థం చేసుకోవడంతో పాటుగా పెట్టుబడుల నిర్ణయాలను తీసుకోవడంలో వారికి ఉన్న అవరోధాల గురించి చర్చించింది. విభిన్నమైన పెట్టుబడుల మార్గాలపై దృష్టి ్ట సారించినప్పటికీ, ఈ నివేదికలో బంగారంలో పెట్టుబడుల పరంగా అభిప్రాయాలు, డిజిటల్ గోల్డుకు పెరుగుతున్న ఆదరణ ఓడిసి పట్టుకునే ప్రయత్నం చేసింది. టియర్ 2 నగరాల్లో అతి ప్రధానమైన పెట్టుబడి మార్గంగా బంగారం నిలుస్తుంది. ఈ నగరాల్లో 32శాతం మంది ఆన్‌లైన్ ద్వారా బంగారలో పెట్టుబడి పెడుతున్నారని, దాదాపు 43శాతం మంది స్పందనదారులు బంగారంలో పెట్టుబడి పెట్టడాన్ని తమ సంస్కృతిగా భావిస్తున్నారని యాక్సిస్ మై ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ గుప్తా విశ్లేషించారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు దరిశి చెంచయ్య జీవితచరిత్ర ఎప్పటికీ నిత్యపఠనీయం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
దరిశి చెంచయ్య ఆత్మకథ నేను-నా దేశం అనేకమంది విప్లవవీరుల, స్వాతం త్ర్య సమరయోధుల జీవితచరిత్రల సమహారమని, సమకాలీన చరిత్రను రికార్డు చేసిన గ్రంధమని అవగాహన సంస్థ సభ్యులు అభివర్ణ్ ించారు. సంస్థ కార్యాలయంలో దరిశి చెంచయ్య సీమచరిత్ర నేనూ-నాదేశం తెలుగులోకానికి అందించి 70ఏళ్ళుపూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిబడింది. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యాదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ దరిశి చెంచయ్య జీవితం ఒక అధ్భుతమని ఆయన పోరాటం అనన్యమని తనవిస్తృతమైన జీవితానుభవాలను అక్షరీకరించి నేనూ-నాదేశం పేరిట అద్వితీయమైన ఆత్మకథను దరిశి చెంచయ్య తెలుగు ప్రజలకు అందించాడన్నారు. విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ నేనూ-నాదేశం నిస్సంశయంగా ఉత్తమశ్రేణికి చెందిన ఆత్మకధ ఈ గత అర్థశతాబ్దిలో మనదేశంలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో వచ్చిన ప్రతిమహోద్యమం చెంచయ్య జీవితదర్పణంలో తన ప్రతిబింబాన్ని మిగిల్చిందన్నారు. కార్యక్రమంలో రచయిత జయకుమార్, సింగరయ్య, తదితరులు ప్రసంగించారు.

## లోక కల్యాణార్ధం విశేష హోమాలు


**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్ ్సలోని ధార్మిక ప్రాంగణంలో సోమవారం ఉదయం నుండి సుందర సత్సంగ్ సభ్యులు ఆధ్యాత్మిక గురువు కే.వి.కోటేశ్వరరావు దంపతులు లోక కల్యాణార్ధం సోమవారం ఉదయం ఐదు గంటలకు లక్ష్మీ



గణపతికి, నవగ్రహాలకు, శివలింగానికి ఏకాదశి రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. వేదపండితుల విశేష వేద మంత్రాల నడుమ లక్ష్మీ గణపతి, ఆయుష్షహోమం, మహా సుదర్శన, మహామృత్యుంజయ, రుద్ర, దుర్గ హోమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేష పూర్ణాహుతి, ఆశీర్వచనం తీర్ధప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో సుందర సత ్సంగ్ సభ్యులు తాతారావు, సాంబశివరావు, రవిప్రసాద్, శివారెడ్డి, వెంకటేశ్వర్లు మరియు భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, బొర్రా ఉమామహేశ్వరరావు, వూటుకూరి నాగేశ్వరరావు పాల్గొని తీర్ ధప్రసాదాలను స్వీకరించారు.

## ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

**గుంటూరు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ టోరీహారిస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన 27మంది విద్యార్థులకు రూ.4.5లక్షల ప్యాకేజీతో ఉదో ్యగ అవకాశాలు లభించాయని, విద్యాసంవత్సర ప్రారంభ దశలోనే ఉదో ్యగ అవకాశాలు సాధించిన వారి సంఖ్య ఇప్పటికీ 705కి చేరడం తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర ్భంగా కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం సోమవారం ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చిన అవకాశాలను



అందిపుచ్చుకొని ,అక్కడే ఆగకుండా తమ ప్రతిభను మరింత మెరుగుపరచుకొని అత్యున్నత స్థాయికి చేరేవిధంగా కృషిచేయాలన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ ఫైనాన్ ్స అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, సిఎస్‌బిఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎంపిపి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎండోమెంటు అధికారులు తిరకాసు పెడుతున్న భూసమస్యను పరిష్కరించాలి

**గుంటూరు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** నాకు చెందిన తాడికొండ గ్రామం పరిధిలోని 425 బి సర్వేనెంబర్‌లో ఉన్న 34సెంట్ల భూమి అంశంలో ఎండోమెంట్ అధికారులు వారి పరిధిలో ఉన్న 1ఎకరం 10సెంట్లకు తోడు నాభూమిని కూడా కలుపుకొని మొత్తం భూమి మాదేనంటూ తిరాకసు పెడుతున్నారని దయచేసి జిల్లా కలెక్టర్ దయతో సమస్యను పరిశీలించి పరిష్కారించాలని అట్లూరి నాగేంద్రప్రసాద్ అనే రైతు వినతిపత్రం ద్వారా స్పందనలో ఫిర్యాదు అందజేశారు. ఎండోమెంట్ అధికారులే భూ ఆక్రమణలకు పాల్పడుతుంటే మాగోడు ఎవరికి చెప్పుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 1957లో ఒక దాత తన భూమిలోని 1.10ఎకరాల భూమి అప్పట్లో దేవాదాయ శాఖకు దానంగా ఇచ్చారు. అదే సర్వేనంబర్‌లో 34సెంట్ల భూమికి నేను హక్కుదారునిగా ఉండి, పక్కా చట్టబద్ధమైన ధృవీకరణ పత్రాలను కలిగిఉన్నారు. అయినప్పటికీ కావాలనే ఎండోమెంట్ అధికారులు తిరకాసు పెడుతూ నన్ను ముప్పతిప్పలు పెడుతూ మూడు చెరువుల నీళ్ళు త్రాగిస్తున్నారని వారి దెబ్బకు అనారోగ్య పాలైనట్లు నాగేంద్ర ప్రసాద్ విలేకర్ల సమావేశంలో కన్నీరు మున్నీరయ్యారు. ఎండోమెంట్ రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని, జిల్లా కలెక్టర్‌ను స్పందన కార్యక్రమంలో వినతిపత్రం ద్వారా నాగేంద్ర ప్రసాద్ వేడుకున్నారు.

## సచివాలయ ఉద్యోగులపై ఉన్నతాధికారుల వేదింపులు ఆపాలి

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** సచివాలయ ఉదో ్యగులపై ఉన్నతాధికారుల వేదింపులు ఆపాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్‌క్ష అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడిన తూరు ్పగోదావరి జిల్లా దొంతపూడి గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్ ఇలా సుభాష్‌చంద్రవర్మ మృతికి గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నేతలు కొవ్వొత్తులు వెలిగించి సంతాపం




కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తంచేస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నేతలు రజాక్ తదితరులు

వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సుభాష్‌చంద్ర వర్మ మృతి అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్ _ంచేశారు. సచివాలయ ఉద్యోగులపై కొంతమంది ఉన్నతాధికారులు తీవ్ర వేదింపులకు పాల్పడుతూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. కొంతమంది అధికారులు ఇచ్చిన టార్గె ్గటుల పూర్తిచేయని ఎడల సచివాలయ ఉద్యోగులను ససె ్పన్షన్ చేస్తామని, షోకాజ్ నోటీసులు, మెమోలు ఇస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ వ్యవస్థను సృష్టించిన ప్రభుత్వంలోనే ఇన్ని వేధింపులు, ఒత్తిళ్ళు అవమానాలు సచివాలయ ఉద్యోగులకు రావడం చాలా బాధ కలిగిస్ _ందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల, మృతి చెందిన సుభాష్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని వారి కుటుంబలో ఒకరికి తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కంచర ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పదార్ల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీ, జిఎంసీ అధ్యక్షుడు పార్షమధు, కార్యనిర్వాహక కార్యదర్శి టివిఎస్ మణికంఠ, నాయకులు అనిల్, ప్రణీత్, మహేష్, సందీప్, సతీష్, రవి, మాధవ్, అన్వేష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనానిని విమర్శించేందుకు ప్రత్యేకశాఖ ఏర్పాటుచేసిన వైకాపా

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న మంత్రులకు తమ శాఖ ఎమిటో తమకే తెలియని స్థితిలో ఉన్నారని, అయితే మంత్రులందరికీ మాత్రం పవన్ కల్యాణ్‌ని తిట్టే ప్రత్యేకశాఖను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కేటాయించాడని జిల్ా ్ల జనసేన పార్టీ అధ్య క్షుడు గాదె వెంకటేశ్వరరావు విమర్శించారు. సోమవారం జిల్లాపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో నెలకొన్న పరిస్థితులపై కొంతమంది



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె

మంత్రులు పవన్ కళ్యాణ్‌ని టార్గెట్‌చేసుకొని చేస్తున్న వ్యాఖ్యలు అనుచితమన్నారు. జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తన శాఖపై ఇంతవరకు ఒక్క సమీక్షా సమావేశం అన్నా నిర్వహించారా అని ప్రశ్నించారు. జల వనరుల శాఖని జల్సా శాఖగా మార్చిన అంబటి రాంబాబు పోలవరాన్ని పూర్తిగా మరిచిపోయి పనికిమాలిన పనులన్నీ చేస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఇంతకన్నా మగాడు ఇంకొకడు లేడన్నట్లు తగుదునమ్మా అని ప్రతిసారి పవన్ కళ్యాణ్‌ని విమర్శించడానికి ముందుకు వస్తున్నాడని ధ్వజమెత్తారు. అంబటి చిట్టా మొత్తం జగన్‌రెడ్డి గుప్పిట్లో ఉందని అందుకే బానిసగా మారి జనసేనపై విమర్శలు చేస్తున్నాడన్నారు. రాజకీయంగా నిన్నకాక మొన్న కళ్ళుతెరిచిన గుడివాడ అమర్‌నాథ్ ఇప్పటికే మూడు పార్టీలు మారాడని విమరి ్శంచారు. జనసేన పార్టీ గురించి, జనసైనికుల, వీర మహిళల గురించి మంత్రులు జాలి పడాలి ్సన పనిలేదన్నారు. మంత్రి జోగి రమేష్ సన్నాసి మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, బిట్రగుంట మల్లిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళహరి, కొర్రపాటి నాగేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావు, తన్నీరు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలకు తెగించి పట్టుకున్నారు...

### - అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ - రూ.26లక్షల ఆభరణాలు స్వాధీనం

**గుంటూరు క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్తః** అర్థరాత్రి సమయంలో గృహాల్లోకి ప్రవేశించి చాకచక్యంగా ఆభరణాలను చోరీ చేసే ముఠాను నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇతర రాష్ట్ా ్రనికి వెళ్లి వారిని పట్టుకొని రావడం గమనార్హం. వారి నుంచి సుమారు రూ.26లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆరెస్ట్ వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం ముర్షిదాబాద్ జిల్లా పరిసరాలకు చెందిన యారుల్ విశ్వాస్, నజీర్ హుస్సేన్,



మునుజుల్ షేక్, యాసీన్ షేక్, షుకుర్ అలీ షేక్‌లు దుర్వసనాలకు బానిసగా మారారు. తమ రాష్ట్రంలో దొంగతనాలు చేస్తే వెంటనే దొరికిపోతామని ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నారు. ఇటీవల వరుసగా నర్సరావుపేట, మంగళగిరి, నల్లపాడు స్టేషన్ పరిధి గోరంట్ల అన్నపూర్ణనగర్‌లో చోరీలు జరిగాయి. నల్లపాడు స్టేషన్ సీఐ బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముఠా పనిగా గుర్తించి ఈనెల 13న అక్కడకు వెళ్లారు. ముఠా సభ్యులను గుర్తించి 14వ తేదీన అక్కడ అరెస్ట్ చేశారు. అనంతరం ఈ ప్రాంతానికి తీసుకువచ్చారు. వారి నుంచి దొంగిలించిన సొత్తు బంగారం 510 గ్రాములతో పాటుగా వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. కేసులో ప్రతిభ కనబరచిన సీఐ బత్తుల శ్రీనివాసరావు, ఎస్సైలు ఎన్.నరహరి, కె.ఆరోగ్యరాజు, హెడ్‌కానిస్టేబుల్ కె.సుబ్బారావు, కానిస్టేబుల్ జాన్ సైదా, డి.పోతురాజు, మస్తాన్‌వలి, ఐటీ కోర్ జిల్లా టి.ఏ.డబ్ల్యు వింగ్ ఎస్సై ఎన్.వెంకటకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ బాలాజీ, కానిస్టేబుల్ రామిరెడ్డి తదితరులను ఎస్పీతో పాటుగా ఏఎసీ ్ప సుప్రజ, సౌత్ డీఎస్పీ ప్రశాంతి తదితరులు అభినందించి నగదు రివార్డును అందించారు.

## తెలుగులో విజయలక్ష్మీ కి పిహెచ్‌డి ప్రదానం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
వర్సిటీలోని తెలుగు విభాగంలో పరిశోధన చేసినందుకు పి.విజయలక్ష్మీ కి పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్.ఉదయకుమార్ తెలిపారు. విజయలక్ష్మీకి పరిశోధనలో పర్యవేక్షకులుగా ఆచార్య ఎన్.వి.కృష్ణారావు వ్యవహరించారు.

## సౌమ్యశీలి గంగప్ప

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఆచార్య గంగప్ప సౌమ్యశీలి, స్నేహపాత్రుడు, శిష్యవత్సలుడు అని ఆంధ్రప్రదేశ్ మద్యవిమోచన ప్రచార కమిటీ చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. దివంగత ఆచార్య గంగప్ప సంతాప సభ సోమవారం చిన్మయ ఆడిటోరియంలో జరిగింది. సభలో లక్ష్మణరెడ్డి గంగప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ గంగప్ప పదవీ విరమణ అనంతరం తన పేరున గంగప్ప సాహితీ పురస్కారం ప్రతి సంవత్సరం శిష్యులకు ఇవ్వటం జరిగిందని ఆయన లేకపోయినా ఆ అవార్డు ఇవ్వడం కొనసాగాలని కోరారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు గంగప్పతో తన పరిచయాన్ని గుర్తుచేసుకున్నారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆం ధ్ర యూనివర్సిటీలో గంగప్పతో కలసి చదివిన రోజులను పేర్కొన్నారు. సభలో సాహితీవేత్తలు తుర్లపాటి రాధాకృష్ణమూర్తి, వల్లూరి శివప్రసాద్ బీరం సుందరరావు, వెన్నా వల్లభరావు, బి.వేదయ్య, డాక్టర్ పాపినేని శివశంకర్, డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, డాక్టర్ సింగారావు, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ పోతరాజు శ్రీనివాసరావు, డాక్టర్ ప్రభుదాస్, ప్రొఫెసర్ టిజికె రెడ్డి, గోళ్ళ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టి20 ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్ విక్టరీ



## ఆరుపరుగుల తేడాతో ఆసీస్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలోని గబ్బా వేదికగా జరిగిన తొలిప్రాక్టీస్ మ్యాచ్‌లోభారత్ విక్టరీని నమోదు చేసింది. టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ ముందు బౌలింగ్ ఎంచుకోగా రాహుల్, సూర్య కుమార్‌లు అర్థసెంచరీలు చేయడంతో భారత్ 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 186 పరుగులు చేసింది. ఒకమాదిరి లక్ష్యంతోబరిలోకి దిగిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఫించ్ 79, మార్ష్ 35పరుగులతో రాణించినప్పటికీ చివరిలో తడబడి 20 ఓవర్లలో 180 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఓపెనర్లు కెఎల్‌రాహుల్ 33 బంతుల్లో 57 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 15 పరుగులతో ఓపెనింగ్ ఇచ్చాడు. భారత్ పవర్‌ప్లే ముగిసేసరికి 69 పరుగులుచేసింది. తర్వాత రోహిత్ వరుస ఓవర్లలో ఔట్ కావడంతో భారత్‌కష్టాల్లోపడింది. హార్దిక్ పాండ్య రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. కోహ్లీ 19, కార్తీక్ 20 పరుగులతో కుదురుకునే సమయంలో పెవిలియన్ చేరడంతో భారత్ ఇబ్బందుల్లోపడింది. మరోఎండ్‌లో దూకుడుగా ఆడిన సూర్యకుమార్ యాదవ్ 32 బంతుల్లో అర్థ శతకం నమోదు చేసాడు. చివరి ఓవర్‌లో సూర్యతో పాటు సిక్స్ బాదిన అశ్విన్ ఔట్ అయ్యారు. దీనితో 20 ఓవర్లలో టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 186 పరుగులుచేసింది. 187 లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మిచెల్ మార్ష్18 బంతుల్లో 35 ఆరోన్‌ఫించ్‌బోణీ చేసారు. స్మిత్ 11, గ్లెన్ మాక్స్ వెల్ 23లను భువీ పెవిలియన్‌కు పంపిం చాడు. కానీ మరో ఎండ్‌లో ఫించ్ చెలరేగి ఆడాడు. 56 బంతుల్లో 74 పరుగులుచేసిన ఆసీస్ కెప్టెన్‌జట్టు విజయతీరాలకు చేర్చేలా కనిపించాడు. కానీ ఇక్కడే మ్యాచ్ అనూహ్యంగా మలుపు తిరిగింది. 19వ ఓవర్ తొలిబంతికే హర్షల్‌పటేల్ స్లోడెలివరీతో ఫించ్‌ను బౌల్డ్‌చేసాడు. తర్వాత బంతికి టిమ్‌డేవిడ్‌ను కోహ్లీ అద్భుతమైన త్రోవిసిరి రనౌట్ చేసాడు. చివరి ఓవర్‌లో ఆసీస్‌విజయానికి 11 పరుగులు అవసరం అయితే ప్రాక్టీస్‌మ్యాచ్ వెసులుబాటును ఉపయోగించుకున్న రోహిత్‌శర్మ అప్పటివరకూ బౌలింగ్‌చేయని షమీచేతికి బంతిని ఇచ్చాడు.

తొలి రెండు బంతుల్లో నాలుగుపరుగులు చేసిన కమిన్స్ మూడోబంతికి సిక్స్‌బాదే ప్రయత్నం చేసాడు. బౌండరీలైన్‌దగ్గరున్న కోహ్లీ ఒంటిచేత్తో అద్భుతంగా క్యాచ్‌అందుకోవడంతో కమిన్స్ పెవిలియన్‌చేరాడు. మరుసటిబంతికి అగర్‌ను షమీ రనౌట్ చేసాడు. తర్వాత వరుసబంతుల్లో ఇంగ్లిస్, రిచర్డ్‌సన్‌ను షమీ ఔట్‌చేయడంతో భారత్ ఆరు పరుగులతేడాతో విజయంసాధించింది.

చివరి నాలుగుబంతుల్లో ఆసీస్‌నాలుగువికెట్లు నష్టపోయింది.



## కోహ్లీ అద్భుత ఫీల్డింగ్‌తో రోహిత్‌సేన విక్టరీ

### చివరి ఓవర్‌లోనే నలుగురు ఆసీస్ బ్యాటర్లు ఔట్

**బ్రిస్బేన్, అక్టోబరు 17:** తొలిప్రాక్టీస్‌మ్యాచ్‌లో అద్భుత విజయానికి కోహ్లీ పట్టిన సూపర్ క్యాచ్ కీలకం అయింది. ఆరువికెట్లు చేతిలో ఉండటంతో విజయంపై ధీమాతో ఉన్న ఆసీస్‌జట్టుకు భారత బౌలర్లు చుక్కలుచూపించారు. కోహ్లీ ఫీల్డింగ్‌మెరుపులకు హర్షల్, షమీ క్రమశిక్షణతో బౌలింగ్‌చేయడంతో భారత్‌కు విజయం చేకూరింది. 19వ ఓవర్‌తొలిబంతిని తక్కువ స్పీడ్‌తో వేసిన హర్షల్‌పటేల్ ఆరోన్ ఫించ్‌ను బౌల్డ్‌చేసాడు. మరుసటి బంతికే డేంజరస్ క్రికెటర్ టిమ్‌డేవిడ్‌ను కోహ్లీ అద్భుత త్రోవిసిరి రనౌట్‌చేసాడు. చివరి ఓవర్‌లో బౌలర్‌గా వచ్చిన మహ్మద్‌షమీ డెత్‌ఓవర్‌లో ఆతడికి పరీక్షపెట్టాడు. చివరి ఓవర్ తొలిరెండు బంతులకు రెండు రెళ్లు కొట్టిన కమిన్స్ మూడోబంతిని సిక్స్‌బాదే యత్నంచేసాడు. కాని బౌండరీ దగ్గరే ఉన్న కోహ్లీ గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో బంతిని అద్భుతంగా ఒడిసిపట్టుకున్నాడు. దీనితో కమిన్స్ పెవిలియన్‌కు చేరాడు. తర్వాత బంతికి లేనిపరుగుకుయత్నించిన అగర్‌ను షమీ రనౌట్‌చేసాడు. చివరి రెండుబంతుల్లో ఇంగ్లిస్, రిచర్డ్‌సన్‌ను బౌల్డ్‌చేసినషమీ టీమిండియాను గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఆసీస్ నాలుగు వికెట్లు నష్టపోయింది. బ్యాటింగ్‌లోనిరాశపరిచిన కోహ్లీ అద్భుత ఫీల్డింగ్‌తో జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు.

## స్కాట్‌లాండ్‌చేతిలో విండీస్ అనూహ్య ఓటమి

### 118 పరుగులకే ఆలౌట్ అయిన విండీస్




**హోబర్ట్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో తొలిరోజు తొలిమ్యాచ్‌కేపరిమితం కాలేదు. రెండోరోజుజరిగిన మ్యాచ్‌లలో స్కాట్లాండ్ జట్టు బలమైన వెస్టిండీస్‌జట్టును ఓడిం చింది. బ్యాటింగ్, బౌలింగ్‌ల్లో అంచనాలకు అందని విధంగా రాణించింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్‌ను ముద్దాడిన కరీబియన్ వీరులను ముప్పుతిప్పలుపెట్టింది. 20 ఓవర్లను కూడా విండీస్ ఆడలేకపోయింది. ఊహకందని ఓట మితో ఆజట్టు ప్రస్థానం ప్రమాదంలో పడింది. తొలిత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 160పరుగులుచేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే 66 పరుగులతో కదం తొక్కాడు. జట్టును ముందుండి నడిపించాడు. 53 బంతుల్లో తొమ్మిదిఫోర్లతో 66 పరుగులుచేసాడు. మైఖేల్‌జోన్స్ 20 మ్యాథ్యూక్రాస్ మూడు, కెప్టెన్ రిచీ బెర్రింగ్టన్ 16, కాలమ్‌మెక్‌లియోడ్ 23, మైఖెల్ లీస్క్ నాలుగు, క్రిస్‌గ్రీవ్స్ 16 పరుగులుచేసారు. విండీస్‌బౌలర్లు అల్జారీ జోసెఫ్, జేసన్ హోల్డర్ రెండేసి చొప్పున వికెట్లు తీసారు. ఓడియన్‌స్మిత్ ఒక వికెట్ తీసుకున్నాడు. ఒకమోస్తరు లక్ష్యం ఛేదించడంలోనే విండీస్ తడబడింది. వందపరుగులు దాటించడానికే నానా అవస్థలుపడ్డారు. 18.3 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఆరంభంనుంచే వికెట్లనునష్టపోతూవచ్చింది. జట్టుస్కోరు 20 పరుగులవద్ద తొలివికెట్ కోల్పోయింది. ఓపెనర్లు కైలే మేయర్స్ 20, ఎవిన్ లెవిస్ 14, బ్రాండన్‌కింగ్17, కెప్టెన్ నికోలస్‌పూరన్‌ఐదు, షమాచాబ్రూక్స్ నాలుగు, రౌమన్ పావెల్ ఐదు, అకీల్‌హోస్సేన్ ఒకటి అల్జారీ జోసేఫ్ పరుగులులేకుండానే వెనుదిరిగారు. ఆల్‌రౌండర్‌జేసన్ హోల్డర్ ఒక్కటే స్కాట్లాండ్‌బౌలింగ్‌ను ధీటుగా ఎదుర్కొన్నాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్‌వాట్ మూడు వికెట్లతో చెలరేగాడు. బ్రాండన్‌కింగ్, అల్జారీ జోసెఫ్, ఒడియన్ స్మిత్ వికెట్లను తీసుకున్నాడు. బ్రాడ్ వీల్, మైఖేల్ లీక్స్ రెండుచొప్పున జోష్ డవే, సష్యాన్ షరీఫ్ ఒక్కోవికెట్‌ను పడేసాడు.

## లిటిల్‌మాస్టర్‌తో పాక్ కెప్టెన్ ముచ్చట్లు!



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్‌టోర్నీలో టీమిండియాతోపోరుకు ముందు పాకిస్థాన్ కెప్టెన్ భాబర్ ఆజామ్ భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్‌ను కలిసాడు. లిటిల్ మాస్టర్ పాక్‌సారథితో ఆత్మీయంగా ముచ్చటించాడు. ఆతడి క్యాప్‌పై తన ఆటోగ్రాఫ్ ఇచ్చి ఖుషీచేసాడు. ఈ విడియోను పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు విడుదల చేసింది. గవాస్కర్‌ను కలిసిన బాబర్ ఆజం కొంతసేపు ముచ్చటించాడు. నీ పుట్టినరోజు ఎప్పుడు, ఈరోజా లేదంటే నిన్ననే అయిపోయిందా అని అడిగితే బాబర్ నిన్న అక్టోబరు 15నే అయిపోయిందని జవాబిచ్చాడు. తర్వాత టీమిండియా దిగ్గజం నీ షాట్ సెక్షన్ బాగుందంటే ఇక ఏసమస్యా ఉండదు అంటూ ఆటలోని మెళకువలగురించి సలహాలిచ్చాడు. ప్రస్తుతం వీరిద్దరిఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాక్‌తో మ్యాచ్‌కుముందు సునీల్ గవాస్కర్ ఇలా బాబర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. వార్మప్‌మ్యాచ్‌లో ఇంగ్లండ్‌చేతిలో పాకిస్తాన్ ఆరువికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ఐసిసి ఈవెంట్‌లో పాక్ ఈనెల 23న భారత్‌తో ఆరంభ మ్యాచ్ ఆడనున్నది.

## ఐర్లాండ్‌పై జింబాబ్వే గెలుపు

### 31పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో గ్రూప్‌మ్యాచ్‌ల్లో ఐర్లాండ్‌జట్టుపై జింబాబ్వే 31పరుగులతేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టపోయి 174 పరుగులు చేసింది. జింబాబ్వే ఆటగాళ్లలో రజా 48 బంతుల్లో ఐదు సిక్స్‌లు ఐదు ఫోర్లతో 82 పరుగులుచేసాడు. మిగిలిన ఆటగాళ్లు తక్కువ స్కోర్లకే ఔట్ అయ్యాడు. ఐర్లాండ్ బౌలర్లలో జాషువా లిటిల్ మూడు వికెట్లు తీస్తే మార్క్ ఆదిర్, సిమి సింగ్ రెండేసి వికెట్లు తీసారు. 175 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ 20 ఓవర్లకు తొమ్మిది వికెట్లు కోల్పోయి 143 పరుగులుచేసింది. ఐర్లాండ్ ఆటగాళ్లలో కర్టిస్ కాంఫర్ 27 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. జింఆబ్వే బౌలర్లలో ముజారబానీ మూడు వికెట్లుతీసాడు. టెండై చతర, రిచర్డ్ నగరవ రెండేసి వికెట్లు తీయగా సికిందర్‌రజా, సీన్ విలియమ్స్ ఒక్కో వికెట్‌తీసారు. ప్రంచకప్‌టోర్నీ గ్రూప్ స్టేజి మ్యాచ్‌ల్లో మొత్తంఎనిమిది జట్లు ఉన్నాయి. వాటిలో టాప్‌లో ఉన్న నాలుగు సూపర్12 దశకు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌స్టేజిలో శ్రీలంక, వెస్టిండీస్ ఫేవరేట్లుగా ఉన్నాయి. పాయింట్లపరంగాచూస్తేగ్రూప్ ఎలో నమీబియా, నెదర్లాండ్స్ జట్లు అగ్రస్థానంలో ఉంటే గ్రూప్‌బిలో జింబాబ్వే, స్కాట్లాండ్‌లు అగ్రస్థానంలో ఉన్నాయి.

## తొలిరోజే బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ భేష్

**ముంబై, అక్టోబరు 17:** బజాజ్ ఎలక్ట్రానిక్స్ పేరిట ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల విక్రయశాలలను నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ షేర్లు సోమవారం తొలిసారి స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర 51శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్స్ ఎలాటైన ఇన్వెస్టర్లు లిస్టింగ్‌తోనే ఒక్కో షేరుకు రూ.30 లాభాన్ని పొందారు. అదే సమయంలో స్టాక్ ఎన్ఎస్ఇలో 52శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో లిస్ట్‌కానుంది. ఈ ఐపిఒ ద్వారా ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ రూ.500 కోట్లను పబ్లిక్ నుంచి సమీకరిస్తోంది. కంపెనీ షేరు ధర రూ.56-59గా నిర్ణయించింది. ఒక్క లాట్‌లో 254 షేర్లను కంపెనీ అందిస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ గరిష్టంగా 13 లాట్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపిఒలో 50 శాతం వాటా సంస్థాగత పెట్టుబడిదారులకు రిజర్వ్ చేయబడింది. రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, మిగిలిన 15శాతాన్ని నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించబడింది. కంపెనీ ప్రస్తుత ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని కేపిటల్ ఎక్స్పెండిచర్, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, రుణాల చెల్లింపు కోసం ఉపయోగిస్తుంది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే లాభాల్లోకి మళ్లాయి. బ్యాంకింగ్, మెటల్, రియాల్టీ రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. మరోవైపు అమెరికా ఫ్యూచర్ మార్కెట్లు పుంజుకోవడం, ఐరోపా మార్కెట్ల సానుకూల ప్రారంభం ఈక్విటీ మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 57,752.50 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 491 పాయింట్లు లాభపడి 58,410.98 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 128.10 పాయింట్లు పెరిగి 17,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.24 వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్‌ఫైనాన్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, విప్రో, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ షేర్లు ఇంట్రాడేలో యేడాది కనిష్ఠానికి చేరాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ భారీ నష్టాల్ని ప్రకటించే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో షేరు దిగజారింది. చివరకు బిపిసిఎల్ 0.15 శాతం క్షీణించి 297.40 రూపాయల వద్ద నిలవగా, హెచ్‌పిసిఎల్ 1.29శాతం నష్టపోయి 202.30 రూపాయల వద్ద నిలిచింది.



## వాణిజ్యం

### ప్రత్యర్థి సంస్థలతో జియో కీలక ఒప్పందం

**ముంబై, అక్టోబరు 17:** దేశంలో అత్యంత వేగవంతమైన 5జి సేవల విషయంలో శరవేగంగా అడుగులు వేస్తున్న టెలికం సంస్థ రిలయన్స్ జియో తాజాగా నోకియాతో కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతోపాటు ఎరిక్‌సన్ కంపెనీతో కూడా మరో ముఖ్యమైన డీల్ కుదుర్చుకుంది. ఈ కంపెనీల ద్వారా 5జి రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ పరికరాలను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు టెలికం పరికరాల తయారీ సంస్థ నోకియా సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందుకోసం ముఖ్యంగా నోకియాతో మల్టీ-ఇయర్ డీల్



చేసుకుంది. నోకియా, జియో కలిసి పని చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా బహుళ-సంవత్సరాల ఒప్పందం కాబట్టి భారతీయ మార్కెట్లో నోకియాకు ఇది భారీ విజయమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే తద్వారా సాధారణ వినియోగదారులకు కూడా 5జి స్టాండ్‌లోన్ నెట్‌వర్క్‌ను అందించే దేశీయ తొలి టెల్కోగా జియో అవతరించనుంది. నోకియా డీల్‌పై రిలయన్స్ జియో చైర్మన్ ఆకాష్ అంబానీ సంతోషం వ్యక్తం చేశారు. నోకియాతో తమ భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా అత్యంత అధునాతన 5జి నెట్‌వర్క్‌ని అందించే సంస్థగా తాము నిలవనున్నట్లు చెప్పారు. నోకియా ప్రెసిడెంట్, సిఇఒ పెక్కా లండ్‌మార్క్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో లక్షలాది మంది ప్రీమియం 5జి సేవలు ఆస్వాదించనున్నారని తెలిపారు.

## టెస్లాకు ఓలా ఝలక్

**వాషింగ్టన్, అక్టోబరు 17:** ఓలా అధినేత భవిష్ అగర్వాల్ టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు మరోసారి ఝలక్ ఇచ్చారు. టెస్లాకు ధీటుగా తక్కువ ధరకే ఖరీదైన కార్లను పోలి ఉండేలా ఎలక్ట్రిక్ కార్లను మార్కెట్లో విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. భారత్‌కు చెందిన ఓలా ఎలక్ట్రిక్, అమెరికాకు చెందిన టెస్లాకు గట్టిపోటీ ఇస్తుంది. బిలియనీర్లు వినియోగించే పాష్ కార్లతో పోలి ఉండేలా ఓలా ఈవీ వెహికల్‌ను తక్కువ, సరసమైన ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. చీపెస్ట్ టెస్లా కారు ధర 50 వేల డాలర్లు. అంత భారీ మొత్తంలో వెచ్చించి ఆ కారును కొనలేం. అందుకు ఈవీ మార్కెట్లో సరికొత్త రెవెల్యూషన్‌తో టెస్లా కార్ల ధరల్ని 1000 డాలర్ల నుంచి 50 వేల డాలర్ల మధ్య ధరలతో వివిధ వేరియంట్ల కార్లను మార్కెట్‌కు పరిచయం చేయనున్నట్లు బ్లూంబెర్గ్ ఇంటర్వ్యూలో భవిష్ అగర్వాల్ పేర్కొన్నారు.



## ఎల్‌అండ్‌టి ఇన్ఫో నికర లాభం రూ.680 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఐటి సేవల మధ్యస్థాయి కంపెనీ ఎల్‌అండ్‌టి ఇన్ఫోటెక్ పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 23శాతం పెరిగి 680 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది ఇదే కాలంలో 552 కోట్ల రూపాయలు మాత్రమే సాధించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 28శాతానికిపైగా పెరిగి 4,837 కోట్ల రూపాయలకు చేరింది. గత రెండవ త్రైమాసికంలో 3,767 కోట్ల రూపాయలు టర్నోవర్ నమోదైంది. క్లౌడ్, అనలిటిక్స్ విభాగంలో పటిష్ట వృద్ధి బాటన




సాగుతున్నట్లు కంపెనీ సేల్స్ ప్రెసిడెంట్ అన్నారు. గ్రూప్‌లోని సాఫ్ట్‌వేర్ సేవల మరో కంపెనీ మైండ్‌ట్రీని విలీనం చేసుకునే ప్లాన్‌లో ఉన్నారు. ఇందులో గత నెల 10న వాటాదారులు, అన్‌సెక్యూర్డ్ రుణదాతలు అనుమతించినట్లు ప్రస్తావించారు. పూర్తి షేర్ల జారీ ద్వారా ఈ లావాదేవీ జరగనున్న విషయం విదితమే.

## ఆర్‌బిఐకి సుప్రీం కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దర్యాప్తు సంస్థ సిబిఐకి సోమవారం నోటీసులు జారీచేసింది. బ్యాంకు రుణాల మోసం కేసుల్లో ఆర్‌బిఐ నామినీ డైరెక్టర్, ఇతర సిబ్బంది పాత్రపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ బిజెపి నేత సుబ్రమణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తాజాగా నోటీసులు ఇచ్చింది. వివిధ బ్యాంకింగ్ స్కామ్‌లలో ఆర్‌బిఐ అధికారుల పాత్రపై విచారణ జరపాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. జస్టిస్ బిఆర్ గవాయి, వివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం బిజెపి నేత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని ఆర్‌బిఐని కోరింది. కాగా కింగ్ ఫిషర్, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, ఎస్ బ్యాంకు లాంటి వివిధ కుంభకోణాల్లో ఆర్‌బిఐ అధికారుల ప్రమేయంపై విచారణ జరగలేదని స్వామి ఆరోపించారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాక్ట్, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టంతో సహా, పలు చట్టాలను ప్రత్యక్షంగా ఉల్లంఘిస్తూ ఆర్‌బిఐ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14